ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

12-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 40, పేజీలు : 10+6 వెల : 8.00

సిబిఐ విచారణకు గైర్హాజరైన తేజస్వి యాదవ్ 13లో
నాగా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్

# కిరణ్‌కుమార్ బిజెపిలోకి?

## మరో రెండురోజుల్లో చేరనున్నట్లు సమాచారం



**విజయవాడ, మార్చి11, ప్రభాత వార్త ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీ నామా చేసి, భారతీయ జనతా పార్టీ(బిజెపి)లో చేరుతున్నట్లు విస్తృత కథనాలు ప్రచారంలోకి వస్తోంది. ఆయన మరో రెండు రోజులులో ఆయన అధికారిక భిజెపి జాతీయ నాయకుల సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు సమా చారం. మరో సమాచారాన్ని అనుసరించి ఆయన శనివారమే హైదరాబాద్ వస్తున్న అమిత్‌షా సమక్షంలో చేరవచ్చు. ఆయన తెలంగాణ కేంద్రంగా భారతీయ జనతాపార్టీలో క్రియాశీలకంగా పని చేస్తారనే కథనం. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2009 తరువాత శాసనసభా స్పీకరుగా చేసారు. రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణా నంతరం తెలంగాణతో కలిసివున్న ఏపీకి రోశయ్య ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఈ సమయంలోనే అప్పటివరకు కొంత మేరకు స్తబుద్ధగా ఉన్న తెలంగాణ రాష్ట్ర విమోచన ఉద్యమం తీవ్రతరంకావడంతో కిరణ్‌కు మార్‌రెడ్డిని అధిష్టానం ఆకస్మికంగా ముఖ్య మంత్రిగా చేసింది. కిరణ్ కుమార్ కిలో బియ్యం రూపాయి వంటి కార్య క్రమాలను ప్రవేశపెట్టినా, పాలనలో సంస్కరణలు చేసినా ప్రజలదృష్టిలో పడని పరిస్థితి. ఈ నేపథ్యం తెలంగాణ విముక్త ఉద్యమం తీవ్రరూపందాల్చడం, కెసిఆర్ ఆమరణ ≫2

# స్వచ్ఛ సమాజం కోసం..

## కట్టుదిట్టంగా స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం

### జగనన్న కాలనీల్లో రూ.33,406కోట్ల వ్యయం

### మౌలిక సదుపాయాలకు రూ.30,691కోట్లు

### రాష్ట్రమంతా వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్లు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి11 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛసంకల్పం కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు విషయంలో స్థిరచిత్తంతో ముందుకు సాగుతుంది. పరిసరాలు అపరిశ్రభంగా ఉంటే అనారోగ్య పరిస్థితులు తీవ్రంగా ప్రబలతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఏర్పడే సమస్యల నియంత్రణలో భాగంగా ముందస్తుగా స్వచ్ఛా పరిసరాల ఏర్పాటు చర్యలు చేపట్టి మంచి ఫలితాలు సాధించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక అంశాలు వివరిస్తున్నారు. క్షేత్రస్థాయి అధికారి నుంచి ఉన్నత స్థాయి అధికారులు, కీలకంగా జిల్లా కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు పర్యవేక్షణ సాగించాలని ఆదేశిస్తున్నారు. సంక్షేమ పథకాలు ఫలాలు అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే గురుతర బాధ్యతతో పాటుగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో స్వచ్ఛమైన పరిసరాలు వాతవరణం ఉండే విధంగా చర్యలను చేపట్టామన్నారు. అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛా సంకల్పం, క్లాప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఈ మహోత్తర కార్యమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్నివిధాలుగా సహకరించాల న్నారు. ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజ యవంతంగా అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటో మెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్ర మంతటా వ్యర్థజలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. చెత్తలేకుండా గ్రామాలను, ≫2

# ఇక ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు

## ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర రెడ్డి

**విజయవాడ,మార్చి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగులకు ఇక ప్రతి నెలా ఒకటవ తేదీనే వేతనాలు అందుతాయని ఏపీ ప్రభుత్వ సలహాదారు(ఉద్యో



గుల సంక్షేమం) చంద్రశేఖరరెడ్డి తెలిపారు. వచ్చే నెల నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని తెలిపారు. ఉద్యోగులకు కొన్ని కారణాంతరాల వల్ల మొదటి తారీఖున జీతాలు ఇవ్వడంలో జాప్యం వచ్చిందన్నారు. దీనిని కొందరు రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు నిధులను సర్దుబాటు చేయడం వల్ల గతంలో జీతాలు చెల్లింపు ఆలస్యమైందన్నారు. ఏ ఒక్కరికి జీతాలు ఆపలేదన్నారు. ఈనెల13న జరిగే శాసనమండలి ≫2

# వైఎస్సార్సీ ప్రయోగం ఫలిస్తుందా?

**ఐక్య కూటమిలో ప్రతిష్టంభన**

**అధికారపార్టీ, టిడిపి మధ్య నువ్వా నేనా!**

**రేపే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ఈ నెల 13న మూడు గ్రాడ్యుయేట్ శాసనమండలి స్థానాలకు, రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు జరిగే ఎన్నికలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అగ్ని పరీక్ష కానున్నాయి. ఈ ఎన్నికలు శాసనసభ ఎన్నికలకు రెపరెండమ్ కానప్పటికీ శాసనమండలి ఎన్నికల గోదాములో ఉత్సాహంతో దిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు ఎలా తీర్పు ఇస్తారన్నది ఆసక్తికరపరిణామం. వివిధ కారణాల వల్ల వైసిపి ప్రభుత్వంపై ఉపాధ్యాయ లోకం అసంతృప్తిగా ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాలతోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానంలోను, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానంలోనూ వైసిపి అభ్యర్థులను బరిలోకి దించింది. గతంలో ఎప్పుడూ కాంగ్రెస్‌కానీ, టిడిపి ఇతర రాజకీయ పార్టీలు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పార్టీల తరుపున అభ్యర్థులను నిలపలేదు. ఈ ఎన్నికలు పిడిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాల ఎన్నికలగానే చూసేవారు. వారే ఎన్నికల్లో నిలబడేవారు, వారే ప్రచారం చేసుకునేవారు. ఈ ఎన్నికల్లో ఇప్పుడు కూడా తెలుగుదేశంపార్టీ నేరుగా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థులను నిలపలేదు. మూడు పట్టభద్రుల శాసనమండలి స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే వైసిపి స్వయంగా మూడు పట్టభద్రుల స్థానాలతోపాటు రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు పార్టీ పేరుతో అభ్యర్థులను ప్రస్తుతం బరిలోకి దింపి తమ అదృష్టాన్ని పరీక్షించు కొనేందుకు సిద్ధం అయ్యింది. ఉపాధ్యాయులు, ఉద్యోగులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతున్నా ఎన్నికల పోటీలో వైసిపి దిగడానికి కారణం వ్యూహమా..? లేక అత్యుత్సాహమా..? అన్నది తేలాది. ఈ ఎన్నికల్లో విజేతగా బయటపడుతుందా..? చేతులు కాల్చుకుంటుందా ప్రశ్నార్థకంగా తయారైంది. ప్రస్తుతం తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి సతా తచాటాలని వైసిపి వ్యూహాలు రచిస్తుంటే వైసిపి అభ్యర్థులను ఓడించి తమ పార్టీ వారిని, తమ మద్దతుదారులను గెలిపించుకోవాలని టిడిపి, వామపక్ష పార్టీలు ప్రతి వ్యూహాలు రచిస్తూ ఎత్తుకు ప్రతిఎత్తులు వేస్తున్నాయి. ఈ విధంగా శాసనమండలి ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో అధికార వైసిపి శాసనమండలి ఎన్నికల గోదాములో ఎందుకు దిగింది? వైసిపికి ఉన్న ధైర్యం ఏమిటి? అనే ప్రశ్నకు ఈ ఎన్నికల ఫలితాలు తమకూ అనుకూలంగా ఉన్నాయని, ఓటరు దేవుళ్ల తమ ప్రభుత్వనికి అండగా నిలబడతారని వైసిపి వర్గీయులు వాదిస్తున్నారు. దానికి పలు కారణాలు ఇలా చెబుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాల పేరుతో వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. నాడునేడు పేరుతో స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి స్కూళ్లను అందంగా తీర్చి దిద్దారు. డిజిల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కార్పోరేట్ స్కూల్లోని విద్యార్థుల లాగా ఉండాలని ప్రభుత్వం, మున్సిపల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు స్కూల్ డ్రస్సులు, బూట్లు అందించారు. అమ్మఒడి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు అవసరాల నిమిత్తం డబ్బులను ప్రభుత్వ వేస్తోంది. ఈ విధంగా తదితర పథకాల ద్వారా విద్యా వ్యవస్థకు జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా పిల్లల తల్దిండ్రులు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని వైసిపి వర్గీయులు ఆశిస్తున్నారు. అలాగే సచివాలయ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తదితర వాటిలో పని చేసేందుకు సచివాలయ ఉద్యోగులను భారీ ఎత్తున నియమించి క్రమేణా వారి జీతాలు కూడా పెంచింది. వాలెంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 50ఇళ్లకు ఒకరి చొప్పున వాలెంటీర్లను కూడా ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ఓట్లు కూడా గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో ఏకపక్షంగా పడుతాయని వైసిపి ప్రభుత్వం నమ్మకమని చెబుతున్నారు. ≫2



శంకర్‌యాదవ్, గంటా నరహరిలతో నారాలోకేష్

# అధికారంలోకి వస్తే కురబ, కుమ్మర కార్పొరేషన్లు

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**కురబలకోట, మార్చి 11 ప్రభాతవార్త :** కురబలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం యువగళం పాదయాత్రలో భాగంగా కురబలకోట మండలంలోని గౌనివారి పల్లె నుంచి నారాలోకేష్ పాదయాత్ర నియోజక వర్గంలో రెండవ రోజు ప్రారంభించారు. ఈ పాద యాత్రకు అధికసంఖ్యలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపి పాద యాత్రలో పాల్గొన్నారు. విశ్వం కళాశాల వద్ద కురబ కులస్థులు నారా లోకేష్‌ను కలసి సమస్యలపై విన్నవించారు. ఈసందర్భంగా వారు కురబ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి వ్యవసాయ, విదేశీవిద్య, వ్యాపారం, కుటీరపరిశ్రమల స్థాపనకు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పనకు ప్రత్యేక ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, కురబలు అధికశాతం గొర్రెల పోషణపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రకృతి వైపరిత్యాల వల్ల గొర్రెల కాపరులు, గొర్రెలు మృతి చెందుతున్నారని, వారికి ఆర్థిక సాయం చేయాలని గొర్రెలపెంపకం చేపట్టాలని, పోషణ,వైద్య మార్కెట్ సౌకర్యా ≫2

# ఢిల్లీలో కవిత విచారణ

## లిక్కర్ స్కామ్ కేసులో దాదాపు 9 గంటల పాటు ప్రశ్నించిన ఇడి అధికారులు

## రెండో విడత 16న విచారణ



**హైదరాబాద్, మార్చి 11. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్‌సి ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసి ఆర్ తనయ కవితను ఢిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ శనివారం నాడు తొమ్మిది గంటల పాటు సుధీర్ఘంగా విచారించింది. ఉదయం 11 గంటలకు మొదలైన కవి త విచారణ రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల మధ్య గంట పాటు భోజన విరామం ఇచ్చిన ఈడీ అధికా రులు మధ్యలో ఒకసారి టీ బ్రేక్ ఇచ్చారు. ఈడీ కార్యాలయంలో మొదటిసారి విచారణకు హాజరైన కవిత ఈ నెల 16వ తేదీన మరోదఫా హాజరుకావాలని ఈడీ అధికారులు ఆదేశించారు. కాగా కవిత విచా రణలో ఈడీ అధికారులు ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న పిళ్లైని ఎదురుగా కూర్చోబెట్టి కవితను ఈడీ అధికారులు రెండు గంట లకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. కవిత విచారణను ≫2



VISAKHAPATNAM: PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 9642225148 | SRIKAKULAM: VARUN MOTOR-PEDDAPADU: 8886521999 | MURALINAGAR: VARUN MOTOR: 9885555857 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920, VARUN MOTOR: 8142332266, 9885555857 | JAYABHERI: 8919907003, 7780636899.



హకీంపేట్ ఎయిర్‌పోర్టులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న కిషన్‌రెడ్డి, బండి, లక్ష్మణ్

# అధికారంలోకి వస్తే కురబ, కుమ్మర కార్పోరేషన్లు

లు కల్పించి పెంపకానికి భీడుభూములు కేటాయించాలని విన్నవించగా నారాలోకేష్ మాట్లాడుతూ నిర్వీర్యమైన కార్పోరేషన్‌లను మళ్ళీ పునరుద్దరిస్తామని త్వరలో పలమనేరు, అనంతపురంలో కురబలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కురబలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని వారికి భరోసా ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో టిడిపికి పూర్తి మద్దతు కల్పించాలని కురబలను కోరారు. అనంతరం చిన్న తట్టివారిపల్లె వద్ద స్థానికులతో సెల్ఫీలు దిగారు. అంగళ్ళులో నారాలోకేష్‌కు ప్రజలు, అభిమానులు అభివాదాలు తెలిపారు. సెల్ఫీ దిగి స్థానికులతో ముచ్చటిస్తూ అభివాదంచేస్తూ పాదయాత్రను కొనసాగించారు. కంటేవారిపల్లె వద్ద కుమ్మరులు నారాలోకేష్‌కు వారి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరుల కుటుంబాలను ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని ప్రత్యేకకార్పోరేషన్ మంజూరు చేసి సబ్సిడీపై రుణాలు, పనిముట్లు, నూతన టెక్నాలజీ ద్వారా టెర్రకోట బొమ్మలు తయారు చేసే వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. కంటేవారిపల్లె వద్ద సిఎఫ్‌సి బిల్డింగ్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. వారికి అన్ని విధాలుగా ఆదుకొంటామని యువనేత నారాలోకేష్ హామీ ఇచ్చారు. నారాలోకేష్ మట్టిబొమ్మలను తయారు చేసే కుమ్మరిసారె వద్దకు వెళ్లారు. కుమ్మరులు మట్టి బొమ్మలను నారాలోకేష్‌కు బహుకరిస్తూ సెల్ఫీలు దిగారు. యువగళం పాదయాత్రలో తంబళ్ళపల్లె యువనేత కట్టా దొరస్వామినాయుడు యువగళం కోసం రూ.2లక్షల చెక్కును నారాలోకేష్ అందజేయగా అభినందించారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల వారిని కలుపుకొని పోయి 2024లో తంబళ్ళపల్లె నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడాలని కోరారు. అనంతరం కంటేవారిపల్లె వద్ద విడిది కేంద్రం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్ర తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ జి.శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు సురేంద్రయాదవ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, నాయకులు వై.రమణ, యల్లారెడ్డి, సురేంద్రయాదవ్, మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, అయూబ్, గడ్డం నరసింహులు, శివనారాయణ, డిఆర్.వెంకట రమణారెడ్డి, రుద్రాబాలక్రిష్ణ, తిమ్మరాయుడు, కువైట్ శంకర్, గుత్తికొండ త్యాగరాజు, నారాయణస్వామి, మొటుకుశివ అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సమాజం కోసం..

పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఏర్పడుతుందన్నారు.దీనివలన ఆరోగ్యభద్రత అభిసౌం దన్నారు. చెత్తను ఏరివేయడంతో పాటుగా,ఆ చెత్త ప్రాసెసింగ్‌ను జరుగాలన్నారు.దీని వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామాలు,పట్టణాల్లో శానిటేషన్,క్లోరినేషన్ సక్రమంగా జరుగాల్సివుందన్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్దను చేపట్టాలన్నారు. ఎక్కడా మంచినీటి ఇక్కట్లు తలెత్తకూడదన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్,బీచ్ కారిడార్ ప్రాజెక్టు ,పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనుల న్నింటిని శరవేగంగా పూర్తి చేయాలన్నారు. నాలుగు వరుస తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించావలన్నారు.దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టిపెట్టాల న్నారు.దీని తరువాత మెట్రో ప్రాజెక్టుపై దృష్టి పెట్టాల న్నారు. విశాఖ నుంచి బీమిలీ వరకు ఇప్పుడున్న బీచ్‌రోడ్డు విస్తరణ,బీమిలి నుంచి భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణంపై సమావేశంలో సీఎం జగన్‌కు పలు ప్రతిపాదనలను గురించి అధికారులు వివరించారు.రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలన్నారు. భూసేకరణతో కలుపుకుని భీమిలి నుంచి భోగాపురం రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.1,167 కోట్లు ఖర్చు అవుతుందని అధి కారులు సీఎం జగన్‌కు వివరించారు.ఆ దిశలో కార్యచరణను వేగంగా జరగాలన్నారు.బీచ్ కారిడార్ ప్రాజెక్టును యుద్ధప్రతిపాదికన చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విశాఖలో ఇది ప్రాధాన్యతా పనిగా గుర్తించాలన్నారు.దేశంలోనే అందమైన రోడ్డుగా నిలిచిపోవాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంపైనా ప్రత్యేక శ్రద్దను పెట్టాలన్నారు. పోలవరం నుంచి విశాఖకు గోదావరి జలాలను పైపులైను ద్వారా తరలించే దిశలో చర్యలు సత్వరం ప్రారంభించాలన్నారు. రాబోయే 30 ఏళ్ళ వరకు మంచినీటి ఎద్దడి లేకుండా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలన్నారు. విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ గేట్ నుంచి భోగాపురం వరకు మెట్రోను ప్రతిపాదించినట్లు తెలిపారు.ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధమైందన్నారు. మొత్తంగా 76.9కిలో మీటర్ల మేర నిర్మాణానికి వీలుగా ఇది ఉండన్నారు.మొత్తంగా మెట్రో పరిధిలో 53 స్టేషన్లు ఉంటాయన్నారు.వీటితో పాటుగా 60.2కిలో మీటర్ల మేర ట్రాం కారిడార్ నిర్మాణం జరుగుతుందన్నారు.మొత్తంగా మెట్రో,ట్రాం కలిపి 137.1కిలో మీటర్ల కారిడార్ ఉంటుందన్నారు.ట్రాం సర్వీసులకు రూ.6వేల కోట్లకు పైగా ఖర్చు అవుతుందన్నారు. మెట్రో,ట్రాంలకు కలిపి మొత్తంగా రూ.20వేల కోట్ల వ్యయం అవుతుందన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు.,మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406 కోట్లు అంచనా అవుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ సేటేషన్ ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ నరెడ్డి(జగన్) స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు.

# ఇక ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు

ఎన్నికల్లో వైకాం గ్రెస్ అభ్యర్థులకు ఉద్యోగుల మద్దతు తెలిపాల న్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పీ ఆర్సీ బకాయిలను ఏప్రిల్ నుంచి సెప్టెంబరు లోగా రెండు విడుతల్లో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదో ్యగుల జీపీఎఫ్,ఏపీజీఎల్ఐ క్లైయిములు కలిపి సుమారు రూ.3వేల కోట్లను ఈ నెలాఖరులోగా చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్ర భుత్వానికి రూ.1,25లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుంటే రూ.90వేలకోట్లు జీతాలకే సరిపోతుం దన్నారు.దీంతో పాటు ఏటా ఇంక్రిమెంట్లు,స్కేళ్ళ పెంపు ద్వారా ఏటా రూ.8వేల కోట్లు అదనంగా భారం పడుతుందన్నారు.సీపీఎస్ రద్దు విషయంలో ఇచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సానుకూలత్తో ఉందన్నారు.ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని బొప్పరాజు అన్నారని తాము భావించ డం లేదన్నారు. మంత్రుల కమిటీ నిర్వహించిన చర్చల తరువాత బొప్పరాజు సంతృప్తిని వ్యక్తం చేసారన్నారు, ఆయన మళ్ళీ ఎందుకు ఉద్యమాన్ని కొనసాగి స్తున్నారో అర్ధం కావడం లేద న్నారు. మంత్రుల కమిటీలో చర్చించిన అన్ని అంశాలను ప్రభు త్వం అమలు చేసే విషయమై ప్రభుత్వం ఆలో చన చేస్తుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 15 నాటికి ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమచేసే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోన్నట్లు కీలక సమాచారం!

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 372868
2nd Prize Rs.7000/- 68858
3rd Prize Rs.3500/-
00875 36141 51313 52195 59255
70502 81466 85447 86659 87629
4th Prize Rs.200/-
0307 2445 2777 3556 3692 6875 8618
9100 9295 9880
5th Prize Rs.100/-
1229 2094 2609 5225 5492 7056 7636
8432 9118 9271
6th Prize Rs.50/-
0150 1693 3498 4883 7095 8179 9303
0303 1970 3528 5002 7194 8325 9353
0316 1981 3661 5431 7266 8422 9382
0322 2018 3721 5565 7380 8476 9398
0385 2369 3832 5670 7424 8621 9482
0624 2450 3942 5750 7566 8709 9580
0809 2461 3980 5753 7601 8726 9749
1024 2627 3997 5762 7633 8804 9752
1111 2781 4073 5844 7666 8818 9870
1124 2799 4171 6282 7757 9039 9907
1275 2874 4189 6754 7859 9087
1302 2885 4252 6835 7878 9163
1360 3262 4321 6926 7912 9242
1429 3324 4479 7066 7920 9285
1538 3389 4841 7091 7980 9301

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 824394
2nd Prize Rs.7000/- 14480
3rd Prize Rs.3500/-
03965 20292 24811 41075 47923
57272 57758 68267 69405 97012
4th Prize Rs.200/-
1135 2362 2470 2961 3214 4075 4990
6510 6891 8142
5th Prize Rs.100/-
1172 1328 2955 6884 7729 8172 8206
8563 8935 9923
6th Prize Rs.50/-
0131 0994 2007 3600 5323 7351 9243
0134 1070 2101 3796 5361 7455 9384
0148 1074 2109 3861 5437 7515 9487
0462 1116 2215 4100 5449 7551 9603
0541 1148 2490 4188 5533 7597 9658
0555 1253 2579 4192 5625 7689 9659
0611 1376 2858 4259 5888 7720 9674
0624 1377 2907 4334 6257 7814 9708
0656 1584 2991 4442 6287 7877 9757
0704 1593 3199 4542 6325 7981 9930
0711 1650 3261 4613 6434 8521
0753 1870 3282 4656 6527 8887
0790 1877 3344 4724 6640 8889
0815 1969 3433 4826 6692 8919
0868 2003 3482 5129 6896 9022

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 636375
2nd Prize Rs.7000/- 75512
3rd Prize Rs.3500/-
16313 28677 46455 50525 56475
56491 65590 80919 90247 92720
4th Prize Rs.200/-
1264 1572 2885 3354 5595 5609 6193
6787 7204 8914
5th Prize Rs.100/-
0488 1126 2573 2640 2647 2744 6679
6825 6852 8711
6th Prize Rs.50/-
0111 1029 3113 4793 6091 6957 9006
0134 1125 3277 4889 6195 7009 9054
0368 1191 3317 5017 6244 7075 9149
0372 1316 3375 5182 6302 7306 9299
0438 1624 3384 5354 6321 7367 9353
0450 1892 3447 5411 6366 7561 9374
0513 1974 3739 5414 6382 7828 9605
0551 2078 3923 5505 6403 7889 9608
0694 2342 3957 5730 6421 7971 9740
0710 2386 4159 5756 6459 7980 9826
0720 2407 4204 5849 6610 8181
0876 2613 4250 5857 6659 8287
0935 2803 4338 6009 6749 8341
0983 3014 4606 6047 6837 8713
1026 3107 4692 6071 6930 8909

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 268421
2nd Prize Rs.7000/- 96747
3rd Prize Rs.3500/-
03549 22733 23492 46645 69699
72496 78061 84092 85062 86002
4th Prize Rs.200/-
0031 1623 2284 2680 3114 5335 7183
7890 9143 9686
5th Prize Rs.100/-
0719 0887 2473 3109 3234 4712 6914
7236 7476 8797
6th Prize Rs.50/-
0233 2089 3034 4615 5935 7559 9098
0364 2130 3065 4651 5970 7574 9184
0456 2354 3506 4707 6060 7685 9427
0621 2374 3648 4730 6426 7731 9433
0868 2382 3693 4733 6532 7752 9434
0934 2417 3737 4849 6544 7759 9752
1124 2429 3824 4904 6682 7788 9817
1409 2521 3852 5205 6886 7925 9886
1520 2534 3932 5271 6984 8105 9888
1593 2606 4015 5275 7052 8296 9997
1612 2681 4117 5379 7189 8668
1851 2740 4129 5439 7227 8694
1883 2841 4144 5600 7326 8928
1950 2853 4398 5628 7373 8994
2054 2985 4606 5689 7383 9053

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 156537
2nd Prize Rs.7000/- 60821
3rd Prize Rs.3500/-
11291 16066 24133 26607 29693
48700 53259 64509 89529 95054
4th Prize Rs.200/-
0030 0569 1285 1325 2285 4767 5396
6884 8092 9002
5th Prize Rs.100/-
0818 1662 1998 4128 5319 5674 6465
8597 8994 9271
6th Prize Rs.50/-
0074 1528 3511 4621 5787 7626 8771
0155 1583 3523 4639 5964 7675 8975
0336 1814 3537 4671 6057 7807 9122
0421 1906 3590 4743 6170 7850 9370
0611 1940 3685 4814 6211 7900 9462
0612 1949 3757 4824 6300 8019 9538
0709 2290 3777 4901 6438 8051 9592
0779 2559 3920 5047 6476 8123 9663
1010 2779 3921 5083 6512 8176 9769
1152 2807 3936 5220 6707 8297 9948
1159 3120 4158 5387 7051 8298
1254 3297 4366 5722 7215 8474
1264 3318 4440 5730 7371 8555
1301 3421 4447 5731 7427 8561
1445 3461 4611 5747 7573 8768

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 217659
2nd Prize Rs.7000/- 21919
3rd Prize Rs.3500/-
02727 17293 46030 53788 71565
74340 75171 83034 84101 97379
4th Prize Rs.200/-
0490 0636 4247 4769 5523 5767 6033
6102 6132 9258
5th Prize Rs.100/-
0619 4464 4524 4730 5881 6195 6269
7543 7923 9656
6th Prize Rs.50/-
0007 1266 3051 4369 5509 6810 8708
0249 1284 3064 4383 5638 6815 8901
0308 1320 3095 4393 5650 6826 9017
0589 1473 3111 4433 5666 7109 9090
0777 1593 3230 4448 5811 7172 9245
0934 1596 3314 4499 5844 7250 9625
0943 2147 3548 4506 5952 7328 9742
0972 2443 3652 4606 5989 7374 9834
0981 2614 3832 4852 6010 7386 9865
0983 2658 3833 4922 6048 7504 9928
1025 2704 4102 4945 6098 7567
1100 2814 4228 5059 6442 7897
1144 2887 4250 5309 6682 8197
1165 2905 4258 5349 6693 8526
1193 2934 4316 5396 6732 8675

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 664698
2nd Prize Rs.7000/- 77989
3rd Prize Rs.3500/-
00567 07201 25237 29559 35121
67622 68527 87644 88315 98373
4th Prize Rs.200/-
1394 1459 3293 3397 5535 6712 7056
8489 9323 9818
5th Prize Rs.100/-
0500 1286 1813 2964 3331 4125 6344
8214 9246 9685
6th Prize Rs.50/-
0219 1577 2942 4257 5809 7663 9367
0345 1643 3004 4388 6015 7683 9373
0383 1788 3061 4411 6035 7796 9440
0570 1833 3197 4454 6113 7869 9445
0587 1931 3264 4566 6302 7880 9462
0616 1935 3314 4597 6608 7882 9467
0725 2007 3415 4602 6745 8174 9572
1009 2021 3418 4643 6925 8380 9912
1116 2268 3521 4712 7048 8918 9927
1156 2294 3551 4849 7162 8943 9998
1190 2363 3598 5093 7194 8996
1210 2397 3812 5341 7264 9109
1490 2483 3815 5359 7359 9123
1503 2494 3945 5523 7362 9167
1550 2820 4083 5707 7524 9346

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 751529
2nd Prize Rs.7000/- 19996
3rd Prize Rs.3500/-
01363 17188 39642 54963 60020
63242 65364 75976 78353 98395
4th Prize Rs.200/-
0961 1152 4065 4069 5093 5565 5911
6125 6854 7254
5th Prize Rs.100/-
0535 3702 5903 6076 6881 7169 7458
7865 8466 9907
6th Prize Rs.50/-
0220 1759 2412 4449 5758 7223 8615
0247 1793 2480 4483 5946 7244 8817
0367 1840 2497 4513 6054 7270 8840
0371 1842 2605 4534 6209 7344 9118
0424 1874 2654 4545 6397 7418 9154
0468 1921 2871 4654 6414 7612 9714
0579 1939 2919 4674 6479 7631 9725
0913 2001 3236 4750 6485 7744 9754
0992 2024 3521 4793 6493 8155 9931
1026 2035 3531 5015 6622 8212 9991
1141 2042 3831 5022 6626 8272
1357 2180 3927 5509 6682 8401
1579 2183 3956 5540 6937 8462
1603 2187 4326 5564 7055 8478
1624 2315 4358 5736 7140 8602

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 435733
2nd Prize Rs.7000/- 25131
3rd Prize Rs.3500/-
07041 15302 20154 31360 44340
46617 58179 69467 73913 90474
4th Prize Rs.200/-
0243 2717 3314 4448 4891 5586 6702
6893 7967 8593
5th Prize Rs.100/-
0248 0327 1643 1938 2368 2894 3267
5926 7597 8429
6th Prize Rs.50/-
0401 2054 3095 4728 6288 7804 9469
0482 2115 3236 4795 6291 7885 9594
0512 2244 3259 4881 6310 7928 9607
0626 2292 3435 4938 6440 8036 9614
0913 2411 3474 5021 6524 8161 9636
0921 2433 3524 5496 6613 8279 9691
1143 2548 3562 5585 6915 8350 9738
1438 2579 3649 5589 6953 8384 9840
1441 2590 3774 5628 7061 8469 9864
1515 2621 3939 5642 7101 8548 9874
1719 2765 4075 5700 7316 8659
1737 2776 4313 5701 7508 8662
1744 2873 4352 6112 7672 9160
1857 2904 4353 6123 7682 9301
1933 3057 4649 6142 7726 9436

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 883822
2nd Prize Rs.7000/- 62242
3rd Prize Rs.3500/-
13753 13777 32074 39151 39431
53954 67810 68454 69396 95129
4th Prize Rs.200/-
0951 2232 2959 3674 3751 3870 4846
8872 9183 9238
5th Prize Rs.100/-
0821 1118 4179 4232 4356 4612 5593
8650 9240 9357
6th Prize Rs.50/-
0034 0989 2378 3655 5734 7551 9162
0037 1112 2383 3717 5966 7617 9166
0074 1165 2482 3879 5970 7680 9327
0324 1249 2602 4015 6037 7729 9406
0349 1364 2721 4022 6096 7792 9488
0572 1380 2871 4367 6189 7794 9608
0625 1512 2933 4399 6259 7865 9659
0706 1696 2981 4454 6483 7879 9738
0720 1735 2990 4557 6486 7946 9835
0782 2010 3038 4561 6829 8317 9918
0838 2021 3055 4599 6881 8439
0854 2032 3074 4702 6903 8525
0864 2092 3446 4896 7106 8541
0877 2133 3515 5315 7293 8792
0986 2320 3560 5608 7437 9138

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 742300
2nd Prize Rs.7000/- 86385
3rd Prize Rs.3500/-
18549 29383 29848 31652 42743
53429 53563 64733 75829 97515
4th Prize Rs.200/-
0449 0829 1523 2296 4215 5837 6826
8375 9602 9773
5th Prize Rs.100/-
0767 1142 1582 1889 2940 5360 7047
7309 8025 9269
6th Prize Rs.50/-
0017 1093 2835 5066 6755 8222 9320
0061 1104 2843 5070 6833 8271 9423
0154 1261 3142 5266 6839 8421 9619
0209 1438 3249 5428 6876 8577 9640
0212 1469 3598 5437 7169 8887 9706
0242 1520 3751 5441 7238 8991 9719
0299 1597 3874 5489 7269 9010 9803
0321 1665 3932 5658 7270 9083 9852
0397 1815 3975 5692 7366 9170 9871
0602 1836 3981 5771 7370 9189 9945
0604 2302 4022 6092 7408 9216
0714 2421 4114 6228 7585 9227
0891 2470 4405 6309 7710 9257
0913 2624 4950 6445 7812 9305
0966 2657 5048 6497 7911 9307

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 241975
2nd Prize Rs.7000/- 63849
3rd Prize Rs.3500/-
17588 28592 39745 41371 52132
63275 74330 84479 96363 96820
4th Prize Rs.200/-
0665 1263 2054 4640 4941 5338 5717
5765 8395 9905
5th Prize Rs.100/-
0662 2618 3129 4342 4682 4992 5149
5474 5979 9299
6th Prize Rs.50/-
0049 1522 3072 4184 6067 7575 9490
0117 1625 3087 4417 6165 7674 9585
0252 1732 3201 4454 6312 7959 9629
0281 2008 3214 4606 6427 8110 9666
0321 2056 3323 4722 6455 8227 9746
0528 2071 3500 4772 6575 8473 9808
0539 2181 3533 4977 6607 8517 9815
0743 2213 3544 4986 6654 8761 9856
0764 2324 3699 5113 6899 8835 9951
0854 2498 3772 5137 7059 9085 9965
0874 2640 3781 5189 7255 9175
1130 2700 3798 5223 7360 9238
1258 2791 3812 5890 7416 9366
1291 2868 3897 5986 7519 9385
1494 3065 4047 6028 7554 9457


శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన ప్రధాని మోడీ

# వైఎస్సార్సీ ప్రయోగం ఫలిస్తుందా?

దీంతోపాటు వివిధ సంస్థల్లో పని చేసే వైసిపి సానుభూతిపరుల, పార్టీ క్యాడరు కూడా ఎ న్నికల్లో తమకు అనుకూలంగా చెబుతున్నారు. నయాన భయాన పద్దతుల్లో ఎక్కువ ప్రైవేట్ స్కూల్ టీచర్లను కూడా ఓటర్లుగా చేర్పించారని ఆరోపణలు బలంగా లేకపోలేదు. ఉదాహరణకు ఒక్క పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాల్లో మొత్తం 28,148 ఓటర్లు ఉంటే అందులో ప్రవేట్ స్కూల్ టీచర్లు దాదాపు 11వేల మంది ఉన్నారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, ఉపాధ్యాయ టీచర్లతోపాటు పట్టభద్రుల ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నందున రెండు ఎన్నికల్లో వారు తమకు అనుకూలంగా ఓట్లు వేసే అవకాశం ఉందని వైసిపి అంచనాలు వేసి చెబుతున్నారు. అయితే ఇల్లు అలికితేనే పండగ కాదు అన్న రీతిలో ఉపాధ్యా, ఉద్యోగ వర్గాలు వైసిపి ప్రభుత్వం తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపిస్తుందని విపక్ష పార్టీల వర్గీయులు వాదిస్తున్నారు. ముఖ హాజరు ప్రవేశపెట్టడం, నెలనెల ఒకటవ తేదినే జీతాలు రాకపోవడం, ప్రభుత్వ నుంచి రావాల్సిన సదుపాయాలు సరిగ్గాఅందక పోవడం, కక్షసాధింపు చర్యలకు దిగటం లాంటి కారణాలవల్ల ఉపాధ్యాయ, ఉద్యోగ లోకం ఈఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓట్లు వేస్తారని టిడిపి, వామపక్ష పార్టీల ముఖ్యులు చెబుతున్నారు. ఏదిఏమైనా మండలిఎన్నికలను అధికార,ప్రతిపక్షపార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని చెప్పవచ్చు.

**ఐక్య కూటమి ప్రయత్నాలకు గండి :** ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య కూటమి ఏర్పాటు దిశగా పావులు కదిపారు. ఐక్య కూటమి ఏర్పాటు అయ్యేందుకు ప్రతిపక్ష నేత, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో సిపిఐ రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ తదితర పిడిఎఫ్, ఉపాధ్యాయ సంఘ నేతలు జరిపారు. ఈ చర్చల ద్వారా ఫలితాలు పూర్తి స్థాయిలో రాలేదని అభిప్రాయం ఉంది. ఐక్య కూటమి ఏర్పాటు ప్రయత్నాలు కొంత సక్సస్ అయినా కూటమి ప్రయత్నాలు అసంతృప్తిగా ముగిశాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఐక్య కూటమి ప్రయత్నాలు రెండు, మూడు నెలలు ముందుగానే జరిగి ఉంటే కింది స్థాయిలో ప్రచారం చేసుకునేందుకు అవకాశాలు మెండగా ఉండేవని అభిప్రాయం కూడా ఉంది. టిడిపి, వామపక్ష నేతలు చర్చల ద్వారా గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో టిడిపి, పిడిఎఫ్ నేతలు ఇచ్చిపుచ్చుకునే రీతిలో నిర్ణయానికి వచ్చారు. అంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును తమ అభ్యర్థికి వేసుకుని రెండవ ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి వేయాలని, అలాగే పిడిఎఫ్ మద్దతు దారులుమొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి వేసుకుని రెండో ఓటును టిడిపికి వేసే విధంగా నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రతిపాధన బహిరంగంగా ఇటీవల ప్రకటించారు. ఇంత వరకు భాగానే ఉంది. గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగే మూడు స్తానాల్లో పిడిఎఫ్, ఎపిటిఎఫ్ (257) మద్దతు దారుల మధ్య ప్రతి స్తంభన ఉందని, తాజా పరిణామాల వల్ల టిడిపి వారు ఏపిటిఎఫ్ వారికి ఓట్లువేసే ఛాన్స్ లేదని, ఏపిటిఎఫ్ వారు పిడిఎఫ్ వారికి ఓట్లు వేసే ఛాన్స్ లేదని ఉపాధ్యాయ సంఘాల ముఖ్యులు చెబుతున్నారు. ఐక్య కూటమి ఏర్పాటులో ఇక్కడే గ్యాప్ కనిపిస్తున్నట్లు అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో టిడిపి ప్రత్యేకంగా ఎపిటిఎఫ్ (257) సంఘం అభ్యర్థులకు మద్దతు ఇచ్చినందున ఏపిటిఎఫ్ మద్దతు దారులు టిడిపి అభ్యర్థికి ఓటు వేసే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చర్చల ద్వారా టిడిపి లాభ పడిందని అభిప్రాయం కూడా ఉంది. ఒక్క పశ్చిమ రామయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానం లోనే ఏపిటిఎఫ్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు టిడిపికి మద్దతుగా పని చేసేందుకు విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ఎన్నికల బరిలో దిగితే ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి ఎన్నికల కురుక్షేత్రంలో నిలిచాయి. ఈ సమీకరణలు పొత్తులు క్రింది స్థాయిలో ఏ మేరకు పని చేస్తాయో వేచి చూడాల్సిందే.

# వలంటీర్లతో అధికారిక విధులు నిర్వహింపచేయడమేమిటి?: హైకోర్టు అసహనం

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్ల విధుల విషయంలో ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసింది. వాలంటీర్ల విధుల విషయంలో తాము అడిగిన వివరాలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈవో ఇంతియాజ్ ఎందుకు కోర్టు ముందుంచలేదని,ఇది నిర్లక్ష్యమా? అని కోర్టు ప్రశ్నించింది.ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను మెరుగైన అఫిడవిట్‌లో వేయాలని హైకోర్టు ఆదేశించింది. సామాజిక సేవ కోసం నియమించుకున్న స్వచ్ఛంధ కార్యకర్తలు( వాలంటీర్ల)ద్వారా సం క్షేమ పథకాల లబ్దిదారుల వివరాలు ఏ విధంగా సేకరిస్తారని కోర్టు ప్రశ్నించింది. అందుకు ఏ చట్ట నిబంధనలను అనుమతిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలని కోర్టు కోరింది. వాలంటీర్లకు .జవాబుదారీ తనం ఎక్కడ ఉంటుందని పునరుద్ఘాటించింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు, కేసును విచారించిన జస్టిస్ బట్టు దేవానంద్ ఆదేశించారు.గుంటూరు జిల్లా పెదకూరపాడుకు చెందిన వసంత లక్ష్మి,మరో 26 మంది గ్రామస్తులు గ్రామ వాలంటీర్లు తమను తాము పొం దుతున్న సం క్షేమ పథకానికి అనర్హులను చేసారని ఆరోపించారు. ఆమేరకువారు హైకోర్టును ఆశ్రయించారు.

# ఢిల్లీలో కవిత విచారణ

ఈడీ అధికారులు వీడియో తీశారని తెలిసింది. కవితనను అక్రమ నగదు రవాణా నిరోధక చట్టం సెక్షన్ 50 కింద పలు అం శాలపై దీంతో పాటు సెల్‌ఫోన్‌ల ధ్వంసంపైనా విచారించారని తెలిసింది. ఈడీ జాయింట్ డైరక్టర్ నేతృత్వంలో మహిళా అధికారి సమక్షంలో ఈ విచారణ సాగింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత ఈడీ రెండవ విచారణ ముగిసింది. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఏడు గంటల పాటు సా గిన ఈడీ విచారణ శనివారం నాడు రెండవ దఫా విచారణ ఢిల్లీలోని ఈడీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. తన విచారణను రెండసారి కూడా ఇంట్లో నిర్వహించాల ని, అలా కుదరకుంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేబట్టాలని కవిత కోరగా అందుకు ఈడీ అధికారులు తిరస్కరించడం తెలిసిందే. మొదట ఈ విచారణ ఈ నెల తొ మ్మిదవ తేదీనే జరగాల్సి వుండగా కవిత విజ్ఞప్తి మేరకు 11వ తేదీకి మారింది. కాగా ఈడీ విచారణ కోసం శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఢిల్లీలోని కెసి ఆర్ ఇంటి నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి ఆమె చేరుకున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్‌తో పాటు న్యాయవాదులు రాగా వారిని అధికారులు బ యటే నిలిపి వేసి, కవితను ఒక్కరినే కార్యాలయంలో అనుమతించారు. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ సాయంత్రం నాలుగు గంటలకు భోజన విరామం ఇచ్చారు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మొదలై రాత్రి రాత్రి ఎనిమిది గంటల పాటు సాగింది. మధ్యన ఒకసారి కొద్దిసేపు టీ బ్రేక్ ఇచ్చారు. కాగా కవిత విచారణ ప్రధానంగా ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగా సాగిందని తెలిసింది. ఈ స్కాంలో మొదటి నుంచి ఏం జరి గిందనే విషయాలను వీరిద్దరు ఈడీతో పాటు సిబిఐ అధికారులు వెలుగులోకి తెచ్చిన వివరాల ఆధారంగా ఈడీ కవితను ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. ఇదే సమయం లో లిక్కర్ స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో జరిగిన సమావేశాల గురించి కవితను ప్రశ్నించినట్లు తెలిసింది.

# కిరణ్‌కుమార్ బిజెపిలోకి?

నిరాహారదీక్ష రాష్ట్ర్టంలో అనుహ్య పరిస్థితులు దారి తీసింది.అప్పటి కేంద్రమంత్రి చిదంబరం తెలంగాణా అనుకూల ప్రకటన చేసారు.ఈ క్రమంలో ఏపీలో సమైక్యాంధ్ర ఉద్యమం ఆరంభమైంది.అధికారంలో ఉండి సీఎం కిరణ్ ఈ ఉద్యమాన్ని పరోక్షంగా ప్రోత్సహించారనే అబియోగాలు ఉన్నాయి.ఈ పరిణామాలకు ముందు జగన్‌కు అనుకూల రీతిలో కొందరు ఎంఎల్ఏలు వైకాంగ్రెస్‌లో చేరడం జరిగిపోయింది.మైనార్టీలో పడ్డ కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వానికి చిరంజీవి అండగా నిలిచారు.ప్రజా రాజ్యాన్ని కాంగ్రెస్‌లో కలిపారు.ఈ అనుసరణలో జరిగిన ఉప ఎన్నికల్లో నర్సాపురం వంటి నియోజకవర్గాల్లో తప్పించి తిరుపతితో కలుపుకుని పలు చోట్ల వైకాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు.ఈ క్రమంలో చంద్రబాబు పాదయాత్ర ప్రారంభించారు.జగన్ ఓదార్పు యాత్ర నిర్వాహణ పరిణామాలో సీబీఐ కేసుల్లో జైలు పాలయ్యారు.ఈ పరిస్థితుల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రకటించారు.ఇవి కాంగ్రెస్ కన్నా వైఎస్సార్ కాంగ్రెస్‌కు,టీడీపీకి ఈ ఫలితాలు అనుకూలించాయి.ఈ క్రమంలో కేంద్రం పార్లమెంటులో తలుపులు మూసి తెలంగాణాను ఏపీ నుంచి విడదీయడంలో విజయం సాధించింది.అనంతర పరిణామాల్లో సీఎం పదవిని వదులుకున్న కిరణ్‌కుమార్ జైసమైక్యాంధ్ర పార్టీని పెట్టి తెలంగాణ లేని ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర భంగపాటుకు గురయ్యారు.ఆ అనంతర పరిణామాల్లో దాదాపు ఆరేడేళ్ళ రాజకీయాలకు దూరంగా వున్న ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరారు.ఆ పార్టీలో ఆయన క్రియాశీలకంగా పనిచేయలేదు.కాంగ్రెస్ ఆయన సేవలను వినియోగించుకోలేదు. ఈ క్రమంలో కిరణ్‌కుమార్ రెడ్డి టీడీపీలో చేరతారనే వార్తలు వచ్చినా.ఇప్పుడు ఆయన బిజెపిలో చేరుతున్నట్లు గట్టి సమాచారం.ఆయన ఢిల్లీ వెళ్ళి బిజెపిలో చేరతారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.ఇది రెండు,మూడు రోజుల్లో జరిగే అవకాశం ఉందంటున్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డికి బిజెపి జాతీయ స్థాయిలో పదవిని ఇచ్చి ఏపీ,తెలంగాణా బాధ్యతలు అప్పగిస్తుం దంటున్నారు.కీలకంగా కిరణ్ కుమార్‌శ్రీ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినా ఆయన పుట్టి పెరిగింది. హైదరాబాద్ అయినందున అక్కడి ఓటర్లను ప్రభావితం చేస్తారని బిజెపి అధిష్టానం భావిస్తుందని చెబుతున్నారు.తెలంగాణ ద్రోహిగా కిరణ్‌కుమార్ రెడ్డి ఆ రాష్ట్ర ప్రజలకు భావిస్తున్నందున అధిష్టానం ఆయనను ఏపీకే వాడుకుంటుందని మరో కథనం.

## వారం - వర్జ్యం

12-3-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
పంచమి రా.07-23; విశాఖ తె.06-07
వర్జ్యం ఉ.11-52 ల 01-27
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు పనివత్తిడి.

**మిథునం:** మనస్పర్థలకు అవకాశాలున్నాయి, సంయమనం పాటించండి.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. మానసిక ఆందోళనకు లోనవుతారు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిక మిస్తారు. వృధా కాలక్షేపం చేస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**తుల:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. మనోధైర్యంతో ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మకరం:** వాహన యోగం. స్త్రీలకు అనారోగ్య సమస్యలుంటాయి.


**కుంభం:** చోరభయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**మీనం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

### 21, 22 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృ త్ నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సం దర్భం గా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సే నుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.



## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారామ్

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారామ్ దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి



**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తెలంగాణారాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ.మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తయ్యాయి.ఇంటర్మీడియట్ బోర్డు ఈ విషయాన్ని వెల్లడించింది.మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని బోర్డు వివరించింది.ఆ మేరకు



ప్రకటన విడుదల చేసింది.పరీక్షా సమయాలను క్రమం తప్పకుండా పాటించాలని కోరింది.పరీక్షా గదిలో విద్యార్థులను అనుమతించేందుకు కొద్ది గా ముందుగానే ఆయా కేంద్రాలకు చేరుకోవాలని సూచించింది. హాల్‌టిక్కెట్లు,పెన్నులు,ఇతర అవసరతను అనుసరించి స్టేషనరీని వెంట తెచ్చుకోవాలని సూచించింది.ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్ష జరుగుతుందని ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు.ప్రిన్సిపాల్ లాగిన్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందాలని ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. ఇంటర్‌పరీక్షల సమస్యలపై ట్రోల్‌ఫ్రీ నంబరు 18004257635 ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 1,489 కేంద్రాల్లో 10,03,990 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఇంటర్‌బోర్డు పేర్కొంది. ప్రతి పరీక్షా కేంద్రంలో మంచినీరుతో పాటుగా,ఆరోగ్య కార్యకర్తలను, పోలీసులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

# బిసిలకు జనసేన అండగా ఉంటుంది

### జెఎస్పీ అధినేత పవన్ కళ్యాణ్

### 14న పార్టీ ఆవిర్భావ సదస్సుకు సన్నాహాలు



**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల రాజ్యాధికారం కోసం ఒకరిని అర్థించాల్సిన అవసరం లేదని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.బీసీలు సంఘటితంగా రాజ్యాధికారాన్ని సాధించుకోవా లన్నారు. జనసేన రాష్ట్ర కార్యాలయంలో బీసీ సదస్సులో మాట్లాడారు.బీసీ సమస్య లపై అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలన్నారు.బీఆర్ఎస్ ఏపీకి వస్తే జనసేన ఆహ్వానించిందన్నారు.ఆ పార్టీతో భావసారుపత్యం ఏర్పడితే కలిసి పోరాటం చేస్తామన్నారు. తెలం గాణలో 26 కులాలను బీసీల జాబితా నుంచి తొలిగించడంపై భారతీయ రాష్ట్ర సమితి స్పందించాలని కోరుతున్నామన్నారు. జరిగిన అన్యాయంపై బీసీలకు బీఆర్ఎస్ వివరణ ఇవ్వాలన్నారు.బీసీ కులాలను తొలిగించే విషయంలో అధికార వైకాంగ్రెస్ పార్టీ,ప్రతిపక్షం ,తెలుగుదేశం పార్టీ స్పందించాలన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు మోసగిస్తున్నారన్నారు.అధికార పార్టీ బీసీలకు నాలుగేళ్ళలో ఏమీ చేసిందో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలు కలిస్తే రాజ్యాధికారం ఇంకేవరికి దక్కదన్నారు.ఇన్నేళ్ళుగా బీసీల సమైక్యత ఎందుకు సాధ్యం కాలేదో అర్థం కావట్లేదన్నారు.గతంలో 93 ఉన్న బీసీ కులాలు ఇప్పుడు 140కి ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు.బీసీలకు ఏ పార్టీ అండగా ఉన్నా లేకపోయినా జనసేన పార్టీ స్పందించాలన్నారు.చట్ట సభల్లో సంఖ్యా బలం లేని బీసీలకు ఏం చేయగలం అనే దానిపై ఆలోచిస్తామన్నారు. మీ ఓట్లే మీకు పడవు అని బీసీలను హేళన చేస్తున్నారన్నారు.బీసీ అభ్యర్థిని నిలబెట్టినప్పుడు అందరు ఏకతాటిపై రావాలన్నారు.నన్ను ఒక కులానికి పరిమిత చేసి బీసీ నాయకులతో తిట్టిస్తున్నారు.నన్ను బీసీలతో తిట్టిస్తే రెండు వర్గా ల వారు గ్రామ స్థాయిలో ఘర్షణకు దిగుతారు. నేను ఒక కులానికి మాత్రమే నాయకుడిని కాదన్నారు. ప్రజలందరికి నాయకుడిగా ఉండాలనుకుంటున్నా అన్నారు.14వ తేదిన మచిలీపట్టణంలో బీసీ ఆవిర్భావ సభ నేపథ్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయక కీలక సన్నాహాలు చేస్తున్నారు.13వ తేదిన కాపు సామాజికవర్గ సంఘాలల్లో ఆయనకు అనుకూలరీతిలో వ్యవహ రించే చేగొండి హరిరామయ్యతో చర్చిస్తారు. ఆ తరువాత ఆయన వారాహి వాహనంలో బందరులో జరిగే ఆవిర్భావ సదస్సుకు వెళ్తారు. బీసీ కులాలు ఎవ్వరిని ప్రాదేయపడకూడదన్నారు. అర్ధ రూపాయికి ఆశపడితే దేహీ అనాల్సి వస్తుందన్నారు.

# కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

### పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట

**కాణిపాకం, మార్చి 11 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శనివారం సంకటహార చతుర్థి కావడంతో విఘ్ననాధుడైన గణనాధుని దర్శనార్థం భక్తులు అనూహ్యంగా తరలి వచ్చారు. దీనికి తోడు శనివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్దీ దృష్టా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.



## బాధ్యతగల ఉపాధ్యాయులతో ఉత్తమ సమాజం ఆవిర్భవిస్తుంది

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 11, ప్రభాతవార్త :** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అత్యంత కీలకమైన భూమికను వహించాల్సి వుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్ఏవి-ఎన్‌విజెఆర్ (శ్రీరాం అమ్మాణి) విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి సమావేశ మందిరంలో కళాశాల విద్యార్థు వీడ్కోలు (ఫేర్వెల్) వేడుక జరిగింది. ముఖ్యఅతిథిగా శ్రీరాం రాజగోపాల్, విశిష్ట



జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో భోజనాలు చేస్తున్న కార్మికులు, పేదలు, రోజువారీ కూలీలు.

అతిథిగా మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. సభలో రాజగోపాల్ మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులతో ఉత్తమ సమాజం ఏర్పడుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు నిరంతరం



సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

సమాజంలోని మార్పులు, మంచి-చెడులను గమనిస్తూ ఉండాలన్నారు. అమ్మాణి కళాశాలలో ఉపాధ్యాయుల బోధన స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, తద్వారానే కళాశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని అభినందించారు. కాగా కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతో పాటు జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కరస్పాండెంట్, సెక్రటరీ పెనుగొండ రాజేష్, ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులుమాష్టరు), పి సుధీర్‌కుమార్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో 250వ రోజూ కొనసాగిన అన్నక్యాంటీన్**

జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఏ, పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో శనివారం 250వ రోజు రాజగోపాల్ వితరణతో కార్మికులు, కూలీలు, పేద కుటుంబాలకు అన్నక్యాంటీన్‌లో భోజనాలు పంపిణీచేశారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు శ్రీరాం ధనుంజయ, మైనేని రాధాకృష్ణ, గుంజ నర్సయ్య, షేక్ షరీఫ్ ప్రారంభించారు.

## ఎపి ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ అధ్యక్షుడిగా ఎస్. శ్రీనివాసరావు

**విజయవాడ, మార్చి 11, ప్రభాత వార్త** విజయవాడ రెవెన్యూ భవన్‌లో శనివారం ప్రభుత్వ సలహా ప్రకారం గత విభేదాలను విస్మరించి ఏపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ ఎన్నికల ప్రక్రియ జరిగినది. గతంలో అధ్యక్షులుగా వున్న డిఎస్ కొండయ్య, సంసాని శ్రీనివాసరావులు సారథ్యం వహిస్తున్న అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు ఐక్యంగా ఉండాలని అంగీక రించి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆ తీర్మానం మేరకు కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టివి ఫణి పేర్రాజును ఎన్నికల అధికారిగా నియమించడమైనది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష స్థానానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కాకినాడకు చెందిన సంసాని శ్రీనివాసరావు పేరును మాజీ అధ్యక్షులు డిఎస్ కొండయ్య ప్రతిపాదిస్తూ నామినేషన్ సమర్పించగా, ఇతర నామినేషన్‌లు దాఖలు కానందున ఏకగ్రీవంగా సంసాని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

## అటవీ ప్రాంతంలోని సారా బట్టీపై దాడి

### 10 లీటర్ల నాటుసారాతోపాటు వ్యక్తి అరెస్టు

### 50 లీటర్ల బెల్లం ఊట, సామాగ్రి స్వాధీనం

**రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త:** శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామశివారున నర్సీపట్నం వైపు వెళ్లే రోడ్డు ప్రక్క రిజర్వు అటవీప్రాంతంలో సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెంది బట్టీనిర్వాహకుడు బీరబోయిన రాజానరేంద్రను పట్టుకుని అరెస్టుచేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. 50 లీటర్ల బెల్లం ఊట, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ రమణ, సిబ్బంది విధులను నిర్వహించారు.

## పోలవరం ప్రాజెక్టుపై సిఎస్ సమీక్ష

**సచివాలయం, మార్చి 11, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టుపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా డయాఫ్రమ్ వాల్ ఎంత మేర దెబ్బతిన్నది,దానిని ఎప్పటిలోగా పునర్నిర్మాణం చేయగలరు వంటి వివరాలను అధికారుల నుండి సిఎస్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు అమలు చేసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇంకా అమలు చేయాల్సిన ప్యాకేజీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలపై అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌ను మూడు మాసాల్లో పునర్నిర్మాణం చేయాలని కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వివరించారు. పోలవరం ప్రాజెక్టు ప్రగతి వివరాలను సిఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శ్రీధర్, పోలవరం చీఫ్ ఇంజనీర్ సుధాకర్ బాబు, ఎస్ఇ నర్సింహమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

## 20న ఛలో అసెంబ్లీ: సుంకర

**విజయవాడ(గవర్నర్‌పేట),మార్చి 11,ప్రభాతవార్త:** జిఓ నెంబరు.1ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిఓ నెం.1 రద్దు పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్లు సుంకర రాజేంద్రప్రసాద్,ముప్పాళ్ళ సుబ్బారావులు పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రజాస్వామ్య వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక జిఓ నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిఓ ఒకటి రద్దు పోరాట ఐక్య వేదిక అనేక పోరాటాలు చేసిందన్నారు.అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తన అప్రజాస్వామిక రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు స్వస్తి పలకలేదని, జిఓ ఒకటి రద్దు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మార్చి 15 లేదా 165 తేదీలలో ప్రతి జిల్లాలోనూ జిల్లా స్థాయి సమావేశాలు జరిపి జిఓ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేయాలని, అదే విధంగా మార్చి 20వ తేదీన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను,వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటం కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసాంఘాలు,పౌర హక్కుల సంఘాలు,న్యాయవాద సంఘాలు,దళిత సంఘాలు,యువజన విద్యార్థి,మహిళా కార్మిక కర్షక సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయికుమార్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పి.దుర్గాంబ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు మద్దతివ్వండి

### నటుడు మోహన్‌బాబును కలిసిన సోమువీర్రాజు



**తిరుపతి,మార్చి 11ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు కోరారు. మోహన్ బాబును తిరుపతి బాలాజీకాలనీ లోని ఆయన నివాసంలో శనివారం ఉదయం సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన శనివారం మోహన్‌బాబు ఇంటికి కలవడం చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో మీ మద్దతు మాపార్టీకి అవసరం అని కోరారు. ఇంటికి వచ్చిన సోము వీర్రాజును మోహన్‌బాబు స్వయంగా స్వాగతం పలికారు. చంద్రగిరి బిజెపి ఇన్‌ఛార్జి మేడసాని పురుషోత్తంనాయుడు కూడా ఉన్నారు.ఆ తరువాత ఇద్దరూ చర్చించుకున్న వెంటనే బిజెపి అధ్యక్షుడుకి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపిలోనికి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి బిజెపిలో చేరబోతున్నారనే వార్తలపై చురుకైన వ్యక్తి కిరణ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 77991 12666 E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం. 10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి) ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002, **హామీదారు:** శ్రీ బి.సూరిబాబు, తండ్రి: బి.అప్పారావు, డి.నెం.54-11-23/1, భాను నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం. **డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38** పై. (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్ఫై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 28-03-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి ఎల్.పి.నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి ప్యారడైజ్ 1 లోని **ప్లాటు నెం.12**తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల స్థలం. **సేల్ డీడ్ నెం.9497/2007** ప్రకారం. **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.13, **పడమర:** ప్లాటు నెం.11, **ఉత్తరం:** ప్లాటు నెం.3, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.05 లక్షలు | రూ. 1.01 లక్షలు |
| **ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/ విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని **ప్లాట్ నెం.8**తోగల 224 చ॥గ॥లు లేదా 188.16 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.9500/2007** ప్రకారం). **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.26 లక్షలు | రూ. 1.13 లక్షలు |
| **ఆస్తి నెం.3: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.6**తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2627/2008** ప్రకారం). **హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.5, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.90 లక్షలు | రూ. 1.20 లక్షలు |
| **ఆస్తి నెం.4: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.5**తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2626/2008** ప్రకారం). **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.6, **పడమర:** పరవాడ-నునపర్తి రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 15.95 లక్షలు | రూ. 1.60 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.28-03-2023 ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 11-03-2023
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


# అంచనాలకు మించి భక్తులు: బస సదుపాయాల్లేక తిప్పలు

### సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫలం

**శ్రీకాళహస్తి,మార్చి 11 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళ హస్తీశ్వరాలయానికి వారాంతంలో అంచనాలకు మించి భక్తులకు వస్తున్నారు.వారికి బస సదుపాయం కల్పించటంలో అధికార యంత్రాంగం విఫలమౌతుంది. అయితే దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాల కల్పనలోనూ, సమాచారం ఇవ్వటంలో విఫలమౌతు న్నారు. దాంతో వచ్చిన భక్తులు తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా చెన్నై నుంచి శనివారం తమ కార్యాలయాల పనులు ముగించుకొని భక్తులు ఆదివారం స్వామి అమ్మ వార్ల సేవల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తున్నారు.ఈ మేరకు తమిళనాడు ఆర్‌టిసి శుక్రవారం రాత్రి నుంచి కంటిన్యూగా బస్సులునడుపుతుంది. అయితేవచ్చిన వారి కిసమాచారం అందించటంలో దేవస్థానంవిఫలమౌతుంది.

**కృష్ణారెడ్డి మండపంలో సెంట్రల్ రిసెప్షన్‌కు అభ్యంత రాలేమిటి?:** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఇటు తిరుపతి, అటు నెల్లూరు, ఇంకోక వైపు చెన్నై మరోవైపు కర్నాటక నుంచి వచ్చే బస్సులు వెళ్లే బస్సులకు కృష్ణారెడ్డి మండపం కేంద్రం.సువిశాలమైన మండపం ఉంది. గతంలో ఇక్కడ దేవస్థానం సమాచార కేంద్రంతో పాటు భద్రతా వలయంను ఏర్పాటు చేసారు.మరమ్మత్తుల పేరుతో అన్ని ఖాళీ చేయించారు. తరువాత తాళాలు తగిలించి పెట్టారు. ఇక్కడ దేవస్థానం సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది. కానీ ఎందుకో దేవస్థానం అధికారులు, పాల కులు ఆ దిశగా స్పందించటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే దేవస్థానంకు సంబంధించి నలుమూలల ఉన్న బస సదుపాయాలకు సంబంధించి ఇక్కడే బుక్ చేయవచ్చు. దేవస్థానంకు సుమారు 300 గదులు సత్రాల్లో ఉన్నాయి. కానీ అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వినియోగదారులకు తెలియదు. దాంతో నాలుగు మాడవీధుల్లోని ప్రైవేటు లాడ్జిల్లో దిగుతున్నారు. వారంతంలో ఇక్కడ లాడ్జిల రేట్లు సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు.దేవస్థానం పట్టించుకోదు. పాలకులు స్పందించరు. భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కకు వచ్చే భక్తులకు ఓ వైపు బస సదుపాయం మరో వైపు ఆలయంలో దర్శ నాలకు దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మరో వైపు పూజలకు అవసరం లేని సామగ్రిని అందించి నిలువు దోపిడి చేస్తున్నారు. ఇలా భక్తిభావంతో శ్రీకాళహస్తికి వచ్చే భక్తులు నిరాదరణతో,నిర్లక్ష్యంతో దోపిడికి గురౌతున్నారు.

**పుణ్యక్షేత్రంలో పోలీసుల తీరు చర్చనీయాంశం:** శ్రీకాళ హస్తి పుణ్యక్షేత్రం ఎంతో ప్రశాంతమైనది ఇక్కడ దౌర్జా న్యాలు, ఆగడాల్లేదు. అయితే శ్రీకాలహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు రాత్రి 12గంటల నుంచి ప్రారంభం అవుతారు. కానీ ఇక్కడి పోలీసులు రాత్రి 10గంటలకే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్ళను మూసివేయాలని హం గామా చేస్తున్నారు. అయితే సాక్షాత్తు శాసనసభ్యుడు రాత్రి 11 గంటల వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను అనుమతించాలని సూచించినా ఆయన ఆదేశాలను పెడచెవిన పెట్టి రాత్రి 10గంటలకే పట్టణంలో ఏమైనా కర్ఫ్యూ విధించారా? అనే విధంగా తయారు చేస్తున్నారు. అయితే రాత్రి ఇక్కడ బస్సులు దిగిన యాత్రికులకు కనీసం తినటానికి తిండి దొరకటం లేదు. పసిబిడ్డలకు కనీసం పాలు దొరకటం లేదు.శాంతిభద్రతలు అంటూ పోలీసులు చిరువ్యాపారులపై ప్రదర్శిస్తున్న వైఖరితో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ శాఖల్లోఖాళీగా ఉన్నప్రభుత్వ ఉద్యోగాల కోసం రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్లను జారీ చేయాలని వివిధ సంస్థలను కోరింది. రాష్ట్రంలో సుమారు 80వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే గ్రూప్-1 నోటిఫి కేషన్‌ను జారీచేసి అందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షనునిర్వహించి ఫలితాలను ప్రకటించింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించనుంది. అలాగే గ్రూప్-2, 3,4 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఇప్పటికే గ్రూప్-2,గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. రాష్ట్రంలో సుమారు 9వేలకుపైగా ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ జారీచేయగా గ్రూప్-4 ఉద్యోగాలకోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8.50లక్షలమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వ హించాలని ఇప్పటికే టీఎస్‌పీఎస్‌సీ తేదీలను ప్రకటించింది. ఇకపోతే 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ జారీచేయగా అందుకోసం రాష్ట్రంలోని 5.26లక్షలమంది నిరుద్యోగులు దరఖాస్తుచేసుకున్నారు.వీరికిఆస్టు 28,29 తేదీల్లో పరీక్షలను నిర్వహించనున్నట్టు టీఎస్‌పీ ఎస్‌సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌నుకూడా జారీచేసిన విషయం తెలిసిందే.13వందలకు పైగాఉన్న గ్రూప్-3పోస్టుల కోసంసుమారు 4.46 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది టీఎస్‌పీఎస్‌సీ ఇంకా ప్రకటించలేదు.త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్‌సీప్రకటించే అవకాశంఉంది. ఇవికాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీలోల జూనియర్ లెక్చరర్ పోస్టులకు, డిగ్రీకాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (డిగ్రీ లెక్చరర్లు) పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది.

# విద్యార్థులు, నిరుద్యోగులకు పరీక్షా కాలం..

**నాగమణీంద్ర పల్లాపు**

ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు వారి వార్షిక పరీక్షల కోసం సిద్ధమవుతుండగా.. నిరుద్యోగులు వివిధ నియామక పరీక్షల్లో పోటీపడటానికి పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ మార్చి, ఏప్రిల్‌లో విద్యారుతలకు వార్షిక పరీక్షలు ఉండగా మే, జూన్ నెలల్లో ఉన్నత విద్యలో చేరడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షలు ఉన్నాయి. ఇవి కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను జారీ చేయగా వాటి నియామక పరీక్షలు జూన్, జులై, ఆగస్టు నెలల్లో ఉన్నాయి. ఇలా మార్చి నుంచి ఆగస్టు వరకు ఇటు విద్యార్థులు,అటు నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో 9,51,022 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 4వరకు కొనసాగనున్నాయి. అలాగే ఏప్రిల్ 3నుంచి రాష్ట్రంలో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు సుమారు 5లక్షల మంది హాజరవుతున్నారు. వీరికి ఏప్రిల్ 3నుంచి 13 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. వీరి పరీక్షలు ముగియగానే 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ఏప్రిల్ 12నుంచి 20 వరకు జరగనున్నాయి.వీటిలో సుమారు 56లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేఅవకాశం ఉంది. విద్యార్థులకు మార్చి, ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలు ముగియనున్నాయి. వార్షిక పరీక్షలు ముగియగానే దేశంలోనూ అలాగే రాష్ట్రంలోనూ ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, పీజీ వంటి వివిధ ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్‌ఎంట్రన్స్ పరీక్షలు మే,జూన్ నెలల్లో జరగనున్నాయి. ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ)-2023 మెయిన్ రెండవ సెషన్ పరీక్షలు ఏప్రిల్ 6నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఇవి కాకుండా రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సులతోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌ను మే 7 నుంచి ప్రారం భించి జూన్ 10 వరకు నిర్వహించనున్నారు.రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించే ఎంసెట్-2023ని పరీక్షలను మే 7నుంచి 14 వరకు నిర్వహించనున్నారు.ఎంసెట్ పరీక్షకు సుమారు 2లక్షలమంది వరకుహాజరయ్యే అవకాశం ఉంది.బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్‌కు సుమారు 50వేల మంది వరకు దరఖాస్తు



చేసుకుంటున్నారు. అలాగే ఇంజినీరింగ్‌లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2023 పరీక్షను మే 20న నిర్వహిస్తారు.ఈ పరీక్షకు సుమారు 20 నుంచి 30వేలమంది వరకు దరఖాస్తు చేసుకుంటారు.3 సంవత్సరాల లాకోర్సుతోపాటు,5 సంవత్సరాల లా కోర్సు,అలాగే పీజీ లాకోర్సులో ప్రవేశాలకోసం నిర్వహించే లాసెట్-2023, పీజీ లాసెట్-2023 పరీక్షను మే 25న నిర్వహిస్తారు.లా కోర్సుల్లో ప్రవేశాలకోసం 30వేల నుంచి40వేల మంది వరకు దరఖాస్తు చేసుకుంటున్నారు.ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023ని మే 26,27 తేదీల్లో నిర్వహించనున్నారు.ఐసెట్ పరీక్షకు 35వేల మంది పోటీపడుతున్నారు. ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీఈ సెట్- 2023ని మే 29నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం సుమారు 20వేల మంది వరకు హాజరు కానున్నారు. అలాగే బీపీఈడీ, డీపీఈడీకి సంబంధించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్-2023 పరీక్షకు సంబంధించిన ఫిజికల్ పరీక్షలను జూన్1నుంచి 10వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సుమారు 6వేల మందివరకు పోటీపడుతున్నారు.ఇవి కాకుండా ఎంబీబీఎస్,బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకోసంజాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్ యూజీ)-2023 పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా 15 నుంచి 16లక్షల మంది వరకు దరఖాస్తు చేసుకొని పోటీపడుతున్నారు.అలాగే జేఈఈ మెయిన్స్ రెండు సెషన్స్ పూర్తయిన తరువాత నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను జూన్ 4న నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌పరీక్షకు 2.20లక్షల నుంచి 2.40 లక్షల మందివరకు అవకాశం కల్పించనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ శాఖల్లోఖాళీగా ఉన్నప్రభుత్వ ఉద్యోగాల కోసం రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్లను జారీ చేయాలని వివిధ సంస్థలను కోరింది. రాష్ట్రంలో సుమారు 80వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసి అందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించి ఫలితాలను ప్రకటించింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించనుంది. అలాగే గ్రూప్-2, 3,4 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ల ను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఇప్పటికే గ్రూప్-2, గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. రాష్ట్రంలో సుమారు 9వేలకుపైగా ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ జారీచేయగా గ్రూప్-4 ఉద్యోగాలకోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8.50 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వహించాలని ఇప్పటికే టీఎస్‌పీఎస్‌సీ తేదీలను ప్రకటించింది. ఇకపోతే 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ జారీ చేయగా అందుకోసం రాష్ట్రంలోని 5.26 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.వీరికిఆస్టు 28,29 తేదీల్లో పరీక్షలను నిర్వ హించనున్నట్టు టీఎస్‌పీ ఎస్‌సీ ప్రకటించింది. ఇక గ్రూప్-3ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా జారీచేసిన విషయం తెలిసిందే. 13వందలకు పైగాఉన్న గ్రూప్- 3 పోస్టుల కోసంసుమారు 4.46 లక్షలమంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారనేది టీఎస్‌పీఎస్‌సీ ఇంకా ప్రకటించలేదు.త్వరలోనే ఇందుకు సంబంధించిన తేదీలను టీఎస్‌పీఎస్‌సీప్రకటించే అవకాశంఉంది. ఇవికాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీలోల జూనియర్ లెక్చరర్ పోస్టులకు, డిగ్రీకాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (డిగ్రీ లెక్చరర్లు) పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. వాటికి సంబంధించిన తేదిలను ఇప్పటికే కమిషన్‌ప్రకటించింది.ఇవి కాకుండా వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలకోసం కూడా టీఎస్‌పీఎస్‌సీ కొన్ని నోటిఫికేషన్లను జారీ చేసింది. ఇవి కాకుండా పోలీస్ శాఖలో సుమారు 17వేల పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ఐ పోస్టుల కోసం తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు నోటిఫికేషన్లను జారీ చేసింది. వారికి ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహించి శారీరక పరీక్షలను సైతం పూర్తి చేశారు. వారికి మెయిన్స్ పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నారు.వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్లను జారీ చేసింది. అందులో భాగంగా వాటికి సంబంధించిన రిక్రూట్ మెంట్ కూడా జరుగుతోంది. ఇవి కాకుండా ఉన్నత విద్యలో భాగంగా వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.అలాగే రాష్ట్రంలోని వివిధ యూని వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)-2023 పరీక్షలను ఈనెల 14, 15,17 తేదీల్లో నిర్వ హించనున్నారు. అలాగేవివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకోసం నిర్వహించే పోటీ పరీక్షలుజూన్, జులై, ఆగస్టు నెలల్లో జరగనున్నాయి. వీటి కోసం సుమారు 10 లక్షల మందికిపైగా నిరుద్యోగులు పోటీపడుతున్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతోపాటు.. నిరుద్యోగులు పరీక్షల కోసం పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. ●

# ఇదోరకం..'లాలూ' చీ!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ నాయకులు వణికిపోతున్నారు. అవినీతి నిరోధక సంస్థల వల ఎప్పుడు, ఎక్కడ,ఎవరిపైపడుతుందో తెలియక చాలామంది ముందేజాగ్రత్త పడుతున్నారు. అయినా కొందరు వలలో చిక్కుతున్నారు.ఆ వల తాజాగా లాలూయాదవ్‌పై మరోసారి పడడంతో ఆయన అనుచరగణం కూడా వణకడం మొదలైంది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన లాలూ యాదవ్ పై అవినీతి ఆరోపణలు కొత్తకాకపోయినా, పాత ఆరోపణల దొంకనే సిబిఐ మరోసారి కదపడంతో అది సంబంధిత వ్యక్తులందరినీ వణికిస్తోంది.లాలూ భార్య అయిన రబ్రీ దేవిపై కూడా చాలా అవినీతి ఆరోపణలున్నాయి. ఆమె కూడా మాజీ సిఎం, వారి కుమార్తె మీసా భారతి రాజ్యసభ సభ్యురాలు. ఆమెపై కూడా కొన్ని ఆరోపణలున్నాయి. 'లాండ్ ఫర్ జాబ్స్' కుంభకోణం కేసులో లాలూ,రబ్రీదేవి,మిసా భారతి సహా14 మందిపై సిబిఐ ఇప్పటికే ఛార్జిషీటు దాఖలు చేసింది. దానిలో అభియోగాలెదుర్కొంటున్నవారిపై వరుసగా విచారణలు జరుపుతోంది. ఇప్పటికే అనేక కేసులలో చిక్కుకొని జైలుశిక్ష కూడా అనుభవించిన లాలూకు ఈ విచారణలు కొత్తవికాకపోయినా,మళ్లీ అరెస్టయితే,జైలుకు వెళ్లవలసివస్తే ఆయన తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.ఎందుకంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆయన ఉన్నారని కొద్దిరోజులుగావార్తలు వస్తున్నాయి.ఇటీవలే కిడ్నీ ఆపరేషన్ కూడా జరిగింది. సింగపూర్‌లో ఉంటున్న మరో కుమార్తె రోహిణీ ఆచార్య తన కిడ్నీని స్వయంగా తండ్రికి దానం చేసి ఆయన్ని బతికించుకొన్నారు.అటువంటి విపత్కరస్థితిలో ఉన్న లాలూను జాబ్స్ కుంభకోణంలో సిబిఐ తిరిగి ప్రశ్నిస్తున్నదంటే అది ఎంత తీవ్రమైన కుంభకోణమో అర్థమవుతుంది. పశ్చిమ బెంగాల్, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో సిబిఐ, ఇడి, ఐటిదాడులు ఇటీవల ముమ్మరమయ్యాయి.ఏదోఒక కేసులో చిక్కుకొనని నాయకుడు లేడంటే అతిశయోక్తి కాదేమో! ఒకవంక లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం (జైలుపాలయ్యాక రాజీనామా చేశారు) సిసోడియాను సిబిఐ, ఇడిలు అరెస్టు చేయడంతో దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులందరిలో గగ్గోలు మొదలయింది. కేంద్రం విపక్ష నేతలను అన్యాయంగా అవినీతి కేసులలో ఇరికిస్తున్నదనీ,వారిని అనేక విధాలుగా వేధిస్తున్నదనీ ఆరోపించడం అధికమైంది.లిక్కర్ కుంభకోణంలో అటు ఉత్తరాది,ఇటు దక్షిణాదికిచెందిన పలువురు నేతలున్నారని, నిర్ధారణ అయిన తర్వాతనే సిబిఐ విచారణ మొదలుపెట్టింది. కొందరిని అరెస్టు చేసింది కూడా. అటువంటిదే. లాలూకు సంబంధం ఉందనుకొంటున్న లాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం



లాలూయాదవ్

కూడా బహిరంగంగా ఎలాంటి ఉద్యోగ ప్రకటన జారీ చేయకుండా, కొందరు పట్నావాసుల్ని వేర్వేరు రైల్వేజోన్లలో నియమించడానికి క్విడ్‌ప్రోకో పద్ధతి (నీకిది నాకది)అవలంభించారనీ, తద్వారా లాలూ కుటుంబానికి భారీగానే ప్రయోజనం చేకూరిందనీ ఆరోపణలు వచ్చాయి. 2004-09 మధ్య లాలూయాదవ్ రైల్వేమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగుచూడడం గమనించవలసిన అంశం. పలువురికీ గ్రూప్-డి ఉద్యోగాలిచ్చి వాటికి బదులుగా స్థలాలు కానుకగా తీసుకొన్నారని అభియోగం. పట్నా కేంద్రంగా ఉన్న రైల్వేజోన్‌కి చెందిన కొందరికి ముంబయి, కోల్‌కతా, జబల్పూర్, జైపూర్ వంటి జోన్లలో కూడా ఉద్యోగాలు ఇప్పించారనీ,దానికి బదులుగా అభ్యర్థులు తమకు చెందిన స్థలాలను 'ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కంపెనీకి బదలీ చేశారనీ సిబిఐ ఆరోపిస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే చూసినా, ప్రస్తుతం 4.39 కోట్ల రూపాయల విలువ చేసే 1,05,292 చదరపు అడుగుల స్థలం లాలూ కుటుంబ సభ్యులను చేరినట్లుగా తెలుస్తోంది. గత అక్టోబర్ 7న లాలూ, రబ్రీ దేవి, మరో 14 మందిపై సిబిఐ ఛార్జిషీటుదాఖలు చేసింది. దాని ఆధారంగానే న్యాయస్థానం సమన్లు జారీచేసింది. రబ్రీదేవి లాలూ నివాసాలకు వెళ్లి గతవారం సిబిఐ అధికారులు విచారణ జరపడానికి రెండురోజుల ముందు మరో ఘటన జరిగింది.తొమ్మిదిమంది విపక్ష నేతలు ప్రధాని మోడీకి ఒక లేఖను పంపుతూ, సిసోడియా అరెస్టు పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆ లేఖపై సంతకాలు చేసినవారిలో లాలూ కుమారుడైన బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్ కూడాసంతకం చేశారు.దానికి పర్యవసానంగానే సిబిఐ ఈ విచారణ సాగిస్తున్నదంటూ తేజస్వి, మరికొందరు ఆరోపణలు చేస్తున్నారు కానీ ఈ కేసు దాదాపు 18 సంవత్సరాల క్రిందటిది. నిజానికి దీనిపై ఎప్పుడో విచారణ జరగవలసి ఉంది. కానీ ఇంతకంటె ప్రధానమైన పశుగ్రాస కుంభకోణంపై విచారణ సాగడం, దానిలో లాలూకు శిక్షపడడంతో రైల్వేజాబ్‌ల స్కాంపై విచారణ ఆలస్యమవుతూ వచ్చింది. కొన్ని రాజకీయ కారణాలు కూడా ఉన్నాయి.లాలూపై గతంలో వచ్చిన ఆరోపణలసంఖ్య తక్కువేమీ కాదు. ఒకసారి ఆయన కోర్టు బోనులో ఉండగానే, మరో కేసులో ఆయన్ని దోషిగా ప్రకటిస్తూ మరో కోర్టు తీర్పుచెప్పింది. పశుగ్రాసం కుంభకోణంలో దాదాపు రూ.139 కోట్ల ట్రెజరీ నుంచి అక్రమంగా బదలీ చేసినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి.వాటిలో కొన్ని రుజువయ్యాయి కూడా.రకరకాల కేసుల్లోఆయన పలుమార్లు జైలుకు కూడా వెళ్లివచ్చారు. దాణా కుంభకోణంలోనిఐదు కేసుల్లోనూ లాలూ దోషి అని కోర్టులు నిర్ధారించి శిక్షలు,జరిమానాలు,వేశాయి. వాటిని చాలా వరకు ఆయన ఇప్పటికే అనుభవించారు. తాజాగా ఈ లాండ్‌స్కామ్‌లో కూడా దోషిఅని నిర్ధారణ అయితే కొత్తగా శిక్షపడే అవకాశం ఉంది.కొద్ది రోజుల్లో వారిని సిబిఐ కోర్టులో ప్రవేశపెడుతుంది. అప్పుడు ఏం జరుగుతుందో చూడాలి. ఏదిఏమైనా లాలూ ఒక దాని తర్వాత మరో కుంభకోణంలో చిక్కుకోవడమేఆశ్చర్యం కలిగించే విషయం.తేజస్విపై కూడా కొన్ని ఆరోపణలున్నాయి.వాటిపై ఇంకా విచారణ జరగవలసి ఉంది.●

# 'అసమ్మతి' లయన్స్‌డెన్

పాలస్తీనా

**గన్ని మోహన్**

పాలకుల విధివిధానాలు, అణిచివేత, హక్కులను హరించడం వంటి వాటితో విసిగిపోతున్న నేటితరం యువత సాయుధబాటకు వెళుతున్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పోరులో కొన్ని దేశాల్లోని యువత అసహనంతో ఆయుధాలు చేతపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. ఇపుడు ఇజ్రాయిల్, పాలస్తీనాలమధ్య అదేపరిస్థితి నెలకొంటున్నది. పాలస్తీనాలో కొత్తగా సాయుధ దళం ఒకటి లయన్స్‌డెన్ ఉనికిలోకివచ్చింది. వచ్చీరావడంతోనే ఇజ్రాయిల్ దళాలపై పలుపర్యాయాలు దాడులు కూడా జరిపింది. ఉత్తర వెస్ట్‌బ్యాంక్‌లోని ప్రాచీన నగరం నాబ్లస్‌నుంచే ఈ సాయుధ దళం వెలుగులోకి వచ్చింది. అరబిక్‌లో 'అరీన్ అల్ ఉసుద్' అంటే ది లయన్స్‌డెన్‌గా చెపుతుంటారు. ఈ సంస్థ మద్దతుదారులందరూ యువ పాలస్తీనియన్లు. సాంప్రదాయ రాజకీయాలకు అతీతంగా ఎదిగామని చెపుతున్నారు.ఈ దళంలో ఎక్కువగా 20 ఏళ్లలోపువారే ఉన్నారు.గాజా లేదా వెస్ట్ బ్యాంక్‌లో ఉన్న రాజకీయ వర్గాలకు చెందినవారే వీరంతా. ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా జరిగే పోరాటంపైనే ఈ లయన్స్‌డెన్ ఫోకస్‌పెంచింది. ఈ సంస్థ కేంద్ర కార్యాలయంగా వెస్ట్‌బ్యాంక్‌లోని రమల్లా నగరాన్ని ఎంచుకుంది. వందల సంఖ్యలో పాలస్తీనీయన్లు ఈదళంలో చేరుతున్నారు.ఈ దళంలో చేరిన వారిలో కొందరు గతంలో ఇస్లామిక్ జీహార్,అల్‌అక్సా మార్టర్స్‌బ్రిగేడ్స్,హమాస్ లేదా ఫతా లాంటి వాటితో లింకులు కూడాఉన్నవారని పరిశోధకులు చెపుతున్న వాటిని ఇపుడు పరిగణనలోనికి తీసుకోవాలి. ఎందుకంటే ఆ శక్తులుప్రవేశిస్తే మరోసారి కొత్త ఉగ్రవాద సంస్థగానే ప్రపంచదేశాలు పరిగణిస్తాయి. 2022 ఫిబ్రవరిలో నాబ్లస్ బెటాలియన్‌పేరుతో ఈదళం ఉనికిలోకి వచ్చింది. కేవలం పదిమందితో ప్రారంభమైంది. జెనిన్ శరణార్థి శిబిరం నుంచి వచ్చిన సాయుధ దళం అని ఇప్పటికీ చెపుతారు.అదే ఏడాది ఆగస్టులో ఇజ్రాయిల్ ఆర్మీనాబ్లస్‌లోని ఒక ఇంటిపై దాడిచేసింది. సీనియర్ ఫైటర్ ఇబ్రహీం అల్ నాబ్లూసీ సహా ఇద్దరు ఫైటర్లు చనిపోయారు.ఈ సంఘటనతోనే లయన్స్‌డెన్ ఉనికిలోకి వచ్చింది.2023 ప్రారంభంలోనే ఇజ్రాయిల్ ఆర్మీ లయన్స్‌డెన్ ముఖ్యులను అరెస్టుచేసింది. కొందరిని మట్టుబెట్టింది.ఇదిజరిగిన కొద్దికాలానికే ముఖానికి మాస్క్ ధరించిన సాయుధులు నాబ్లస్ నగరంలో కవాతుచేయడం ఇజ్రాయిల్,పాలస్తీనా ప్రభుత్వాలను కలవరపెట్టింది. దీనితో ఇజ్రాయిల్ అణిచివేత, ఆక్రమణ, అంతర్జాతీయ,ప్రాంతీయ స్పందన తగ్గిపోవడం రాజకీయ, ఆర్థికఅనిశ్చితి వంటివి లయన్స్‌డెన్ స్థిరపడేందుకు మరింతగా దోహదంచేసినట్లు పరిశోధకుల



లయన్స్‌డెన్

అభిప్రాయం. పాలస్తీనా సెంటర్ ఫర్ పాలసీ అండ్ సర్వే రీసెర్చి వెస్ట్‌బ్యాంక్, గాజాస్ట్రిప్‌లో నిర్వహించిన సర్వేలో 70శాతంకంటే ఎక్కువమంది ఈ సంస్థకు మద్దతు ప్రకటించారు. పాలస్తీనాప్రభుత్వం శాంతియుత మార్గంలో రాజకీయ స్వాతంత్ర్యం సాధించలేదని ప్రతిఘటన, పోరాటం మాత్రమే వివాదాలకు పరిష్కారంగా ఈ దళంనమ్ముతోంది. అంతేకాకుండా సోషల్‌మీడియా పరంగా టెలిగ్రామ్ ఛానల్‌కు 1.3 లక్షలకు మించిన ఫాలోవర్లు ఉన్నారు. ఇజ్రాయిల్, పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ల మధ్యఓస్లో శాంతి ఒప్పందంలోభాగంగా వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా స్వయంప్రతిపత్తి ప్రాంతాలను పాలించేందుకు ఏర్పడిన ప్రభుత్వం పాలస్తీనా అథారిటీ(పిఎ) చాలావరకూ పాలస్తీనాభూభాగం పిఎ పరిధిలోనే ఉంది. లౌకికవాద ఫతావర్గం పట్టులో కొంత ఉంటే హమాస్ నియంత్రణలో గాజాస్ట్రిప్ ఉంది. హమాస్‌కు వెస్ట్‌బ్యాంక్‌లో పెద్దగా పట్టులేదు. అయితే పాలస్తీనా అథారిటీ నాయకత్వం, ఫతా పాలక పక్షం లయన్స్‌డెన్ దళం పట్ల అసంతృప్తితో ఉంది. అయితే ఇజ్రాయిల్‌ప్రభుత్వం మాత్రం లయన్స్‌డెన్‌ను తీవ్రవాద సంస్థగా చూస్తోంది. ఇజ్రాయిల్ ఆర్మీ నాబ్లస్‌లోకి వచ్చి 11 మంది పాలస్తీనియన్లను హత మారిస్తే వారిలో ఆరుగురు లయన్స్‌డెన్ సభ్యులే ఉన్నారు. వీటికితోడు ఇజ్రాయిల్ నాబ్లస్, తూర్పు జెరూసలెం చుట్టుపక్కల అనేక ప్రాంతాలను బారికేడ్లు సిమెంట్ బ్లాకులతో మూసివేసింది. పాలస్తీనా స్వేచ్ఛ సాధించాలని, ఇజ్రాయిల్ ఆక్రమణకు ముగింపు పల కాలన్న లయన్స్‌డెన్ ఆశయాలు నెరవేరడం కూడా అంతసులువేమీ కాదు. వారి ఉనికి కార్యకలాపాలు పాలస్తీనా అథారిటీకి, ఇజ్రాయిల్‌కి ప్రధాన అడ్డంకిగా మారాయి. దీనితో ఇజ్రాయిల్ రక్షణరంగ సాయుధులు వరుసవెంబడి దాడులు జరుపుతూ లయన్స్‌డెన్‌ను అంతంచేయాలన్న సంకల్పంతో ఉన్నారు. పాలస్తీనా పాలకపక్షంలోకి వీరిని తీసుకురావాలని, ముందు ఆయుధాలు త్యజించాలన్న పాలస్తీనా ఆథారిటీ పిలుపును కూడా లయన్స్‌డెన్ సభ్యులు అంత అంగీకరించడంలేదు. కొందరు సభ్యులు గ్రూపులో చేరేందుకు సుముఖంగా ఉన్నా ఆయుధాలు త్యజించేందుకు నిరాకరిస్తున్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనాలమధ్య నిత్యం శతఘ్నుల మోత, బాంబు దాడులు, రక్షణ దళాల కవాతులు జరుగుతుండటం ఇప్పటికీ చూస్తేనే ఉన్నాం. జెరూసలెం తమ రాజధాని అని ప్రకటించిన ఇజ్రాయిల్ ఇపుడు కొత్తగా రాయబార కార్యాలయాలు కూడా అక్కడ ప్రారంభించింది. అంతటితో ఆగకుండా పాలస్తీనా ప్రాదేశిక ప్రాంతాల్లోకి చొరబడి మరీ కాల్పులు జరిపి హతమారుస్తున్న సంఘటనలు కోకొల్లలు. వీటన్నింటికీ ఒకే సాకును చూపిస్తోంది. మా దళాల ప్రతినిధులను హతమార్చారని, తమ స్థావరాలపై దాడులు జరుపుతున్నందునే ప్రతిఘటించాల్సి వస్తోందని చెప్పుకుంటోంది. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో చెలరేగిపోతున్న వివిధ ఉగ్రవాద సంస్థలకు తోడు ఇపుడు అసమ్మతి వాదంతో చెలరేగుతున్న లయన్స్‌డెన్‌కూడా విజృంభిస్తే ఇజ్రాయిల్, పాలస్తీనా రెండుదేశాల మధ్య మరింతగా అశాంతి పెచ్చుమీరే ప్రమాదం ఉందనడంలో ఎలాంటిసందేహంలేదు. ●

# కన్నడ నాట నిలిచేనా.. తెలంగాణలో గెలిచేనా!



డాక్టర్ తిరునహరి శేషు

రెండువేల ఇరవై నాలుగు లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక, తెలంగాణ, మిజోరం,మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి ఆరు రాష్ట్రాల శాసనసభలకి ఎన్నికలు జరగబోతున్నాయి.ఈ ఆరు రాష్ట్రాలలో దక్షిణాదికి చెందిన కర్ణాటక తెలంగాణ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దక్షిణాదిలో విస్తరించాలనే బిజెపి ఆకాంక్ష నెరవేరాలంటే ఈ రెండు రాష్ట్రాలలో గెలవాల్సిన పరిస్థితులు ఏర్పడినాయి. ఇప్పటికే కర్ణాటకలో అధికారంలో పాండిచ్చేరిలో సంకీర్ణ భాగస్వామ్య పక్షంగా ఉన్న బిజెపి కర్ణాటకలోమరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడం ద్వారా తెలంగాణలో మొదటిసారి గెలుపు సాధించడం ద్వారా దక్షిణాదిలో బలమైన రాజకీయ పునాదులు వేసుకోవాలని ప్రయత్నిస్తుంది. దక్షిణాదిలో బిజెపి రాజకీయ ప్రయాణం కర్ణాటక నుండి ప్రారంభమై తెలంగాణ ద్వారా కేరళ చేరుకోవాలని ప్రయత్నిస్తున్నట్లుగా కనపడుతుంది. కేరళలో భవిష్యత్తులో బిజెపి సారథ్యంలోనే సంకీర్ణ సర్కారు ఏర్పడబోతుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు దీనికి బలం చేకూరుస్తున్నాయి.దక్షిణాదిలో ఉన్న ఆరు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఒక్క కర్ణాటకలోనే అధికారంలో ఉంది. 224 శాసనసభ స్థానాలు ఉన్న కర్ణాటకలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 113 సాధారణ మెజార్టీని ఏపార్టీ సాధించలేకపోయింది. ఎన్నికల అనంతరం ఏర్పడిన యడ్యూరప్ప ప్రభుత్వం మెజార్టీ మార్కుని సాధించలేకపోవడం తదనంతర రాజకీయ పరిణామాలలో ఏర్పడిన హెచ్‌డి కుమారస్వామి నేతృత్వంలోని కాంగ్రెస్ జనతాదళ్ సెక్యులర్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నుండి ఎమ్మెల్యేలు ఫిరాయించడం వలన ఫిరాయింపు ఎమ్మెల్యేల సహకారంతో 2019లో యడ్యూరప్ప నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కర్ణాటకలో ఏర్పాటయింది.యడ్యూరప్పకు వ్యతిరేకంగా పార్టీలో ఏర్పడిన అస్మతి ప్రభుత్వంపై తనపై వచ్చిన అవినీతి ఆరోపణలతో రెండు సంవత్సరాల పరిపాలన తరువాత యడ్యూరప్ప తన ముఖ్యమంత్రి పదవిని వదులుకోక తప్పలేదు. యడ్యూరప్ప స్థానంలో బసవరాజ్ బొమ్మై ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా భారతీయ జనతాపార్టీ పరిస్థితిలో ఏమాత్రం మార్పురాలేదు. కర్ణాటకలో ముఖ్యమంత్రిపైన, మంత్రులపైన ఎమ్మెల్యేలపైన తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్ప కుమారుడు 40 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడటం ఎన్నికలకు ముందు కర్ణాటక రాజకీయాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది.28 లోక్‌సభ స్థానాలు ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి బిజెపి 2019లో 25 లోక్‌సభ స్థానాలు గెలిచింది. ఇంత కీలకమైన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మరొకసారి నిలబెట్టుకోవాలని బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుంది. కానీ కర్ణాటక ప్రభుత్వంపై పెల్లుబుకుతున్న తీవ్రమైన అవినీతి ఆరోపణలు బలమైన లింగా యత్ సామాజిక వర్గానికి చెందిన యడ్యూరప్పని ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత కర్ణాటకలో రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ బలం పెరగటం, హిజాబ్ లాంటి ఉదంతాలతో ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారిన నేపథ్యంలో కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికల లో బిజెపి 70 నుండి 80 స్థానాలకు మాత్రమే పరిమితమవు తుందని కాంగ్రెస్ పార్టీ 100కుపైగా శాసనసభస్థానాలు గెలవ బోతుందని జాతీయ ఎన్నికల సర్వేసంస్థలు అంచనా వేస్తున్నా యి. అదే నిజమైతే కర్ణాటకలో బిజెపి అధికారానికి దూరం జరగాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ఒకవేళ ఏపార్టీకి మెజార్టీ రాని పక్షంలో జనతాదళ్ సెక్యులర్ గాలి జనార్దన్‌రెడ్డి పార్టీ కెపిజెపి లాంటి పార్టీల నుండి



గెలిచే శాసనసభ్యులు స్వతం త్రులు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. కర్ణాటక ఎన్నికలలో బిఆర్ఎస్ పోషించబోయే పాత్రపై కూడా రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. దక్షిణాది కర్ణాటక తరువాత భారతీయ జనతాపార్టీ బలంగా ఉండటమే కాదు నాలుగు లోక్‌సభ స్థానాలను కలిగి ఉన్న రాష్ట్రం తెలంగాణనే.రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో పెద్దగా శాసనసభ స్థానాలు గెలవని భారతీయ జనతాపార్టీ 2019 లోక్ సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవటమే కాదు తన ఓటు బ్యాంకుని 19 శాతానికి పెంచుకోవడంతో తెలంగాణలో కూడా బలపడటానికి భారతీయ జనతాపార్టీకి అవకాశం దక్కినట్లు అయింది. దుబ్బాక హుజురా బాద్ శాసన సభ ఉప ఎన్నికలలో గెలుపు మునుగోడు ఉప ఎన్నికలో అధికార బి.ఆర్.ఎస్ పార్టీకి గట్టిపోటీ ఇవ్వడం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నాలుగు కార్పొరేట్ డివిజన్‌ల నుండి 48 కార్పొరేట్ డివిజన్లకు తన బలాన్ని పెంచుకోవడంతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు 25 శాతం నుండి 30 శాతానికి పెరిగినట్టుగా ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్న నేపథ్యం లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి బలమైన రాజకీయ వ్యూహాలను రూపొందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో గెలవడం ద్వారా జాతీయ రాజకీ యాలలో కీలకమైన పాత్ర పోషించాలని భావిస్తున్న బిఆర్ఎస్‌ని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీని ఏకకాలంలో దెబ్బకొట్టడమే కాదు. దక్షిణాది రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ బలపడటానికి తెలంగాణ రాష్ట్రంలో సాధించే విజయం ఉత్ప్రేరకమవుతుందని బిజెపి భావి స్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నిక లలో గెలుపు కోసం ఇప్పటికే మిషన్ 90లాంటి ప్రోగ్రాంని రూపొందించడమే కాదు కర్ణాటక ఎన్నికల తరువాత గెలుపే లక్ష్యంగా బిజెపి రాజకీయ వ్యూహకర్తలు తెలంగాణ రాష్ట్రంలోనే మకాం వేయబోతున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. అంటే తెలంగాణలో గెలుపుని బిజెపి ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందో అర్థమవుతుంది.కానీ బిజెపి నమ్మకం పెట్టుకున్న జాతీయవాద హిందుత్వా అజెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎంతప్రభావం చూపుతుంది? రాష్ట్ర సాధన ఉద్యమానికి నాయకత్వం వహించిన, బలైన అధికార బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో బిజెపి ఏ మేరకు విజయం సాధిస్తుందో రాబోయే శాసనసభ ఎన్నికలే తేల్చబోతున్నాయి. ఒకవేళ బిజెపి తెలంగాణ రాష్ట్రంలో విజయం సాధించగలిగితే దక్షిణాదిలో ఆ పార్టీ వేగంగా విస్తరించడానికి అవకాశం ఏర్పడతుంది. బిఆర్ఎస్‌ని, కెసిఆర్‌ని తెలంగాణ రాష్ట్రంలోనే కట్టడి చేసి తెలంగాణలో గెలిచి అధికారంలోకి రావడం లేదా బెంగాల్ తరహాలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి వీలైనంత ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలవాలనే ద్విముఖ వ్యూహంతో తెలంగాణరాష్ట్రంలో బిజెపి అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తుంది. దక్షిణాదిలో ఉన్న 129 లోక్‌సభ స్థానాలలో 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి కర్ణాటక రాష్ట్రం నుండి 25, తెలం గాణ రాష్ట్రం నుండి నాలుగు లోక్‌సభ స్థానాలు మొత్తం20లోక్‌సభ స్థానాలు మాత్రమే గెలువగలిగింది. కాబట్టి దక్షిణాదిలో రాబోయే 2024లోక్‌సభ ఎన్నికలలో మరిన్ని లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలంటే కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవాలని బిజెపి భావిస్తుంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీలు గెలిస్తే 2024 లోక్‌సభ ఎన్నికలపై ఆ గెలుపు ప్రభావం పడుతుంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలలో ఎలాగైనా గెలవాలని బిజెపి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. గుజరాత్‌లో ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ఉన్నా త్రిపుర, మేఘాలయలో రాజకీయంగా ప్రతికూల వాతావరణం ఉన్నా బిజెపి రాజకీయ వ్యూహకర్తల సోషల్ ఇంజినీరింగ్ పొలి టికల్ ఇంజినీరింగ్ పోల్‌మేనేజ్‌మెంట్‌తో ఆయా రాష్ట్రాలలో విజ యం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా బిజెపి రాజకీయ వ్యూహకర్తల వ్యూహాలు ఫలప్రదమై విజయాన్ని దక్కించుకుంటాయా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే కానీ రెండు రాష్ట్రాలలో బిజెపి విజయం సాధించడం నల్లేరుపై నడక మాత్రం కాదు అనే విషయం బిజెపి వ్యూహకర్తలకు కూడా తెలుసు. ●

## నేడు దుర్గాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం



మాడుగుల, మార్చి 11, ప్రభాతవార్త

మాడుగుల జిసిసి ఆవరణలో వేంచేసి ఉన్న గ్రామదేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఈనెల 12వ తేదీన నిర్వహించినట్టు ఆలయ కమిటీ శనివారం తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారికి భక్తులు పసుపు కుంకుమలు సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహక ప్రతినిధి నమశ్శివాయ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు కూడా నిర్వహిస్తున్నందున భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరుతున్నారు.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

### గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం





7లో

## ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్‌కు ఇండియా అండ!

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

పొరుగు దేశాలకు ఆర్థిక సంక్షోభాలకు ఎదురైతే ఇండియా వెంటనే వాటికి సాయపడుతుంది. శ్రీలంక విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు మన సోదర దేశం పాకిస్తాన్ మున్నెన్నడూ కనీవినీ ఎరగని తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గతంలో ఇరు దేశాల మధ్య నాలుగసార్లు ముద్ధాలు జరిగాయి. కాని పాకిస్తాన్ భారత్ 1947లో స్వాతంత్ర్యం వచ్చే వరకూ ఒకే దేశం ఒకే జాతి దేశ విభజన జరిగినా పాక్‌తో సత్సంబందాలనే భారత్ కోరుకుంటోంది అందుకోసం నిరంతరం ప్రయత్నిస్తోంది. కిందటేడాది జూలై ఆగస్టు నెలల్లో కురిసిన భారీ వర్షాలతో పాక్ ఆర్థిక సంక్షోభం మొదలైంది. 23 కోట్లకు పైగా జనాభా ఉన్న ఈ దేశంలో మామూలుగా ఈరెండు మాసాల్లో కురిసే సాధారణ వర్షపాతానికి 190 శాతం ఎక్కువ వానలు 2022లో పడ్డాయి. మామూలుగా భారీ వర్షాలు పడని బలూచీస్తాన్ సింద్ రాష్ట్రాల్లో అయితే 450 శాతం ఎక్కువ వానలు కురిశాయి. ఫలితంగా పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. సహజంగా పనిచేసే డ్రయినేజీ వ్యవస్థ దెబ్బతింది. సారవంతమైన సాగుభూములు జానావాసాలు వరదల్లో దెబ్బతిన్నాయి. ఈ భారీ వర్షాల వల్ల పాకిస్తాన్‌లోని మూడో వంతు భూభాగం నీటమునిగింది. వరద దెబ్బకు 15వేలకు పైగా జనం మరణించడమే లేదా గాయపడడమో జరిగింది. 80 లక్షలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. వర్షాలతో వచ్చిన వరదల వల్ల ఈ దేశానికి దాని జీడీపీలో రెండు శాతం నష్టం సంభవించింది. వ్యవసాయరంగం అత్యధికంగా నష్టపోయింది. ఇలా ఆరుమాసాలు క్రితం వచ్చిన వరదలుతో మొదలైన పాక్ ఆర్థిక సంక్షోభం ఇప్పుడు తీవ్రరూపం దాల్చింది. ఇండియా వరదల సమయం నుంచి ఇప్పటి వరకు తన సోదర దేశానికి తనవంతు సాయంఅందిస్తునే ఉంది. ఆటోమొబైల్ రంగం నుంచి అన్ని సెక్టర్లపై ఆర్థిక ఇబ్బందుల ప్రభావం. పాకిస్తాన్ ఓ పక్క రాజకీయ అస్థిరతతో మరోపక్క ఆర్థిక సంక్షోభంతో మరోపక్క ఆర్థిక సంక్షోభంతో అతలాకుతలమౌతుంది ఈ దేశంలో ద్రవ్యోల్బణం 40శాతం దాటింది కింటేడాది పాక్ రూపాయి 33శాతం విలువ కోల్పోయింది రుణాలు పొందడం గగనమైపోతోంది. విదేశి మారకద్రవ్య నిల్వలు బాగా అడుగంటాయి ఈ నేపథ్యంలో దిగుమతులపై ఆధారిపడే పాక్ ఆటోమొబైల్ పరిశ్రమ కుదేలైంది. టోయోటా, హోండా, పాక్ సుజుకి వంటి అగ్రశ్రేణి కంపెనీలు పాకిస్తాన్ లోని తమ ఉత్పత్తుల అసెంబ్లీ, తయారీ ప్లాంట్లను ఇటీవల మూసివేశాయి. కొన్ని కార్ల కంపెనీలు మార్చి నెలా ఖరు వరకూ మూసివేస్తున్నట్లు ప్రకటించాయి ద్రోవ్యోల్బణం ఆర్థిక ఇబ్బందుల కారణంగా కార్ల నుంచి అనేక నిత్యావసర వస్తువులకు సైకం డిమాండ్ లేకుండా పోయింది. మరోపక్క 140 కోట్ల జనాబా ఉన్న భారతదేశం రాజ్యాంగబద్ధ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థతో అన్ని రంగాల్లో ఎన్నడూ లేనంత ఎక్కువ ప్రగతి సాధిస్తోంది. ఇండియాకు సైతం అప్పుడప్పుడూ మతవిద్వేషాలు, ప్రాంతీయభేదాలు వంటి సమస్యలున్నా పాక్ మాదిరిగా అంతర్గత కల్లోలాలతో సమమతమయ్యే దేశం కాదు రాజ్యాంగబద్ధ పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే భారతదేశానికి శ్రీరామరక్ష అని, 32ఏళ్ళుగా అమలవుతున్న ఆర్థిక సంస్కరణలతో పాటు జనసంక్షమ పథకాలు ఇండియాలో ప్రజల జీవనప్రమాణాలను బాగా పెంచేశాయి. సంపద సృష్టితో పేదరికం గణనీయంగా తగ్గుతోంది ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ప్రజా సంక్షేమ పథకాలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి. మత ప్రాతిపదికన రూపుదిద్దుకున్న పాకిస్తాన్ పైన వివరించిన తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడం భారతీయులెందరికో బాధ కలిగిస్తోంది. ప్రస్తుత ఆర్థిక కడగండ్లు చూసిన కొందరైతే-దేశ విభజన జరిగి ఉండకపోతే మొత్తం భారత ఉపఖండంప్రజలు మరెంత అభివృద్ధి సాధించేవారో! ని ఊహాలోకంలో తేలియాడుతూ అంచనాలు వేసుకుంటున్నారు. ఇండియా నేడు ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి తొలి ప్రాధాని నెహ్రూ కాలం నుంచి నేటి నరేంద్ర మోడీ హయాం వరకూ ఆర్థికరంగంలో వేసి పునాదులు, ఆయా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజాతంత్ర లిబరల్ విధానాలే కారణమని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. పాక్ ను ఇండియా ఎప్పుడూ కేవలం శత్రుదేశంగానే చూడకుండా ప్రకృతి విపత్తుల సమయంలో చిన్న తమ్ముడిని పెద్దన్న ఆదుకున్నట్లే ఆదుకుంటోంది ప్రస్తుత సంక్షోభం నుంచి పాకిస్తాన్ కోలుకుని ముందుకు సాగడానికి తనవంతు సాయం భారతదేశం అన్ని విధాల అందిస్తోంది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూపంలో ఉత్తరాంధ్ర ముంగిటికి వరాలు వస్తున్నాయి

### ఈ మహాదావకాశాన్ని మనం సద్వినియోగం చేసుకుందాం : టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

కష్టపడి చదువుకోవడం, ఒళ్లు వంచి పనిచేసే తత్వం నైపుణ్యం, మంచితనం, ఉత్తరాంధ్రకు దశాబ్దాల తరబడి సరయిన అవకాశాలు రాలేదు అని టీటీడీ చైర్మన్, విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి రూపంలో ఉత్తరాంధ్ర ముంగిటికి వరాలు వస్తున్నాయి. ఈ మహాదావకాశాన్ని మనం సద్వినియోగం చేసుకుందాం అని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. మొన్ననే విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో పాల్గొన్న ప్రముఖ కంపెనీలు లక్షల కోట్లు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టడానికి ఒప్పందాలు మిగతా 7లో

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకై ప్రచారం

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే ధ్యేయంగా 61వ వార్డులో సెంట్‌యాన్స్ విద్య సంస్థలు, జీవీఎంసీ హైస్కూల్ సిబ్బందితో ఆత్మీయ సమావేశం విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సమావేశం నిర్వహించారు. కొనతాల సుధా ఆధ్వర్యంలో 61వ వార్డులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల





వైఎస్సార్సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే ధ్యేయంగా మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు సుధాకర్‌కి వేసి గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో 63వ వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, (రాష్ట్ర ఐటి వింగ్) సచివాలయం కన్వీనర్ స్వప్న సోను, మధుబాబు, సుమలత లక్ష్మి, మంగ వరలక్ష్మీ, కర్రిబాలు, చట్టి నూకరాజు, బిఎ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు ఆడారి అప్పారావు, విజయ్‌రామకృష్ణ, నరేష్, సుబ్రహణ్యం, శ్రీను, పెద్దఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విపత్తుల ఎగ్జిబిషన్‌ను తిలకించిన విశాఖ మేయర్ గొలగాని

### - విశాఖలో తీర ప్రాంత భద్రతకు డ్రోన్లు - త్వరలో టాటా గ్రూప్ ద్వారా జీవీఎంసీకి ప్రత్యేక వాహనం

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

విపత్తులు సంభవించినప్పుడు వాటి నివారణ కొరకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ (ప్రదర్శన)ను తిలకించామని విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు శనివారం ఆమె ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన జాతీయ విపత్తుల నివారణ సదస్సు రెండో రోజు పాల్గొన్నారు. అక్కడ వివిధ రాష్ట్రాలు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించడంతో పాటు ప్రతినిధుల్ని విపత్తుల నివారణపై ఆమె క్షుణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ ముంబయి కేంద్రంగా టాటా గ్రూప్ ప్రతినిధి సారంగతో కలిసి విశాఖలోనూ పీపీపీ పద్దతిలో విపత్తుల నివారణలో ప్రభుత్వ అనుమతి తీసుకొని కలిసి పనిచేసేందుకు చర్యలు ప్రారంభిస్తామన్నారు. ధ్రువ ఈఏనీ కంపెనీ డ్రోన్లను ఉపయోగించి తీర ప్రాంత రక్షణకు సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటామని తీర ప్రాంత వెంబడి ప్రమాదం ఉన్నచోటల్లా ప్రజల్ని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. జాతీయ విపత్తుల నివారణ సంస్థ జీవీఎంసీ కలిసి ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను చేసేందుకు యోచిస్తున్నామన్నారు.





తొలిసారి విశాఖలోనే :

భారత్‌లో విశాఖలోనే తొలిసారి డ్రోన్లను ఉపయోగించి తీర ప్రాంత భద్రత కోసం చర్యలు చేపడతామని మేయర్ గొలగాని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న కోస్టల్ ప్రాంతమంతా డ్రోన్లను ఉపయోగించి పరిశీలన చేసి ప్రమాద స్థలాల్ని గుర్తించి తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చేస్తామన్నారు. ఈ సందర్భంగా టాటా గ్రూప్ సంస్థ జీవీఎంసీకి ఆధునిక అంబులెన్స్‌ను సమకూర్చనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి గజేం ద్ర సింగ్ షెకావత్ మినిస్ట్రీ ఆఫ్ పవర్ సెక్రటరీ ఆలోక్, ఎండీఎంఏఆర్ఆర్ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ ఇండియా బస్సుల్లో మహిళా ఉద్యోగులకు భద్రత

### -వసతులు మరింత మెరుగునకు పటిష్టమైన చర్యలు -ఆకస్మిక ప్రయాణంతో మహిళా ఉద్యోగుల్లో ఆనందం



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

బ్రాండిక్స్ మహిళా ఉద్యోగానులతో పాటు ఆకస్మాత్తుగా బస్సులో శుక్రవారం రాత్రి ప్రయాణించి సౌకర్యాలను పర్యవేక్షించడం, బస్సులను తనిఖీ చేయడం జరిగింది, వారితో మాట్లాడి ప్రస్తుతం బస్సుల్లో వున్న వసతుల గురించి వాటిని ఇంకా మెరుగు పరిచేందుకు గాను వారి నుంచి సూచనలను తెలుసుకున్నాము. అదేవిధంగా బస్సులు నడిపే డ్రైవర్లను అడిగి వారి సమస్యలు రాత్రి వేళల్లో తలెత్తే చిన్న చిన్న ఇబ్బందుల గురించి ఆరా తీసి తెలుసుకోవడం జరిగింది. మహిళా ఉద్యోగుల భద్రతకు నిరంతరాయంగా చర్యలు చేపట్టడం. మా బ్రాండిక్స సంస్థ ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము వారి విధులు నిర్వర్తన నుంచి రాత్రి పూట బస్సుల్లో ప్రయాణించి ఇళ్ళకు చేరే వరకూ వసతులు సౌకర్యాల కల్పనతో పాటు వారి భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి చర్యలు చేపడుతున్నాము. ఇలా క్రమం తప్పకుండా మహిళా ఉద్యోగులతో ప్రయాణించడం ద్వారా చిన్న చిన్న సమస్యలు ఏమైనా వుంటే వెంటనే వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఇంకా వసతులను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుంది. ఈ ఆకస్మిక ప్రయాణంలో మహిళా ఉద్యోగులు ఆశ్చర్యం ఆనందం కలగలిసిన భావోద్వేగంతో తమ విషయాలను నాతో పంచుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని బ్రాండిక్స్ అధినేత దొరైస్వామి తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుటకు అవసరమైన గుర్తింపు కార్డులు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి 11, ప్రభాతవార్త

ఈనెల 13న జరగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్ళే ఓటరు తప్పనిసరిగా తమ తమ ఎపిక్ కార్డును తీసుకువెళ్లాలని సూచించారు. ఎపిక్ కార్డు లేని ఓటరు ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకువెళ్లి ఎన్నికల సిబ్బందికి చూపించి తమ ఓటును పొందవచ్చన్నారు.

### ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డులు

1. ఆధార్‌కార్డు, 2. డ్రైవింగ్ లైసెన్స్, 3. పాన్‌కార్డు, 4. ఇండియన్ పాస్ పోర్టు, 5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ అండర్ టేకింగ్ కంపెనీలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రైవేటు మిగతా7లో

## అత్తను హత్య చేసిన అల్లుడు

### పోలీసుల అదుపులో నిందితుడు

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త

తన కుతూరు ఆరోగ్యం బాగోలేదని తెలుసుకొని అల్లుడు ఇంటికి వచ్చినఅత్తను.. అల్లుడు మద్యం మత్తులో ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసిన సంఘటన శనివారం ఆరిలోవ పోలీసుల స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆరిలోవ సీఐ సోమశేఖర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమంతవాకవిజయదుర్గాకాలనీ కొండవాల ప్రాంతంలో బాణాల రాము అలియాస్ (కరెంట్ రాము)భార్య లక్ష్మి, ఆరెళ్ళ కుమారుడుతో కలిసి ఉంటున్నారు. కొన్ని రోజుల క్రితం లక్ష్మి గుండెకుశస్త్ర చికిత్స జరిగడంతో కూతురికి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న తల్లి గునానారాయణమ్మ (65) యలమంచిలి జల్లుమూరు మండల శ్రీకాకుళం జిలానుండి కొద్ది రోజులు క్రితం అల్లుడు ఇంటి వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న తనకూతురికి రోజు భోజన సదుపాయం అందిస్తూ , ఇంటి పనులు చేస్తూ సాయం చేసేది. అయితే అల్లుడు రాము మాత్రం రోజు మద్యం సేవించి ఇంటి వచ్చి నానా గొడవ చేస్తూ అత్తతోతగదాకు పాల్పడేవాడు. ఈ క్రమంలో శనివారం ఉదయాన్నే మద్యం సేవించిన రాము ఇంటి వచ్చి అత్తకు డబ్బులు అడిగాడు. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో రాము కోపంతో ఇనుప రాడ్డు తీసుకొని నారాయణమ్మ తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమె కుప్పకూలి పోయి అక్కడికక్కడే మృతిచెందింది. మృతిచెందిన అత్తను చూసి రాము వెంటనే కొండపైకి పారిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. హంతకుడు రాము కొండపైకి పారిపోయిన విషయం తెలుసుకొని కాన్సిస్టేబుల్ కె.సురేష్







చాకచాక్యంగా అతన్ని పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఏసీపీ మూర్తితో పాటు సీఐ సోమశేఖర్, క్లూజ్ టీం ఘటన స్థలానికి చేరుకొని హత్య ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కె.జి.హెచ్‌కు తరలించారు. హంతకుడు రామును అదుపులో తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఈ కేసు సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువతి

### సకాలంలో చేరుకొని రక్షించిన పోలీసులు



(విశాఖ క్రైం, ప్రభాతవార్త)

ఏం జరిగిందో తెలియదు గానీ ఓ యువతి తనువు చాలించాలనుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అయితే సకాలంలో అక్కడకు పోలీసులు చేరుకొని యువతి ప్రయత్నాన్ని భగ్నం చేసి ఆమెను రక్షించారు. పోలీసుల సమాచారం మేరుకు శుక్రవారం రాత్రి 11.45 గంటలకు మనోరమా ధియేటర్ వెనుక వీధి ప్రగతి అపార్ట్‌మెంట్‌కు చెందిన జే.నిరుషా మహిళా సిటీ పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 112కి కాల్ చేసి మిగతా7లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



విశాఖ క్రైం – ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా జరిగేలా, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు వివరాలను తెలిపేందుకు శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మల్లి కార్జున్‌తో పాటు పాల్గొన్న సమావేశంలో సీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ నగరంలోని 43 లొకేషన్లలో 112 పోలింగు కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, 43 పోలింగు కేంద్రాల వద్ద ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని, బందోబస్తు ఏర్పాట్లను నిరంతరం మిగతా7లో

**43 లోకేషన్లలో 112 పోలింగు కేంద్రాల్లో భద్రతా చర్యలు**

**నిరంతరం ముగ్గురు డీసీపీల పర్యవేక్షణ**

**1200 మంది సిబ్బంది,**

**2 ఏపీఎస్పీ ప్లటూన్లతో బందోబస్తు**

**పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 144 సెక్షన్ 30 అమలు**

**చట్టంను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**: విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్**

## 75వ వార్డులో వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతానగరం లైఫ్ ఏ స్కూల్, నెల్లిముక్కు యూపీహెచ్‌సీలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని సిబ్బందితో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్ది సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే సుధాకర్ గెలివాలని అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, శ్రీనివాస్‌రెడ్డి, రాజన్ వెంకటరావు, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి రాము, జెర్రిపోతుల గోవింద్, వానపల్లి ప్రసాద్, పదివేల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## భెల్ కర్మాగారం వద్ద వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 69వ వార్డు భెల్ గేటు వద్ద వార్డు ఇంచార్జి బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. వైసీపీ బలపరిచిన అభ్యర్ది సీతంరాజు సుధాకర్‌కి మొదటి ఓటు ప్రధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, వై.మస్తానప్ప, ఉరుకూటి బాబురావు, టీఎల్ నర్సింగరావు, ఆనంద్, రజక కార్పొరేషన్ డైరక్టర్ యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డులో వైసీపీ విస్తృత ప్రచారం



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 58వ వార్డు రాంనగర్, గుల్లలపాలెం, కుంచమ్మకాలనీ, బాలాజీ నగర్ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్ది సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఆ వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల కృష్ణ, నాయకులు కన్నబాబు, చిప్పల సంతోష్, రామారావు, కోటకృష్ణ, సత్యనారాయణ, సత్యవతి, కనకమహాలక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.

## వడ్లపూడిలో వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి కణితి గాంధీ బొమ్మ మెయిన్‌రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రుల ఇంటింటికి స్దానిక వైసీపీ నాయకులు వెళ్లి ప్రచారం చేశారు. వైసీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ప్రగడ శంకర్‌రావు, కెవీ నారాయణ, బుల్లెట్ రమణ, దాకా సత్తిబాబు, బద్ద తాత, ప్రగడ నారాయణరావు, ఎస్. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన బీజెపి నాయకులు



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం నడుపూరు హైస్కూల్, దుర్గవానిపాలెం ప్రాధమిక పాఠశాల, బాలచెరువు ప్రాధమిక పాఠశాల, గాజువాక హైస్కూల్, కణితి హైస్కూల్, అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో గల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లను బీజెపి జిల్లా కోడూరు ఇంచార్జి కోడూరు లక్ష్మీనారాయణ, గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఎన్నికల ఇంచార్జి దీనంకొండ కృష్ణంరాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో గల పట్టభద్రులందరూ తమ విలువైన ఓటును వినియోగించుకోవాలని అన్నారు. చివరిరోజు ప్రచారంలో భాగంగా పలువురు ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు పీవీఎన్ మాదవ్‌కి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గూటూరు శంకర్‌రావు, సోంబాబు, కిలాని ముసలయ్య, కె.అప్పలరాజు, ములకపల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి11, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్ది సీతంరాజు సుధాకర్‌కి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 87వ వార్డు వైసీపీ అధ్యక్షుడు బొడ్డ గోవింద్ కోరారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, చిత్రాడ రాజు, ఆడారి శ్రీను, డి.రామిరెడ్డి, ఎల్ఐసీ నాయుడు, గెద్దాడ నాగరాజు, బి.ధనుంజయ్, సారల్న ఈశ్వరరావు, డి.రామిరెడ్డి, శివారెడ్డి, చంటి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన గాజువాక బిజెపి నాయకులు కరణంరెడ్డి నర్సిగంరావు, గూటూరు శంకర్‌రావు, బాలరాజేశ్వరరావు, నల్లా పవన్ తదితరులు. (గాజువాక, ప్రభాతవార్త)

## ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ద్వారబంధం ఏర్పాటు



గాజువాక, మార్చి11, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో శ్రీకుంచమాంభ, శ్రీ దుర్గమాంభ, శ్రీముత్యమాంభ అమ్మవారి ఆలయాలను నూతనంగా నిర్మిస్తున్నారు. ఈమేరకు శనివారం శ్రీ ముత్యమాంభ అమ్మవారి ఆలయానికి ద్వారబంధం ఏర్పాటు చేశారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు ఈ ద్వారబంధం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే కాపు తుంగ్లాం, తుంగ్లాం గ్రామనికి చెందిన 30మంది దంపతులు ఈ పూజల్లో పాల్గొని ద్వారబంధం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొల్లి అప్పలరెడ్డి, వాకాడ రామిరెడ్డి, నావాన సింహాచలం, కొల్లి కుంచారావు, మద్ది విజయ్‌భాస్కర్‌రెడ్డి, దండు అప్పారావు, దూడ పాపారావు, పెట్లి అర్జున, సలాది అచ్చిబాబు, మజ్జి రాజు, కాకి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి

**- గంజాయి నిందితుల కదలికపై నిఘా ఉంచాలి - గంజాయి అక్రమ రవాణా, సాగు నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేయాలి : అల్లూరి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్**



పాడేరు, మార్చి 11,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచే మైదాన ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమంగా రవాణా జరుగుతుందని గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని అల్లూరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఎస్.సతీష్‌కుమార్ ఆదేశించారు. శనివారం పాడేరు అల్లూరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న ఎఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నెలవారీ (క్రైమ్)సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి జిల్లా నుంచే గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని అలాగే గంజాయి సాగు కూడా జరుగుతందని సమాచారం ఉందని దీనిపై ప్రత్యేక నిఘా పెట్టి అక్రమ రవాణాతో పాటు గంజాయి సాగు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. గంజాయి రవాణా జరిగే ఆయా పోలీస్ స్టేషన్లు పరిధిలో ప్రత్యేక నిఘా పెట్టి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా గంజాయి అక్రమ రవాణాలో గతంలో అరెస్టు అయి బయటకు వచ్చిన నిందితుల కదలికలపై కూడా సిఐ,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా మూలాలను కనుగొని అక్రమ గంజాయి రవాణా నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. అల్లూరి జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపే వ్యక్తులకు అప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సూచలనలు చేయాలని అలాగే ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్సులు ఉండేలా చూడాలని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపై వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్ఐలకు ఎస్పీ ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక పోలీస్ నిఘా ఉంచుతూ దొంగతనాలు జరగకుండా నిరోదించి ప్రజలకు పోలీస్ శాఖ రక్షణగా ఉంటుందని నమ్మకం కలిగేలా చర్యలు ఉండాలని ఎస్పీ అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న కేసుల పురోగతిపై కూడా ఎస్పీ చర్చించారు.ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురుని ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో పాడేరు ఎఎస్పీ(అడ్మినిస్ట్రేషన్) తుహిన్ సిన్హా, రంపచోడవరం ఎఎస్పీ అదిరాజ్, చింతపల్లి ఎఎస్పీ కిశోర్,పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్, అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న 15 మంది సిఐలు, పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్, ఇతర స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా పారిశ్రామిక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన గణపతిరావు

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గణపతిరావు**



పాడేరు, మార్చి 11,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలను పరిశ్రమల శాఖ జనరల్‌మేనేజర్ సిహెచ్.గణపతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి,పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్‌లను జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణపతి మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ విశాఖలో ఇటీవల నిర్వహించిన పరిశ్రమల పెట్టుబడులు సదస్సు విజయవంతంగా నిర్వహించనందుకు గణపతిరావును జిల్లా కలెక్టర్ అభినందించారు.ముంచంగిపుట్టు మండలానికి చెందిన గిరిజన యువకుడు కావడంతో అల్లూరి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సిహెచ్ గణపతిరావును కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు.జిల్లా కలెక్టర్ సూచనలు మరకు పారిశ్రామిక అభివృద్ధికి అవగాహన సదస్సులు,శిక్షణా తరగతులు,ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సలహాలు,సూచనలు ఇస్తూ అల్లూరి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయనున్నామని జిల్లా పారిశ్రామిక అధికారి సిహెచ్ గణపతిరావు పేర్కొన్నారు.

## టీడీపీ అభ్యర్ది వేపాడ చిరంజీవిరావుకు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించండి: తోట రత్నం



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్ది వేపాడ చిరంజీవిరావుకి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు తోటరత్నం అభ్యర్దించారు. శనివారం ప్రచారంలో చివరి రోజు కావడంతో 63వ వార్డులో ప్రతీ పట్టభద్రుని ఇంటికి వెళ్లి చిరంజీవిరావుకు ఓటు వేయాలని కోరారు. రావడ రాజ్యానికి చరమగీతం పాడి రామరాజ్యానికి స్వాగతం పలుకాదమని మార్పు ఎమ్మెల్సీ ఎన్నికల నుండే రావాలని అన్నారు. కార్యక్రమంలో ఆమెతో పాటూ పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతు ఇవ్వండి



గాజువాక, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహమ్మద్ హనీఫ్‌తో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, వైఎస్ఆర్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప శనివారం



సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ అధికారులను, సిబ్బందిని వైసీపీ అభ్యర్ది సీతంరాజు సుధాకర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ వైసీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గొందేశి వెంకటరమణారెడ్డి, వరసాల శ్రీనివాసరావు, ఎస్ఏ నాయుడు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో సారా బట్టీపై దాడి

**: 10 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్**

**- 50 లీటర్ల బెల్లం ఊట, సామాగ్రి స్వాధీనం**

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామశివారున నర్సీపట్నం వైపు వెళ్ళే రోడ్డు పక్క రిజర్వు అటవీప్రాంతంలో శనివారం సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. కొండపల్లి గ్రామనికి చెంది బట్టీ నిర్వాహకుడు బీరబోయిన రాజానరేంద్రను పట్టుకుని అరెస్టుచేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. 50 లీటర్లు బెల్లం ఊట, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ రమణ, సిబ్బంది విధులను నిర్వహించారు.

## ఎ.కొత్తవీధిలో సరస్వతి విగ్రహానికి పూజలు : అన్నదానం



రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల కొత్తవీధి గ్రామంలో ఏడు సంవత్సరాలు క్రితం సరస్వతి విగ్రహానికి మార్చి 11 తేదీన గ్రామస్థులు ఐక్యంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. శనివారం ఏడో వార్షికోత్సవం సందర్భంగా సరస్వతి విగ్రహానికి గ్రామస్థులు పూజలు చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో దొడ్డంరెడ్డి శ్రీరాములు, దొడ్డంరెడ్డి చిన్నతల్లి, శాంత, బోనెం సత్యనారాయణ, బెన్నమ్మ, చల్లా పండు, చంటమ్మ, చల్లా సీతాదేవి, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు 13వ వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

**మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ**

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివారం 10 గంటలకు 13వ వైయస్ఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## పదిలో రాణించాలి

**- జిల్లాకలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలో పలు ఉన్నత పాఠశాలల పది విద్యార్థులు పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ - నక్కపల్లి హైస్కూల్ తల్లిదండ్రులను ఉద్దేశించి సూచనలు అందించిన ఎంఈవో డివిడిప్రసాద్ - పది ఫలితాలపైనే ప్రత్యేక దృష్టి - ప్రతిభ గల విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికతో అదనపు తరగతులు**



నక్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్, విద్యాశాఖాధికారి వారి ఆదేశాలమేరకు శనివారం స్ధానిక హైస్కూల్లో పది విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాశాఖాధికారి డివిడిప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని తల్లిదండ్రులకు పలుసూచనలు అందించారు. కార్పోరేట్ పాఠశాలలకంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన ఫలితాలు సాధించాలనే తపనతో ఉపాధ్యాయులు ప్రత్యేకప్రణాళికలను అమలుచేసి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేస్తున్నారని ప్రతివిద్యార్థినీ ఇంటివద్ద పర్యవేక్షణ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మెరిట్‌విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దడమే కాకుండా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకప్రణాళికతో ఫలితాలు సాధించేలా కృషిచేస్తున్నామన్నారు. పదిమందిని ఒక ఉపాధ్యాయుడు దత్తతతీసుకుని వారిపై ప్రత్యేకశ్రద్ధ కనపరుస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల పేరెంట్సు కమిటీచైర్మన్ కర్రిపద్మ మాట్లాడుతూ పదిపరీక్షలు ముగిసేవరకూ ఇళ్ళవద్ద టీవీలకు కనెక్షన్‌లు తొలగించాలని సెల్‌ఫోన్‌లను దూరంగా ఉంచాలని సాత్వికమైన ఆహారం తీసుకునేలా చూడాలన్నారు. పరీక్షలు పూర్తయ్యేవరకూ నిరంతరం ఉపాధ్యాయులతో తమపిల్లల ప్రవర్తన చదువు పట్ల ఉపాధ్యాయులతో టచ్‌లో ఉండాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల కమిటీవైస్‌చైర్మన్ లోవ కన్నబాబు, ఉపాధ్యాయులు ఎన్‌వివిఎస్ ఆచార్యులు, టివిరమణ, ఎన్‌అప్పారావు, సత్యవతి, బాబూజీ తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## బీజేపీ అభ్యర్ధి విజయం నల్లేరు మీద నడకే

**ప్రతి ఒక్కరినోట మాధవ్ అనేమాటే వినిపిస్తుంది**

**బీజేపీ నాయకులు తోట నగేష్**



పాయకరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ మద్దతుతో పోటీచేస్తున్న మాధవ్ విజయం నల్లేరుమీద నడకని బీజేపీ రాష్ట్రనాయకులు తోటనగేష్, నియోజకవర్గబీజేపీ ఇంచార్జి నాగమల్లేశ్వరి అన్నారు. శనివారం స్ధానిక పార్టీకార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా బీజేపీ ఉత్తరాంధ్రా అభివృద్ధికి చేసిన సేవలు మర్చిపోలేనివని ఆయన సేవలు గుర్తించి పట్టభద్రులు అధికసంఖ్యలో మాధవ్‌కు ఓటువేసేందుకు ఆసక్తిచూపుతున్నారన్నారు. శాసనమండలి సమావేశాలకు ఒక్కరోజుకూడా మానకుండా సమావేశాలు జరిగిన అన్నిరోజులు వెళ్ళి శాసనమండలిలో రికార్డు సృష్టించిన వ్యక్తి ఎమ్మెల్సీ మాధవ్ అని అన్నారు. మాధవ్‌కు తమ తొలిప్రాధాన్యత ఓటువేయాలని అలాకుదరని కొంతమంది ఎవరైనా ఉంటే రెండోప్రాధాన్యత ఓటు మాధవ్‌కు వేయాలని పిలుపుఇచ్చారు. ప్రధానమంత్రి మోడీ ఆలోచనా విధానాలు ప్రజల్లోనికి తీసుకువెళ్ళాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. గత ఆరేళ్ళలో జరిగిన అభివృద్ధి రిబోయే ఆరేళ్ళలో జరగాలంటే మాధవ్‌ను ఖచ్చితంగా గెలిపించాల్సిందేనని పిలుపుఇచ్చారు. నియోజకవర్గంలో గత 15 రోజులుగా మాధవ్‌కు మద్దతుగా విస్తృతప్రచారం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెంకేశ్రీను, ఇంజరపుసూరిబాబు, అరట్లకోట వెంకటరమణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి ఆలయంలో పందిరిరాట వేసిన భక్తులు



పాయకరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక మంగవరం రోడ్‌లో గల ప్రసిద్దిచెందిన సీతారామస్వామి ఆలయంలో శనివారం భక్తులు పందిరి రాటవేసారు. సాంప్రదాయబద్దంగా మహిళలు పందిరిరాటకు పసుపు కుంకుమ రాసి మామిడితోరణాలు కట్టి శుభమహూర్తానికి పందిరాటవేసారు. ఈనెల 30వ తేదీన శ్రీరామ నవమి సంధర్భంగా ప్రతిఏటా ఉగాదిపండుగకు ముందు పందిరిరాటవేసి ఉగాది పండుగసమయానికి పందిరివేయడం ఇక్కడ ఆనవాయితీ. ఉగాదిపండుగరోజు మంగవరం రోడ్‌లో చిలకలతీర్ధం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ తీర్థానికి వచ్చిన వేలాదిమంది భక్తులు పెద్దఎత్తున రామాలయానికి వచ్చి దేవుణ్ణి దర్శించుకుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని భక్తుల సౌకర్యార్థం ముందుగా పందిరి వేస్తుంటారు. ఈనెల 30వ తేదీన శ్రీరామనవమి సంధర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా చేసేందుకు వానరసేనకమిటీసభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వానరసేన కమిటీసభ్యులు కొసిరెడ్డి నాగసూరిదంపతులు, జగతాశ్రీను, మామిడి వెంకటేశ్వరరావు, కొసిరెడ్డినరసింహమూర్తి, ఇంటిఈశ్వరరావు, కనకరాజు, ఆలయ అర్చకులు సింగనాచార్యులు, మహిళాభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు తొలగించండి



పాయకరావుపేట, మార్చి 11 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాయకరావుపేట మండలంలో 145 దొంగ ఓట్లు నమోదయ్యాయని వాటిని తక్షణమే పరిశీలించి ఓటర్ జాబితా నుండి తొలగించాలని టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం నాయకులు తహసిల్దార్ జయప్రకాష్‌కు వినతిపత్రం అందచేసారు. మండలంలోని కేశవరం గ్రామంలో 132, రాజవరం గ్రామంలో 13 దొంగఓట్లు నమోదు అయ్యాయని తక్షణమే తహశీల్దార్ వీటిని పరిశీలించి ఈ ఓట్లను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జూరెడ్డిప్రసాద్, చింతకాయల రాంబాబు, వేములపూడిఅప్పారావు, బొందుకాశీవిశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలకు తల్లిదండ్రులు సహాకారం కావాలి : హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి



రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థినులు పదోతరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు పొంది ఉన్నత లక్ష్యాలకు చేరడానికి తల్లిదండ్రులు సహాకారం అవసరమని ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో శనివారం హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి అద్యక్షతన తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలను సిద్ధమవుతున్న విద్యార్థినులను సెలవులకు తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. విద్యార్థినులను చూడటానికి వచ్చే తల్లిదండ్రులు బయట నుండి తినుబండారాలు కాకుండా పళ్ళు తీసుకుని వస్తే ఆరోగ్య రీత్యా మంచిదన్నారు. లక్ష్మీబాయి మాట్లాడుతూ సమయపాలన, సకాలంలో విద్యాబోదన, పోషక విలువల గల ఆహారం, వ్యాయామం వంటి కార్యక్రమాలకు తమ ఉపాద్యాయులు పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి, మహిళా ఉపాద్యాయులు శాంతిపాప, లక్ష్మీబాయి, స్రవంతి, గౌతమి, సత్యవతి, ఫ్లారెన్స్‌మణి, నళిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో 150 మందికి కంటి వైద్యసేవలు



రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామ యంపిపి స్కూల్ ఆవరణలో సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు సహాకారంతో కాకినాడ అంజు కంటి ఆసుపత్రివారు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 150 మందికి డా.విమి, డా.తేజ కంటి పరీక్షలను చేసి వారిలో 40 మందికి సర్జరీ అవసరమని గుర్తించి తీసుకుని వెళ్ళారు. ఉచితంగా సర్జరీ చేయడం జరుగుతుందని వైద్యులు అన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించిన సర్పంచ్ రమణి, యంపిటిసి పెద్దిరాజులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వామి



వందనం, సూర్యనారాయణ, హారిక,ఝాన్సీ, చంద్ర, జయ, ఎన్.దుర్గా ప్రసాద్, డెక్కా శ్రీను, రబ్బిన్, వైసిపి మహిళా నేత చీడిపల్లి శాంతకుమారి, టిడిపి నేతలు జెట్టి మధు, మరిచర్ల శ్రీను, ముప్పన మోహన్, ముప్పన సావిత్రి పాల్గొన్నారు.

## 'ఆశ్రమ' విద్యార్థుల మృతికి ఐటిడిఏ పిఓదే బాధ్యత

### మండల సిపిఎం, సిపిఐ నేతల ఆరోపణ

కొయ్యూరు, మార్చి11, ప్రభాతవార్త



ఏజన్సీలో క్రమంతప్పకుండా సాగుతున్న ఆశ్రమపాఠశాలల్లోని విద్యార్థుల మృతికి పాడేరు ఐటిడిఏపిఓ గోపాలకృష్ణరోణంకి నైతికబాధ్యతవహించాలని మండల సిపిఐ, సిపిఎం నేతలు ఒక్క ప్రకటనలో ఆరోపించారు. తాజాగా కొమ్మిక ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మాతె సువర్ణతో పాటు ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఆశ్రమపాఠశాలల్లో సుమారు పదిమంది విద్యార్థినిలు మృతి చెందారని దీనికి ఐటిడిఏపిఓ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పలుమార్లు విన్నవిస్తున్నా చెవిటోడుముందు శంఖం ఊదినట్లు ఉందని, పిఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పిఓ గోపాలకృష్ణ గిరిజన వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నారని, గిరిజనులన్నా, గిరిజన పిల్లలన్నా ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వెంటనే హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశ్రమాల్లో గతంలో మరణాలు తక్కువగా ఉండేవని, నేడు బాగా పెరిగిపోయిందని తాత్కాలిక హెల్త్‌అసిస్టెంట్లను కాకుండా పర్మినెంట్ వైద్యసిబ్బందిని నియమించాలని మండల సిపిఐ కార్యదర్శి ఐరువాడమేదము, రావణాపల్లి ఎంపిటిసి ఐరువాడసత్యవాణి, సిపిఐజిల్లానేత దర్శిసతీష్, సిపిఎం కార్యవర్గ సభ్యులు అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఆగని ప్రభుత్వ హత్యలు

### జిల్లా స.హ.చట్ట కో కన్వీనర్ అర్జున్‌రెడ్డి ఆరోపణ

కొయ్యూరు, మార్చి 11, ప్రభాతవార్త




ఏజెన్సీలోని ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతున్న విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని జిల్లా సమాచార హక్కుచట్ట కోకన్వీనర్ అర్జున్‌రెడ్డి ఒకప్రకటనలో ఆరోపించారు. మండలంలోని కొమ్మిక ఆశ్రమ పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని మాతెసువర్ణ అకస్మాత్తుగా మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. వైసిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మరణాలు కొనసాగుతూనే ఉన్నాయని, ఇవన్నీ ప్రభుత్వహత్యలేనన్నారు. హెల్త్‌అసిస్టెంట్లను తొలగించడంతోనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల బాధ్యత తీసుకునేవారే కరువయ్యారన్నారు. పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌లదే బాధ్యతన్నారు. హెల్త్‌అసిస్టెంట్ల తొలగింపుతో ఇలాంటి జరుగుతున్నాయని, వారిని నియమించాలని ఐటిడిఏపిఓని కోరినా ఫలితం లేదన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

కొయ్యూరు, మార్చి 11, ప్రభాతవార్త




అల్లూరి యువ గిరిజన సేవాసంఘం మరియు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మదర్‌బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి గుప్తా వారిచే అమ్మహాస్పిటల్ నందు శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేషస్పందన కనబడింది. ఈ శిబిరానికి అమ్మ హాస్పటల్ డాక్టర్ జివిరాజు, ఉమానారాయణ ఆసుపత్రి డా.పి.మల్లిఖార్జునరావు, మర్రిపాలెం మహిళా డిగ్రీకళాశాల రిటైర్డ్ వైస్‌ప్రిన్సిపాల్ కుమార్‌బాబు, అల్లూరియువ గిరిజన సేవాసంఘ అధ్యక్షుడు టి.మల్లేసు, తెలుగు యువత కార్యదర్శి, ఐటిడిపి మండల ఇన్‌ఛార్జి కురుజుశ్రీనుబాబు, తిరుపతి మాస్టారు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సుమారు 35మంది ప్రముఖులు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. అన్నిదానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని, మనమిచ్చే చుక్కరక్తం నిండుప్రాణాన్ని కాపాడుతుందని అల్లూరి యువగిరిజనసేవాసంఘ అధ్యక్షులు టి.మల్లేసు, ఐటిడిపి ఇన్‌ఛార్జి కురుజు శ్రీనుబాబు అన్నారు. కార్యక్రమంలో సేవా సంఘప్రతినిధులు సన్యాసి రావు, నూకరాజు, లక్ష్మణ్, రామరాజు, కుమార్, చిట్టయ్య, దాశరధి, చెల్లయ్య, యువరాజు, దావీదు, సింహాచలం, ల్యాబ్‌చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఆలోచనతో ఓటు వేయాలి : అయ్యన్న

### టిడిపి అభ్యర్థి చిరంజీవిరావు గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలి



గొలుగొండ మార్చి 11, ప్రభాతవార్త

ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు ఆలోచనతో తమ ఓట్టు హక్కును వినియోగించుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఎఎల్ పురంలో టిడిపి బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మద్దత్తుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఎన్నికలు మేదావుల ఏన్నికలుగా అభివర్ణించారు. ఓటు వేసే ప్రతీ ఒక్కరు ఒక గుర్తింపును పోందిన వేదావి అని అయ్యన్న అన్నారు. మీ ఆలోచన రాబోవు ఎన్నికలకు దిక్చూచిగా నిలవాలని అన్నారు. ఏవరి ఓటువేస్తే రాష్ట్రం భవిష్యత్, విద్యావంతుల జీవనవిదానంతో మార్పు వస్తుందో అలోచన చేయాలన్నారు. ప్రతీఒక్కరు అయా పార్టీలు బలపర్చిన అభ్యర్డుల విదివిదానాలు వారి అలోచనలు మన్ననగా చేసుకోని ఓటు సరైన వ్యక్తి వేయాలన్నారు. విద్యావంతుడు మేదావి 14వేలకు మందికి పైగా విద్యావంతులను ఉద్యోగులుగా తీర్చి దిద్దన చిరంజీవిరావు అందరికి అదర్స మన్నారు. అలాగే విధ్యతోనే ఏంతోమంది భవిష్యత్‌కు బాటలు వేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో చిరంజీవిరావు గెలుపు భస్యత్‌కు మలుపుగా భావించి మద్దతుగా నిలవాలని కోరారు. అలోచనతో ఓటు వేయండి తాము వేసే ఓటు పోదేందకు ఏవ్వరు యెగ్యులో విద్యావంతులు మేదావులు పునరాలోచన చేసుకోవాలన్నారు. ఓటు వినియోగం అలాగే ఒకటో ప్రాదాన్యత ఓటుగా రెండవ నెంబర్‌లో ఉన్న చిరంజీవిరావు వేయాలన్నారు. నాయుకులు,కార్యకర్తలు కష్టించి పనిచేసి పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించారు. ప్రతి ఒక్కరికి రెండో ప్రాధాన్యత ఓటు ఉంటుదని బ్యాలెట్‌లో పదకుండో నెంబర్‌లో ఉన్న రమాప్రభకు వేయాని పార్టీ నిర్ణయించిదన్నారు.

### సీతంరాజు సుధాకర్‌కు ఎందుకు ఓటు వేయాలి.. అయ్యన్న

వైసిసి బలపరిచిన అభ్యర్థి సుధాకర్‌కు ఏందుకు ఓటు వేయాల్లో చెప్పాలని అయ్యన్న అన్నారు. విశాఖ ఉక్కును అమ్మేస్తుంటే ప్రశ్నించ లేనందుకా..అంధ్రా యూనివర్సిటీలో అక్రమాలు, గంజాయి, నిరోదులు దోరికినప్పుడు ప్రశ్నించని సుధాకర్, ఉత్తరాంధ్రాకు అన్యాయం జరగుతుంటే ప్రశ్నిచనందుకా..మంత్రులు ఎముఖం పెట్టకోని వైసిపికి ఓటువేయాలని అడుతున్నారని ప్రశ్నించారు. బిజెపి అభ్యర్థి మాధవ్ ఉమ్మడి అభ్యర్థిగా అరెళ్ళు క్రితం గలిపిస్తే ఇప్పటి ఒక్క సారైనా కేంద్రంలో ఉత్తరాంధ్ర సమస్యలపై మాట్లాడావా అన్నారు. మరలా ఈ ఎన్నికల్లో ఏముఖం పెట్టుకోని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాపై మాట్లాడావా రైల్వేజోన్ గురించి మాట్లాడావా.. మూడు జిల్లా ఉన్న సమస్యలపై ఇప్పటికి ఒక్కపారైనా కేంద్రాన్ని ప్రశ్నించావా అన్నారు. ఏవిషయంలో కూడా ఈ ప్రాంతానికి న్యాయం చేయని మాదవ్‌కు ఏలా ఓట్లు అడుగుతారని అయ్యన్న అన్నారు. ప్రభుత్వం మారితే గ్రామ వాలంటీర్లును తీసేస్తారు, సచివాలయ వ్యవస్దలను నిర్వీయం చేస్తారు అంటూ తప్పడు ప్రచారం చేస్తున్నారని అయ్యన్న అన్నారు. తాను చంద్రబాబు తరుపున మీకు మాట ఇస్తున్నాను మరింత విస్తృతంగా మీ సేవలు వినియోగించి సక్రమైన పనులకు వినియోగిస్తామని అన్నారు. అపోహలు వద్దని ప్రజలకు సేవ చేసేందుకు పాటు పడాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్, సీనియర్ నాయుకులు చిటికెల సాంబమూర్తి, కొత్తఏల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ,మాజీ ఎంపిటిసి చింతల నారాయణమూర్తినాయుడు, టిఎన్ఎఫ్ అనకాపల్లి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గోలకొండ శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు పరవాడ అప్పలనాయడు,గెడ్డం సత్యనారాయణ,గెడ్డం నానాజీ, గోర్లి సత్యనారాయణ, రవి,ధనాజీ, పట్టబద్రులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయుల కుటుంబాలను పరామర్శించిన గిరిజన సంఘ నేతలు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం దోనెలపాలెం గ్రామానికి చెంది బ్రెయిన్ స్టోక్‌తో మరణించిన ఉపాద్యాయులు బీరబోయిన సుబ్బారావు, రాజవొమ్మంగి గ్రామానికి చెంది అనారోగ్యంతో మరణించిన మరో ఉపాద్యాయుడు వజ్రపు చిన్నబ్బాయి కుటుంబాలను శనివారం గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, గిరిజన సంఘ నేతలు పరామర్శించారు. ఉపాద్యాయులు కుటుంబాలకు గిరిజన సంఘం అండగా ఉంటుందని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో లోతా రామారావు, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, గిరిజన సంఘ మండల నాయకులు బుడమ బాబూరావు, ఆదివాసీ నాయకులు వజ్రపు చిన్నబ్బాయి, సోముల కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

నక్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. గోవింద నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూపంలో ఉత్తరాంధ్ర ముంగిటికి వరాలు వస్తున్నాయి

5వ పేజీ తరువాయి

కుదుర్చుకున్నాయి. ఇందులో సింహ భాగం పరిశ్రమలు ఉత్తరాంధ్రలోనే ఏర్పాటు కానున్నాయి అని అన్నారు. దీనితో లక్షల మంది యువకులకు ఉద్యోగాలు దొరుకుతాయి. స్థానికులకే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని మన ముఖ్యమంత్రి ఏకంగా చట్టమే చేశారు. రాష్ట్రం ఆర్థికంగా పరుగులు పెడుతుందన్నారు. మాటిస్తే ఎంతో కష్టమయినా చేసి తీరే మన ముఖ్యమంత్రి విశాఖతో పాటు ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చడానికి కంకణం కట్టుకున్నారు. ఈ మహోద్యమంలో మనందరం భాగస్వాములం అవుదాం అని పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి రాష్ట్ర ముఖ్యమంత్రి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మూడో నంబర్ సీరియల్ పై మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అఖండ మెజారిటితో గెలిపించాల్సిందిగా కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

5వ పేజీ తరువాయి

ముగ్గురు డీసీపీలు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. బందోబస్తు నిమిత్తం ముగ్గురు డిసిపిలు, ఇద్దరు ఏడిసిపిలు 10 మంది ఏసిపిలు, 21 మంది సిఐలు 83 మంది ఎస్‌ఐలు 201 మంది ఎఎస్‌ఐ/హెచ్‌సిలు 405 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 142 మంది మహిళా కానిస్టేబుళ్లు 148 హోంగార్డులు 133 మంది ఆర్మడ్ రిజర్వు సిబ్బందితో సుమారు 1200 మందితో పాటుగా 2 ఎపిస్పీలుప్లటూన్లను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించేందుకు గాను 15 రూట్ మొబైల్స్, సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో 15 స్ట్రైకింగు ఫోర్సులను, ఏసిపి స్థాయి అధికారి పర్యవేక్షణలో 6 స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సులను, 20 మంది ఉండే 3 రిజర్వు ఫోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, 12 ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో ఓటింగ్ సమయంలో నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. 6 షోడో టీంలతో ఎల్లవేళలా నిఘా ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి స్టేడియం వద్ద ఏసీపీ స్థాయి అధికారితో 77 మంది సిబ్బంది, 2 ఏపిఎస్‌పి ప్లటూనర్లతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడమైందని పేర్కొన్నారు. పోలింగు కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సిఆర్పిసి, సెక్షన్ 30 పోలీసు చట్టం అమలులో ఉంటున్నందన్నారు. ఎవ్వరూ గుంపులుగా ఉండవద్దని, ప్రజలందరూ భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. పోలింగు కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎటువంటి టెంటులు వేయకుండా చూడాలని, రెవెన్యూ సిబ్బంది సహకారంతో లైన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో చట్టంను ఎవ్వరు ఉల్లంఘించినా చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుటకు అవసరమైన గుర్తింపు కార్డులు

5వ పేజీ తరువాయి

పారిశ్రామిక సంస్థలు వారి వారి సిబ్బందికి జారీ చేసిన సర్వీస్ గుర్తింపు కార్డు, 6.ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, 7. సంబంధిత పట్టభద్రుల నియోజక వర్గంకు చెందిన ఓటర్లను నియమించే విద్యా సంస్థల ద్వారా జారీ చేయబడ్డ సర్వీస్ ఐడెంటిటీ కార్డు, 8.విశ్వవిద్యాలయం జారీ చేసిన డిగ్రీలేదా డిప్లొమా ఒరిజినల్ సర్టిఫికేట్. 9.సంబంధిత అధికారి జారీ చేసిన ఒరిజినల్ శారీరక వైకల్యం సర్టిఫికేట్, 10.భారత ప్రభుత్వ సామాజిక, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రత్యేక వైకల్యం ఐడి (యుడిఐడి). ఓటరు ఎపిక్ కార్డు లేని వారు పై తెలిపిన 10 రకాల కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును చూపించాలని కలెక్టర్ కోరారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువతి

5వ పేజీ తరువాయి

తన కుమార్తె ఇంట్లో ఆత్మహత్య చేసుకుంటున్నానని బెదిరించినట్టు తెలిపింది. వెంటనే కంట్రోల్ రూమ్ సిబ్బంది రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు ఈ సమాచారం తెలియజేశారు. దీంతో తక్షణమే స్పందించిన నైట్ బీట్ సిబ్బంది టి.జాన్ జయరాజు, వి.శేఖర్, మొబైల్ ఇన్‌చార్జ్ ఎస్.ఐ కే.శ్రీనివాసరావులు అక్కడికి వెళ్లి చూడగా యువతి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. వెంటనే తలుపు పగలగొట్టి ఆమెను రక్షించి కౌన్సిలింగ్ చేసి నిరాశ్రయ హోంకు అప్పగించారు. సకాలంలో స్పందించి ఆత్మహత్యాయత్నం చేసిన యువతి ప్రాణాలు కాపాడిన సిబ్బందిని విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అభినందించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలని ర్యాలీ

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



అసమర్థ ప్రభుత్వ పాలనలో ఉద్యోగాలురాక, అవకాశాలు లేక విసిగి వేసారిన గ్రాడ్యుయేట్ యువత గర్జించింది...తమ భవిష్యత్‌కోసం ఫెడల్ ది చేంజ్ అంటూ గళమెత్తింది.. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని దేశంలో 19వ స్థానానికి ఎపిలో విద్యావ్యవస్థను దిగజార్చారు. యువత భవిష్యత్‌ను చిత్తుచేస్తూ డ్రగ్స్ కేరాఫ్‌గా రాష్ట్రాన్ని మార్చేసారు. 2,30,000 ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతిఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగ యువతను మోసం చేసారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసారంటూ రాష్ట్రవా ్యప్తంగా గ్రాడ్యుయేట్లు వైసిపి పాలనపై నిరసనగళాన్నివినిపిస్తున్నారు. ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపుతాం అంటూ నినదిస్తున్నారు.మేం మోసపోయిన నిరుద్యోగులం.. టిడిపి మాత్రమే నమ్మగలం అంటున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన అనకాపల్లి రింగ్‌రోడ్డు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం నుండి చిన నాలుగురోడ్ల కూడలి వరకు ఫెడల్ ది చేంజ్ ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వా ్యప్తంగా గ్రాడ్యుయేట్లలో మార్పు వచ్చిందన్నారు. పట్టభద్రులు ఇకపై కట్టుకథలు నమ్మరని..ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపిస్తారన్నారు. పట్టభద్రుల భవిత...తెలుగుదేశం బాధ్యత అని పేర్కొన్నారు. టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు 2వ క్రమసంఖ్యలో 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ యువత, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ మార్చి 11, ప్రభాతవార్త



గీత్ సంగీత్ సంగీత సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రం ధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీమేయర్ దాడి సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,కొణతాలరాజు, విఎం గోపాలరావు, చెన్నాతిరుమలరావు తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులుపలు చిత్రగీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థల గౌరవ అధ్యక్షుడు కొణతాలరాజు, మెలోడి క్రియేటర్స్ సిహెచ్‌వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి గ్లకోమా వారోత్సవాలు ప్రారంభం

### -జిల్లా అంతటా కంటి పరీక్షలు, ఉచిత శస్త్రచికిత్సలు

### -45 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలి : డాక్టర్ జి.వి.రమణకుమార్

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు డాక్టర్ జి.వి.రమణ కుమార్ తెలిపారు. జిల్లా అంధత్వ సంస్థ చైర్మన్ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గ్లకోమియా వ్యాధినివారణకేంద్రాలు, ఆసుపత్రుల్లో ప్రత్యే ్యక కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. 45 ఏళ్ళపైబడిన వారు రక్తఓటు,మధుమేహ వ్యాధి ఉన్నవారు, వయోవృద్ధులు తప్పనిసరిగా ప్రతి ఏడాది సంపూర్ణ కంటి పరీక్ష చేచింయుకోవాలన్నారు.దీనివలన శాశ్వత అంధత్వం రాకుండా నివారించే అవకాశంఉంటుందన్నారు. జిల్లాలో గల పారా మెడికల్ ఆపా_ల్మిక్ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కంటి ఆసుపత్రుల వారిచే కంటి పరీక్షల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తద్వారా జిల్లాలో అంధత్వ నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## ఏప్రిల్ 9న మానవ హక్కుల కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

### మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్

జగదాంబ మార్చి 11, ప్రభాతవార్త




నగరంలోని మానవహక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం హోటల్ మేఘాలయలో డిఫెండర్స్‌తో నిర్వహించారు. మానవ హక్కుల కౌన్సిల్‌సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 9వ తేదీన శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నామని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణలో పౌరుని పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తామన్నారు.రా ష్ట్రవ్యాప్తంగా ఆంధ్రా , తెలంగాణ రాష్ట్రాలలో మానవ హకు ్కల పరిరక్షణకు కృషిచేస్తున్న వారిని ఆహ్వానించి వారి సూచనలు సలహాలు స్వీకరిస్తామని గత 25 సంవత్సరాలుగా మానవ హక్కుల కౌన్సిల్ హక్కుల ఉల్లంఘనలతో భాధితులైన వారి హక్కుల పరిరక్షణకు బాలల హక్కులు, మహిళల హక్కులుపర్యావరణ హక్కులుపై అవగాహన కల్పింస్తున్నారు. తమ సంస్థ రాజకీయాలకు అతీతంఅ, హక్కుల పరరక్షణకు శ్రమిస్తున్న వారిని మాత్రమే ప్రోత్సహిస్తుం దన్నారు. ఏప్రిల్ 9న జరిగే సర్వసభ్య సమావేశానికి హైకోర్టున్యాయమూర్తును ఆహ్వానిస్తున్నామన్నారు. జూలై నెలలో 25 సంవత్సరాలు పూర్తయిన సందరభంగా జాతీయ మానవ హక్కుల కమిషన్,రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌లను సభ ్యలను తెలిపారు.ఆ సందర్భంగా రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటుతోపాటు రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్‌నజీర్‌కు మానవ హక్కుల పటిష్టతకు చేపట్టాల్సిన చర్యలపై నివేదిక అందచేస్తామన్నారు. ఈ సమావేశంలో విఎస్ఎన్ మూర్తి, ఎస్‌వి.రమణ, అబ్దుల్ సత్తార్,రావాడ నాయుడు, మాధవి గణపతి, నక్కన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాబిస్ వ్యాధిపై అవగాహన అవసరం

### కుక్కలతో జర జాగ్రత్త.. జివిఎంసి పాత్ర కీలకం

విశాఖపట్నం, ప్రభాతవార్త



వర్షాలు ఊపు తగ్గింది. కాని గ్రామసింహాలు జోరు పెరిగింది. దీనితో పలు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జివిఎంసి అధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని కోరుతున్నారు. దీనికి సంబంధించాన వివరాలిలా ఉన్నాయి. ర్యాబిస్ వ్యాధి గురించి ప్రభాతవార్త పాఠకులకు అందజేస్తున్నాం.

**కుక్క విశ్వాసనం చాలా గొప్పది:** మానవునికి కుక్క ఎంతో విశ్వాసమైన పెంపుడు జంతువు. తనకు ప్రేమతో వేసిన అహారానికి రెట్టింపు ప్రేమను, విశ్వాసాన్ని అది కుటుంబసభ్యులుపై చూపుతుంది. కొన్ని సమయాలలో తన ప్రాణాలను కూడా ఎదురొడ్డి కుటుంబయానికి, ఈతని కుటుంబసభ్యులకు ప్రాణదానం, ధననష్ట నివారణను చేస్తుంది. అయితే అటువంటి పెంపుడు జంతువు కూడా కొన్ని సమయాలలో తాను రోగాలబారిన పడడమేకాకుండా, కుటుంబ యజమానులకు, వారి బంధుమిత్రులకు ప్రాణాలమీదకు తెస్తుంది. అయితే దీనిలో ఎక్కువ భాగం కుటుంబ యజమానుల నిర్లక్ష్యం వలనే అని చెప్పవచ్చు. అదే ర్యాబిస్ వ్యాధికి పెంపుడు కుక్క గురైనపుడు ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

**ర్యాబిస్ అంటే ఏమిటి:** కుక్క కాటువలన కలిగే వ్యాధినే ర్యాబిస్ అంటారు. ఇది చాలా భయంకరమైన లిస్సా వైరస్ వలన వస్తుంది.దీనినే పిచ్చికుక్కవ్యాధి లేక జలభీతివ్యాధి(హైడ్రోఫోబియా) అనికూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువులనుండి తోటి జంతువులకు వ్యాపించే ఒక వైరల్‌వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తేడేళ్ళ, పిల్లులు, ఎలుగుబంట్లు, కోతులు తదితర కార్నివేరస్ జంతువులకు వ్యాపిస్తుంది.ఈ జబ్బుతో ఉన్న జంతువు మనిషిని కరచిందంటే ఈవ్యాధి మనుషులలోకూడా వ్యాపిస్తుంది. జంతువులలోనైనా, మనుషుల్లోనయినా ఈ వ్యాధి ముదిరందంటే మరణంతప్ప మందేలేదు. అందుకే ఏదైనా జంతువు మనిషిని కాటువేస్తే ముందస్తుగా ర్యాబిస్ నివారణా టీకాలు వేయించుకోవాలి. అతర్వాత దానికి ర్యాబిస్ వ్యాధి ఉందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలి.

**వైరస్‌గురించి కొంత సమాచారం:** ర్యాబిస్ వైరస్ అర్.ఎన్.ఎ జాతికి చెందిన లిస్సావైరస్ సిలింద్రికల్ అకారంలో ఉండి 180 నానోమీటర్ల పొడవు, 75నానోమీటర్ల వ్యాసము కలిగి ఒక చివర గుండ్రముగాను, రెండవ చివర కుంభాకారం కలిగి ఉంటుంది. దీనిని లైపొప్రోటీన్ లో గ్లైకోప్రోటీన్ స్పైక్స్ ఉంటాయి. వీటినే రైబో న్యూక్లియా ప్రోటీన్ అంటారు. అర్ఎన్ఎ చాలాముఖ్యమైనది.

**వ్యాధి వ్యాపించే విధానం:** ఏక్షీరదమైనా మానవులతో కలిపి ఈవ్యాధికి గురికావచ్చు. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరవడంవలన ఒకరినుండి ఇంకొకరికి ఈవ్యాధి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సమయాలలో గాలిలో (ఎయిరోసాల్) ఈవైరస్ ఎగిరి వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఉదాహరణకు గనులలో పనిచేసే కార్మికులు అక్కడ తిరిగే ఈవ్యాధి ఉన్న గబ్బిలాలు కరవడంద్వారా, మనుషులకు మ్యూకస్ పొరలద్వారా వైరస్ సోకే అవకాశం ఉంది. ర్యాబిస్ వైరస్‌కు గురైన మనుషులు తోటి మనుషులను కరవడంవల్ల,చర్మంలేదా కార్నియా ట్రాన్సుప్లాంటేషన్ , చుంబనం(ముద్దులు) వలనకూడా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి.

**వ్యాపించే వరసక్రమం:** ర్యాబిస్ వ్యాధితో బాధపడుతున్న ఏజంతువైనా మనుషులను కరిస్తే, వారి కిలుద్వారా మనిషి శరీరంలోకి చేరిన రేబిస్ వైరస్ బాహ్య నాడీమండలం ద్వారా కేంద్రనాడీమండలంకు చేరి వ్యాధి లక్షణాలు కలుగజేస్తాయి. ఇలా జరగడానికి పట్టేకాలం 9 రోజులునుండి 90 రోజులు వరకు ఉండవచ్చు. దీనినే ఇంకుబేషన్ కాలం అంటాము. మన శరీరం పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశం ఉంది.

**మనుషులలో వ్యాధిని గుర్తించేవిధానం:** రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో ఎన్-కెఫలైటిస్ అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలగజేయును.

**వ్యాధి లక్షణాలు:** ఈవ్యాధితో బాధపడుతున్న జంతువు లేదా మనుషులలోను ఒకేవిధమైన లక్షణాలు ఉంటాయి. తల తిరుగుతుందని చెపుతుండడం, గాబరాగా ఉండడం, తికమకపడడం(కన్ఫ్యూజన్), మితిమీరిన భయం, భయంకరమైన చూపు, తనదైన లోకంలో విహరించడం, నోటినుండి చొంగకారడం, గొంతునొప్పి, ఏమీ మింగలేకపోవడం, నీటిని, ద్రావకాలను(నీటితోకూడిన పదార్ధాలను) చూస్తే భయపడడం, ఇతరులను చూసి భయపడి కరచివేయడం మొదలైనవి ప్రధానలక్షణాలు. ఈ లక్షణాలు ముదిరి గొంతు కండరాలు పక్షవాతానికి(పెరాలిసిస్) గురై మనిషి ఏమీ తినలేక తినకపోవడంతో కోమాలోకి వెళ్లిపోయి చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ జబ్బు లక్షణాలు గమనించిన 2రోజులనుండి 10 రోజులలో ఎక్కువుగా చనిపోయే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ అరుదుగా బతికినా మెదడు దెబ్బతిని పిచ్చివిడుగా బ్రతుకుతారు.

**నివారణోపాయాలు:** రేబిస్ వ్యాధినుంచి బయటపడేందుకు ఈక్రింది నివారణోపాయాలను పాటించాలి. మనుషులలోను, జంతువులలోను ఈవ్యాధి రాకుండా ముందస్తుగా టీకా మందు వేసుకొని కాపాడుకోవచ్చు. 1885లో లూయీపాశ్చర్ మరియు ఇమిలెరోక్స్ ఈవ్యాక్సిన్‌ను కనుగొన్నారు. దీనికి ఎఆర్‌వి(ఏంటీ ర్యాబిస్ వ్యాక్సిన్) అనిపేరు. దీనిని మొదట 9సంవత్సరాల జోసఫ్ మైస్టల్ అనే బాలునిపై 1885లో ప్రయోగించారు. ఎక్కువుగా పెంపుడు జంతువులతో గడిపేవారు, పశువైద్యులకు, పశువైద్యసిబ్బందికి, జంతుప్రదర్శనశాలలో పనిచేసేవారికి , రేబిస్ ఎక్కువుగా ఉన్న ప్రదేశాలలో తిరిగేవారికి ముందస్తుగా ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్సిన్ 1వ,7వ,14వ రోజులలో మూడు వ్యాక్సిన్లు తీసుకొని, ప్రతిసంవత్సరం 1డోస్ బూస్టర్ డోసుగా తీసుకోవాలి. ఇలా చేయడంవలన ఎటువంటి ప్రమాదం ఉండదు.

**చికిత్సా విధానం:** ఈకుక్కకాటు మైల్డ్, మోడరేట్, సివియర్ మూడు రకాలుగా విభజిస్తారు. ఏదైనా జంతువు లేక మనిషి కరిచిన చోట సబ్బుతో ముందుగా బాగా కడగాలి. యాంటీసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయకూడదు. ఇలా చేస్తే వైరస్ క్రిములు కుట్టులోపల ఉండిపోయి జబ్బు ఎక్కువఅవడానికి అస్కారముంటుంది. రోజూ పరిశుభ్రం చేసుకోవడం మంచిది. బాగా గాయం అయ్యేలా కాటువేసినట్లయితే గాయంచుట్టూ పాసివ్ వాక్సిన్ ఇంజక్షను చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టరు సలహామేరకు పెయిన్‌కిల్లర్ మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటిబయోటిక్స్ వాడాలి.

**ముందస్తుగా పాటించాల్సిన కొన్ని నియమాలు:** వాక్సిన్ ఇచ్చేముందు క్షతగాత్రుని(కుక్కకాటుకు గురైన వ్యక్తి) కుటుంబీకులు కొన్ని పరిశీలనలు చేసి, వారు వెళ్ళిన వైద్యునికి సమాచారం ఇవ్వాలి 1. తమను కరిసిన జంతువును 10రోజులుపాటు పరిశీలన చేసి, దానికి ర్యాబిస్ లక్షణాలు కుక్క పిచ్చిచూపులు చూస్తుండడం, నోటివెంట చొంగకారుస్తుండడం, కుక్కకు ఒంటిపై ఏమైనా గాట్లుతో కూడిన గాయాలు ఏమైనా ఉన్నాయా, పెంపుడు కుక్కా లేక ఊరిపై తిరిగే కుక్కా అన్న సమాచారం ఇవ్వాలి. మనము చెప్పిన సమాచారంబట్టి వైదు ్యలు వ్యాక్సిన్ దోసులను నిర్ధారిస్తారు. అదేవిధంగా వైద్యులు చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించాలి. లేనిచో మనకు ప్రాణనష్టం కలగడమేగాక, మరికొంతమందికి అవ్యాధి వ్యాపించే ప్రమాదం ఉంటుంది. అదేవిధంగా ఏకకాలంలో రెండు వైద్యాలు పనిచేయవు( అంటే ప్రభుత్వ వైద్యునిచే వైద్యం చేయించుకుంటూ ఎవరో బంధువులు చెప్పారని నాటువైద్యులను అశ్రయించి పసరుమందులు, ఇతర మందులు తీసుకోవడం వంటివి మంచిదికాదు. ఏజబ్బయినా వాడుతున్న మందులుపై రోగికి ఉన్న నమ్మకంబట్టే పనిచేస్తాయన్నది నిజం.



## ఇంటింటికి బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పీఎం పాలెం, మార్చి 11 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ప్రచారం భాగంలో ప్రైవేట్ స్కూల్స్, ఇంటింటికి ప్రచారం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యాయులు షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కెవిఎన్‌పి చక్రవర్తి భారతీయ జనతా పార్టీ కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు, సెక్యూరిటీ ప్రింటింగ్ మీటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ చిలుకూరి రాంకుమార్ భారతీయ జనతా పార్టీ విశాఖ పట్నం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ భారతీయ జనతా పార్టీ 5, 7 మండల అధ్యక్షుడు బండారు అనిల్ కుమార్ అనిల్ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూత్రపిండాలకు ముందస్తు జాగ్రత్తలు మేలు : డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, మార్చి 11 ప్రభాతవార్త

వైద్యంలో ఎన్నో అత్యాధునిక పద్ధతులు వచ్చినప్పటికీ ఆందోళన కలిగించే దీర్ఘకాల వ్యాధుల్లో ఈ కిడ్నీ వ్యాధి ఒకటిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తుందని మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి మూత్రపిండాలని రక్తంలోని మలినాలను ఇతర ప్రమాద కర పదార్థాలను శుద్ధిచేసి బయటికి పంపే ప్రక్రియ చేస్తుందని ఈ మూత్రపిండాలు దాని పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్థ వంతంగా పనిచేసి రక్షణ కల్పిస్తాయని ప్రతి ఏటా కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుందని ప్రతి పది మందిలో ఒకరికి కిడ్నీ వ్యాధి ఉందని దీనిని సైలెంట్ కిల్లర్‌గా అనగా నిశ్శబ్ద శత్రువుగా వర్ణిస్తారని దీనికి కారణాలు ఏమనగా జీవన విధానంలో మార్పులు, అధిక రక్తపోటు, మధుమేహం, ఇతర వ్యాధులు, అధిక బరువు, మూత్రకోశ వ్యాధులు, అనువంశిక మూత్రపిండ వ్యాధులు, మాదక ద్రవ్యాలు, విష పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన, మలేరియా నొప్పిని తగ్గించే మందులు ఎక్కువగా వాడటం అని దీని లక్షణాలు ఏమనగా 90 శాతం వరకు ఏ వ్యాధి లక్షణాలు కనిపించవని రక్తహీనత, మతి మరుపు, కిడ్నీల చుట్టుపక్కల నొప్పి, మూత్రనాళంలో వచ్చే ఇన్‌ఫెక్షన్స్, మూత్రపిండాల్లో ఉండే రాళ్ళు, చర్మం పెలుసుగా మారి దురదగా మంటగా ఉండడం, ముఖం, మోకాళ్ళు, కీళ్ళు కళ్ళు, పాదాలు, చీలమండలు, ఉబ్బడం, శ్వాసక్రియలో హెచ్చుతగ్గులు, ఆకలి లేకపోవడం, కండరాల తిమ్మిరి, ఏకాగ్రత లేకపోవడం నిద్ర రాకపోవడం, రావలసినంత మూత్రం రాకపోవడం, తరచూ మూత్రం రావడం, మూత్రంలో మంట, నొప్పి ఈ మూత్రపిండాల ముఖ్యమైన విధులు ఏమనగా రక్తంలోని మలినాలను ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటకు పంపే శరీరావయవాలలో కిడ్నీలు ప్రాముఖ్యత కలిగినవని శరీరంలో ఏర్పడే సోడియం పొటాషియం మొదలగు వాటిని సమతుల్యం చేస్తుందని శరీరంకు ఎంత నీరు అవసరం అంతే ఉంచి మిగిలిన వాటిని బయటకు పంపిస్తుందని రక్తాన్ని ఏర్పరచడానికి కావలసిన రీతిలో ఎరిత్రో పయోటిన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది, విటమిన్-డి కిడ్నీల ద్వారా ఏర్పడుతుందని జాగ్రత్తలు ఏమనగా ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కిడ్నీలను జాగ్రత్తగా కాపాడుకోవాలని మంచి నీళ్ళు ధారాళంగా తెసుకోవాలని రోజుకు 12 నుండి 15 గ్లాసుల వరకు తీసుకోవాలి లేదా రెండు లేదా మూడు లీటర్ల వరకు తీసుకోవాలని ఎక్కువ అనగా కొబ్బరి నీరు, బత్తాయి రసం, నిమ్మరసం, మజ్జిక కూడా తీసుకోవాలని నొప్పి నివారణ మందులు ఎక్కువగా వాడకూడదన్నారు. ముఖ్యంగా ఎక్కువ ద్రవ పదార్థాలు తీసుకోవాలని ధూమపానం మద్యపానం చేయకూడదని గుండె, షుగర్ సమస్యలను అధిక రక్తపోటును అదుపులో పెట్టుకోవాలని తీసుకునే ఆహారంలో తాజా, కాయగూరలు, పండ్లు, తృణధా న్యాలు ఉండాలని అధిక శాతం చక్కెర గాని ఉప్పు గాని ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదని అలాగే ఫాస్ట్ ఫుడ్స్‌ను కూడా తీసుకోకూడదని సమతుల ఆహారం తీసుకోవాలని ఈ కిడ్నీ వైఫల్యం మూడు దశల్లో ఉంటుందని అవి ఏమనగా ఒకటి యాక్యూట్ కిడ్నీ డిసీజ్, రెండు ఆ క్యూట్ అండ్ క్రానిక్ కిడ్నీ డిసీజ్, మూడు క్రానిక్ కిడ్నీ డిసీజ్ అని వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా రక్తంలోని క్రియాటినిన్, బ్లడ్ యూరియా పరీక్షలు, జి ఆఫర్ పరీక్ష, అవసరమైతే బయాప్సీ పరీక్ష, ఎంఆర్ఐ, సిటి స్కాన్ పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్‌లని ముఖ్యంగా ప్రారంభంలో గుర్తించి సమ తుల ఆహారం తీసుకుని వైద్యుల్ని సంప్రదిస్తే అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ చేయవలసిన అవసరం ఉండదని ఆహారం మార్పు, జీవన శైలి మార్పు, కొన్ని మందులతో మూత్రపిండ వ్యాధిని తగ్గించవచ్చని తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే డయాలసిస్‌ను చేస్తారనిపై విధంగా ప్రపంచ మూత్రపిండ దినోత్సవం సందర్భంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు మూత్రపిండ వ్యాధులపై అవగాహన కలిగించారు.

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, మార్చి 11 ప్రభాతవార్త

రాష్ట్రంలోని స్వయం భూ గణపతి క్షేత్రాలన్నింటిలో అతి ప్రసిద్ధి చెందిన చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులచే సామూహికంగా లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. సనాతన సాంప్రదాయాలను అనుసరించి తెలుగు మాసాలలో చివరి మాసమైన ఫాల్గుణ మాసం, సంకష్టహర చవితి సందర్భంగా భక్తులచే లక్ష్మీ గణపతి హోమం జరిపించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడ మంచిలి చలపతిరావు తెలిపారు. పట్టణ ప్రముఖస్మార్తాగమ వేద పండితులు ధవళ ప్రసాద్ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించామన్నారు. ప్రధానంగా భక్తుల మదిలోని కోర్కెలను తీర్చే కొంగు బంగారమైన స్వామిని కార్యసిద్ధి గణపతిగా కొలువు తీరి ఉన్నారని ప్రతీ చవితి రోజున జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం వేకువ జామునే గణపతి హోమం నిర్వహించనట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఆలయ ఈ.ఓ. ఎస్.వి.వి.సత్యనారయణ మూర్తి, ధర్మకర్తల పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కోణం ఆయకట్టుదారుల సమస్యలు పరిష్కరించండి



మాడుగుల మార్చి 11 ప్రభాతవార్త

మాడుగుల నియోజవర్గ సభ్యుల చీడికాడ మండలం కోనాం జలాశయం పరిధిలోని శిరిజాం ఛానల్‌కి చెందిన ఆయకట్టు పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని ఆయకట్టు దారులు కోరుతున్నారు. ఈ మేరకు శనివారం కస్పాజగన్నాథపురం, అప్పల రాజుపురంకి చెందిన నీటి సంఘాల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాల నాయుడుని తారువలోని తన క్యాంప్ కార్యాలయంలో కలసి విజ్ఞప్తి చేశారు. ఆయా నీటి సంఘాల పరిధిలోని సమస్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ ఎంపీపీ కురచా నారాయణమూర్తి, ఆడారి కన్నారావు, నీటి సంఘాల నాయకులు సూరిశెట్టి అచ్చింనాయుడు, మద్దాల రమణ, గండి సత్యంనాయుడు, సుంకర కొండబాబు, బండారు నూకరాజు, వేగి జగ్గారావు, వేచలపు కన్నబాబు, చుక్కా రమణ, కర్రి అప్పల నాయుడులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ల సమస్యలపై వినతి



ఎటపాక, మార్చి 11 ప్రభాతవార్త

ముంపు మండలలా కర్పెంటర్ల సమస్యలు గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని తన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలు గురించి వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముంపు మండల కార్పెంటర్ యూనియన్ చింతూరు డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పెంటర్లకు చేయూతను ఇవ్వాలని వారికి ఆర్థిక ఉపాధి కల్పించాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆదరణ పథకం నేటికీ లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చేతి వృత్తి వారికి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి ఆర్థిక ఉపాధి కల్పిస్తున్నారు తప్ప కర్పెంటర్లు మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ముంపు మండల కార్పెంటర్‌లు ఆదరణ పథకం క్రింద మంజూరు అయ్యే ఉడ్ వర్కు టూల్స్‌కి ఒక్కో కార్పెంటర్ వద్ద నుంచి మూడు వేలు నగదును మండల అభివృద్ధి అధికారికి చెల్లించిన ఇంత వరకు ఆదరణ పథకం మంజూరు కాలేదని అన్నారు. కనీసం ఆ పథకం మంజూరు కాకపోయినా చెల్లించిన నగదు తిరిగి లబ్ధిదారులకు ఇప్పించాలని కోరారు.

## డివైడర్ను ఢీకొట్టిన వ్యక్తి మృతి



యలమంచిలి, మార్చి 11 ప్రభాతవార్త

అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు. యలమంచిలి జాతీయ రహదారి పురు షోత్తపురం వద్ద శనివారం తెల్లవారు జామున స్కూటీ అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టిన సంఘటనలో రాజ మండ్రికి చెందిన మున్నా కుమార్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములో ఆక్రమణలు తొలగించాలని యువకుల ధర్నా



యలమంచిలి, మార్చి 11 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పెద్దపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన చెరువు భూములను అధికారులు స్వాధీనం చేసుకోవాలని, పెద్దపల్లి గ్రామ యువత శనివారం ధర్నాకు దిగారు. కొంతమంది భూ కబ్జాదారులు చెరువు గర్భాన్ని ఆక్రమించి పంటలు పండించేదుకు సిద్ధమవుతున్నారని వీరి బారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులు స్వాధీన పరుచుకుని గ్రామానికి ఉపయోగపడే విధంగా ఒక పార్కు గాని పాఠశాలగాని నిర్మాణం చేస్తే బాగుంటుందని యువకులు కోరుచున్నారు. యువకులు గత రెండు నెలలుగా కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న అధికారులు స్పందించడం లేదని కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి భూమిని కబ్జాదారు నుండి కాపాడాలని కోరుతున్నారు. పడాల నాగేశ్వర రావు, రాము, చేబ్రోలు గోవిందు నక్క శివ, అప్పల శ్రీను గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు ఓటు వెయ్యండి : జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి మార్చి 11 ప్రభాతవార్త

సౌమ్యుడు, మితభాషి, కష్టాలలో ఉన్న వారిని ఆదుకునే మంచి వ్యక్తి సుధాకర్ అని ఆయనకు ఓటు వెయ్యాలని చింతపల్లి జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. శనివారం మండలంలోని అంజలి శనివారం, తాజంగి, కిటుమల, ఎర్రబొమ్మల పంచాయితీల లో సుధాకర్‌కు మద్దతుగా ఎంపిపి కోరాబు అనుషా దేవితో కలసి ఆ ప్రాంతంలో ఉన్న ఉత్తరాంధ్ర పట్టభద్రులను కలసి ఓట్లు అభ్యర్థించారు. సుధాకర్ ఎన్నో సేవాకార్యక్రమా లు చేసి పెద్దల మన్ననలు పొందిన మంచి వ్యక్తి అని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి కనుక మొదటి ప్రాధాన్యతనిచ్చి ఓటు వెయ్యాలని ఆయన కోరారు. పార్టీ సీనియర్ నాయకులు కొరాబు అంగదరావు, తిరుపతిరావు, లోవరాజు, మండలపార్టీ అధ్యక్షుడు మోరి రవి, వైస్ ఎంపిపి సాగిన వెంగళరావు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గాడు చిన్న కుమారి లక్ష్మి



భీమునిపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మీ కోరారు. ఈ మేరకు భీమిలి జోన్ 2వ వార్డు పరిధిలోని చిల్లపేటలో శనివారం జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె పట్టభద్రులను నేరుగా కలిశారు. విద్యావంతుడు, సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో విద్యావంతులైన పట్టభద్రులు తమ తొలి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించి వైఎస్సార్ సీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు చెక్ చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలన్నారు. ఈ గెలుపు రానున్న సార్వత్రిక ఎన్నికలకు పునాదికావాలని అన్నారు. అనంతరం విద్యావంతులకు కరపత్రాలను అందజేశారు. చిల్ల ఎర్రయ్య రెడ్డి, సరగడ గోపి, చిల్ల అప్పల రెడ్డి, జీరు ఈశ్వరరావు, చేట్ల గురుమూర్తి రెడ్డి, గణేష్, పిట్టా శ్రీను ఊళ్ల దుర్గా, పూర్తి రవి, చేట్ల రమన త్రినాధ్ రెడ్డి, చిల్ల శివారెడ్డి, చిల్లా వెంకట్రావు, మణికంఠ రెడ్డి, శశిధర్ రెడ్డి, సరగడ వెంకటేష్, చిల్ల వెంకటేష్, జీరు వెంకటలక్ష్మి, సరగడ సీత, సరగడ రమణ, సరగడ వెంకటలక్షి, చేట్ల శ్రీనువాస్ రెడ్డి, నిద్రబిండగి రాజు, నయిరెడ్ల హరీష్ పాల్గొన్నారు.

## లోతుగడ్డ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన నాణ్యత హామీ ప్రామాణిక బృందం ప్రతినిధులు



చింతపల్లి మార్చి 11 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలోని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం తని ఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షుణంగా పరిశీలించి గర్భిణులకు రోగులకు అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలపై అత్యధికంగా జరుగుతున్న సుఖ ప్రసవాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సిబ్బందిని ప్రశంసించారు. ప్రసవాల గదిలో కాన్పులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేనట్టు గుర్తించారు. వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి వసతి సదుపాయం లేదని, ఆసుపత్రి పరిసరాల శుభ్రత ప్రమాణాలు పెంచాలని వివరించారు. ఆసుపత్రికి అభివృద్ధికి కావలసినవి గుర్తించడం జరిగిందని, త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు వారు తెలిపారు. అనంతరం జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను జాతీయ నాణ్యత హామీ ప్రామాణిక బృందం వారికి జిల్లా వైద్యధికారి జమాల్ భాషా వివరించారు. ఈ ప్రామాణిక బృందం ప్రతినిధులుగా డా.రామన్‌స్వాతి ఒమాన్, డా.సుకుమార్ పాల్గొన్నారు. పీహెచ్సీకి ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ జారీ చేయడం కోసం ఈ తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమీల్ భాషా, జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ డా.ఎంఎస్ లలిత, పిహెచ్ వైద్యాధికారులు డా.లక్ష్మీకాంత్, డా.జానకి, హెల్త్ ఎడ్యుకేటెడ్ సత్యవతి, ఆరోగ్య విస్తరణ అధికారి జి.సింహాద్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలి

### తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు



చింతపల్లి మార్చి 11 ప్రభాతవార్త

టి.డి.పి.అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించవలసిన అవసరం ఉందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు తెలిపారు. మండల కేంద్రంలోని పట్టభద్రుల ఇంటి ఇంటికి వెళ్ళి ఓటర్లను కలిశారు. బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించే చిరంజీవి రావును గెలిపించి చట్టసభకు పంపిస్తే వైఎస్ఆర్ పార్టీ వాళ్ళను ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. కావున పట్టభద్రులు ఆలోచించి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ఆయన కోరారు.

## ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు అండగా టీడీపీ

### మార్పుకై టీడిపి బలపరచిన అభ్యర్థి చిరంజీవి రావును గెలిపిద్దాం

### రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ అడికటియ తిరుపతిరావు



ముంచంగిపుట్టు, మార్చి 11 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం జోలపుట్టు, మాకవరం పంచాయితీలో బొంధ్యగూడ, లభూరు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగులకు, పట్టభద్రులకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ అదికటియ తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందని ప్రజలకు ఉద్యోగులకు, నిరుద్యోగులకు ప్రత్యామ్నాయం తెలుగుదేశం పార్టీయేనని తెలుగుదేశం పార్టీని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తెనే జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కళ్లు తెరుస్తుందని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట మార్చిన జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ అడికరియ తిరుపతిరావు, టీడిపి నాయకులు కిలో లైకొన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని సిద్ధం : అసిస్టెంట్ ఎన్నికల అధికారి రాణి అమ్మాజీ



యలమంచిలి, మార్చి 11 ప్రభాతవార్త

13వ తేదీ సోమవారం జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ బూతులు అన్ని సిద్ధం చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి తహశీల్దార్ రాణి అమ్మాజీ తెలిపారు. యలమంచిలి మండలంలో పట్టభద్రుల ఓటర్ల కోసం గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బూత్ నెంబర్ 182లో 1000 మంది ఓటర్లకు, బూత్ నెంబర్ 182ఎ 820 మంది ఓటర్లకు, బూత్ నెంబర్183లో 534 మంది గ్రామీణ ఓటర్లకు ఏర్పాట్లు చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ బూత్ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూడటమే ప్రధాన లక్ష్యం



రంపచోడవరం మార్చి11 ప్రభాతవార్త

రంపచోడవరం పంచాయితీలో వేసవికాలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడడమే ప్రధాన లక్ష్యమని రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య తెలిపారు. గత పది రోజులుగా రంపచోడవరం పంచాయితీలో ఉన్నటువంటి మరమ్మతులకు గురైన బోర్లు బాగు చేయడం జరుగుతుందని మంచినీటి పైపు లైన్లు కొత్తవి వేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ త్రాగు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభనే గెలిపించాలని ప్రజా సంఘాలు సైకిల్ ర్యాలీ



నర్సీపట్నం(రోలుగుంట)మార్చి 11 ప్రభాతవార్త

రోలుగుంట పరిసర ప్రాంతాల్లో వివిధ సమస్యల పరిష్కారానికి కోరెడ్ల రమాప్రభనే ఎన్నుకోవాలని ఉత్తరాంధ్రా పట్టభద్రుల్ని ప్రజా సంఘాలు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తైన ఆమెను గెలిపించాలని నేతలు శనివారం కోరారు. ఇప్పటికీ ఉత్తరాంధ్రా జిల్లాల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని డా.కోరెడ్ల రమాప్రభను గెలిపిస్తే అవన్నీ పరిష్కారమవుతాయనే నమ్మకం ఉందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొడ్డు శ్రీరామ్ మూర్తి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ప్రజాశక్తి బాధ్యులు శంకరరావు, ఏపీ గిరిజన సంఘం నేత తూబే ఎర్రయ్య, పాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో మచిలీపట్నం విజయవంతం చేయాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం మార్చి 11 ప్రభాతవార్త

నర్సీపట్నం రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడే విధంగా ప్రజల భవిష్యత్తు కోసం ఈ నెల 14న మచిలీపట్నం వేదిక జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 10వ ఆవిర్భావ దినోత్సవ సభ లో దిశ నిర్దేశం చేయనున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శనివారం నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా ప్రజలు పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించే విధంగా జనసేన పార్టీ ముందు వరుసలో నిలబడి పోరాడిందన్నారు. ఉద్దానం సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడి, గుంతల రోడ్లు విషయాన్ని ప్రశ్నించారన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు తన కష్టార్జితం 30 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున అందజేశారన్నారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం క్రియాశీలక సభ్యత్వం అమలు పరిచి ఇప్పటి వరకు అనుకోని ప్రమాదాల్లో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 5కోట్లు జనసేన పార్టీ తరపున అందజేశారన్నారు. మచిలీపట్నం సభతో రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారనున్నాయన్నారు. ఈ సభలో రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రజల కొరకు, కార్యకర్తల కొరకు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ సభకు నర్సీపట్నం నియోజకవర్గం నుంచి వేలాదిగా జనసేన కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తరలివెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాలుగు మండలాల నాయకులు నమ్మి రమణరాజు, కర్రి సురేష్, చిరంజీవి శ్రీను, రేగుబల్ల శివ, బైన మురళీ, లంక వీరపాత్రుడు, కొప్పాక కళ్యాణ్, జోయిన చిరంజీవి, కర్రీ సంతోష్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



నర్సీపట్నం మార్చి 11 ప్రభాతవార్త

అల్లూరి యువ గిరిజన సేవా సంఘం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మదర్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో శనివారం. నర్సీపట్నం కృష్ణాబజార్లో గల సంపత్ వినాయక ల్యాబ్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అమ్మ హాస్పిటల్ డా.జివి.రాజు, ఉమానారాయణ హాస్పటల్ చిన్న పిల్లల వైద్యులు పి.మల్లికార్జునరావు, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డు వైస్ ప్రిన్సిపాల్ కుమారా బాబు, మదర్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ గుప్తా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్, కార్యదర్శి పి.సన్యాసిరావు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి 30 మంది దాతలు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సామాజిక కార్యకర్త నేతల నాగేశ్వరరావు, సంపత్ వినాయక ల్యాబ్ ఇన్‌చార్జ్ చిన్నా, సేవా సంఘం ప్రతినిధులు చెల్లయ్య, నూకరాజు, లక్ష్మణ్ కుమార్, బి.సింహాచలం, తిరుపతి, హరి, భాస్కర్, శ్రీను, వాసు, దావీదు, కొంటా బాలకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా చిరంజీవిరావును గెలిపించాలి



నర్సీపట్నం మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావును గెలిపించాలంటూ శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 25వ వార్డులో పాఠశాలల ఉపాధ్యాయులను, పట్టభద్రు లను కలిసి అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువ త అధ్యక్షులు, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయ రాజేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు చిరంజీవిరావుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్.డి.ఓ జయరాం



నర్సీపట్నం(రోలుగుంట) మార్చి 11 ప్రభాతవార్త

రోలుగుంట ఎం.పి.పి స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎంఎల్‌సి ఓట్ల కేంద్రాన్ని శనివారం ఆర్.డి.ఓ జయరాం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లతో పాటు అధికారులను కూడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గిరిజనులను మోసం చేస్తున్న మొబైల్ బ్యాంకింగ్ మాఫియా



ఆధార్ విత్‌డ్రాల నుంచి మోసపోయిన గిరిజన మహిళ

హుకుంపేట, మార్చి 11 ప్రభాతవార్త

హుకుంపేట మండలంలో బ్యాంకులకు ప్రత్యామ్నాయంగా ఆధార్ ఏటీఎంలో ద్వారా నగదు ఇచ్చే మొబైల్ బ్యాంకింగ్ మాఫియా రోజురోజుకు తారస్థాయికి చేరుతుందని దీనితో గిరిజనులు మోసపోతున్నారని నిర్వాహ కులు మోసం చేస్తున్నారనే విషయంపై ఉద్యమకారులు, హుకుంపేట గిరిజన సంఘం అధ్యక్షులు తాపుల కృష్ణారావు మాట్లాడుతూ ఈ ఆధార్ వలన ఎంతో ఉపయోగం ఉందని దానికి మించి దోపిడీ కూడా జరుగుతుందని కూలి చేసే ఉపాధి కూలీ మొదలు ప్రభుత్వం నుండి లబ్ధి పొందే వారి నగదు నేరుగా తమ బ్యాంకు ఖాతాలో పడుతుందని గిరిజన వాసులు నగదు తీసుకోవాలంటే నేరుగా బ్యాంకుకి వెళ్లి తీసుకోవాలని దూరప్రాంతాల వారైతే సరైన రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతూ సమయానికి బ్యాంకులకు రాలేక వాహనాలు అందుబాటులో లేక ఏటీఎం ఆధార్ నెంబర్ లేదా వేలిముద్ర వేసి నగదు తీసుకుంటున్నారని అమాయక గిరిజనుల అవసరాన్ని గుర్తించి కొందరు కమిషన్‌కి మూడింతలు తీసుకుంటున్నారని ఆధార్ విత్‌డ్రాలు పుట్టగొడుగుల్లా ఎక్కడపడితే అక్కడ చిన్న సైజు కంప్యూటర్ పట్టుకుని హవాల సాగిస్తూ వారి సంపాదన దర్జాగా సాగిస్తున్నారని వీరు చేస్తున్న మోసాలను పసిగట్టే వారు లేకపోవడం దర్జాగా మోసాలు చేసి గిరిజనుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే మరికొంతమంది ఈ మోసాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

## బాధితులకు వైఎస్సార్ బీమా సాయం



హుకుంపేట, మార్చి 11 ప్రభాతవార్త

గత కొంతకాలంగా అనారోగ్యం పాలై ఇటీవల మరణించిన గొల్లూరి బాబురావుకి వైఎస్ఆర్ బీమా తక్షణసాయం కింద రూ.10వేలు అందిస్తున్నామని హుకుంపేట సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ తెలిపారు. శనివారం రూ.10 వేలు బాబురావు భార్య నటువంటి కొల్లూరి కమలాకు అందించారు. మిగతా రూ.90 వేల సొమ్మును ఆమె అకౌంట్లోకి నేరుగా అందుతాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ ప్రదీప్ వెల్ఫేర్ అసిస్టెంట్ వాలంటీర్ తేజహరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం

### మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు



గూడెంకొత్తవీధి మార్చి 11 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో వైసిపి నాయకులు సీతంరాజు సుధాకరును గెలిపించాలని ప్రతి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ వైసిపి అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, మండల సర్పంచులు ఫోరమ్ అధ్యక్షుడు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ సారధ్యంలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం ప్రచారానికి చివరి రోజు కావటంతో విస్తృతంగా ప్రచారం చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సీతంరాజు సుధాకర్‌ని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని వారు కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేవుడు, ఎంపీటీసీ కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, వైసిపి నాయకులు వంతల చంటిబాబు, కృప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## వార్త ప్రభావం

ఈనెల 5న వార్తలో ప్రచురించిన వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు... మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో స్టీల్ డస్ట్ బిన్నులు కొనుగోలు చేసి వాడుకులోకి తేకుండా గత రెండు నెలల నుండి గ్యారేజీలోనే ఉంచారనే వార్తను ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన మున్సిపాలిటీ అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో స్టీల్ డస్ట్ బిన్ లను ఏర్పాటు చేశారు. దీంతో పట్టణ ప్రజలు వార్తకు అభినందనలు తెలియజేశారు. (యలమంచిలి, ప్రభాతవార్త)

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 12 మార్చి 2023

# సమస్యల పరిష్కారానికి చిరంజీవిరావును గెలిపించాలి

## - విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం, మార్చి11 (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు తొలి ప్రాధాన్య ఓటు వేసి గెలిపిస్తే మీ సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో మీ తరఫున పోరాడతారని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. శనివారం ఆమె విజయనగరం సౌత్ ఇండియా షాపింగ్ మాల్, నారాయణ జూనియర్ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, ఏజీయల్ డిగ్రీ కాలేజ్, ఆర్కే డిగ్రీ కాలేజీలలో ప్రచారం చేశారు. నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపించి వేపాడ చిరంజీవిరావు పేరు పక్కన 1 నెంబరు వేయాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సైలాడ త్రినాధరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ మాదిమి దేవేంద్రనాథ్ (భాను), మాజీ కౌన్సిలర్ సుంకర విజయలక్ష్మి, కిలాన మహేష్, కల్ల సూరిబాబు, పనస భీమా రావు, అంబళ్ళ సూర్యప్రకాష్, పేర రామయ్య పంతులు, గోగుల రమేష్, ప్రణయ్ బలరాం, రమేష్, చిప్పాడ స్వామి, మాడుగుల భాను ప్రకాష్, బమ్మిడి రమణ, సుంకర శ్రీను, గుప్తా, రాజు (ఆర్.ఎం.పి.),చందక సూరప్పుడు, చందక నారాయణరావు, చందక రాజు, రవి, రెడ్డిపల్లి ఉషారాణి, మీసాల సూరిబాబు, నారాయణరావు, గౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రిని కలిసిన అవనాపు విక్రమ్



**సాలూరు, మార్చి 11 ప్రభాతవార్త :**
వైఎస్సార్‌పార్టీకి ఎన్నో సేవలు అందిస్తున్న అవనాపు విక్రం శ్రీకాకుళం, పార్వతీపురం, మున్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జిగా పార్టీ అదిష్టానం నియమించిన నేపథ్యంలో శనివారం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరను అవనాపు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా విక్రంకు పుష్పగుచ్చం అందించి దుశ్శాలువతో సత్కరించారు. మూడు జిల్లాల యువజన విభాగం బాద్యతలు అప్పగించినందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ అదిష్టానానికి, పార్టీ పెద్దలకు అవనాపు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో యువశక్తిని బలోపేతం చేయడంతో పాటు, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి శ్రమించాలని రాజన్నదొర సూచించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ, పట్టణ వైసీపీ యువజన నాయకులు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**బాడంగి, మార్చి 11 ప్రభాతవార్త :**
జిల్లా విద్యాశాఖధికారి ఆదేశాల ప్రకారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో త్వరలో జరగబోవు పదోతరగతి పరీక్షలలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులు కావాలంటే ఉపాధ్యాయులు భాద్యతతో పాటు తల్లిదండ్రుల భాద్యత కూడా ముఖ్యమని విద్యార్థులందరూ పరీక్షలు అంటే భయం వీడి ప్రశాంత వాతావరణంలో ఉండి రాయాలని మంచి పోషకాహారం తినాలని తల్లిదండ్రులు అందరూ విద్యార్థులు ఇంటివద్ద చదివించాలని టివి,సెల్ ఫోన్ దూరం పెట్టాలని,పరీక్షకు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలుపుతూ విద్యార్థులపై చదువులకోసం పాలిటెక్నిక్ డిప్లమా,ఇంటర్,ఐటిఐ, ట్రిపుల్ ఐటి వంటి పోటీపరీక్షలకు కూడా ఇప్పటినుండే దరఖాస్తు చేయాలని దివ్యాంగ విద్యార్థులు కూడా శత శాతం ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. గ్రాండ్ టెస్ట్‌లో టాప్ టెన్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలి

## - ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మార్చి 11 ప్రభాతవార్త :**
జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీపార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం ఎస్.కోటలోని మేజరు పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషిని పట్టభద్రులకు వివరించారు.ఉత్తరాంధ్రుల వాణిని చట్టసభల్లో గట్టిగా వినిపించాలంటే సీతంరాజు సుధాకర్ ఉత్తముడని అందుకే ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీఎం జగన్ ఎంపిక చేశారని అందువలన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ రఘురాజు కోరారు. ఈసందర్భంగా ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట మేజరు పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, ఎంపీటీసీ దారగిరి, మాజీ సర్పంచులు ఎ.వెంకటరావు, సి.హెచ్.బుజ్జి, నాయకులు గంగరాజు, వాకాడ రమణ, మొపాడ నాయుడు, పి.నాయుడు, అర్జున్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల కబంధాలలో గోపసాగరం..?

## - చెత్త డంపింగ్ కోసం చెరువు కబ్జా చేస్తున్న మున్సిపల్ అధికారులు
## - సర్వే చేసి రక్షించాలి : ఉత్త రాంధ్ర చెరువుల పరి రక్షణ జిల్లా అధ్యక్షులు



**పార్వతీపురం, మార్చి11 (ప్రభాత వార్త) :**
పట్టణం రాయగడ రోడ్డులో చెత్త డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న గోప సాగరం సైతం కబ్జాదారుల చేతుల్లో చిక్కుకుందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. శనివారం ఆ సమితి పార్వతీపురం పట్టణ అధ్యక్షులు సిగడం భాస్కరరావు, మండల అధ్యక్షులు బలగ శంకరరావు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాకు కాదేది అనర్హమంటూ... పార్వతీపురంలో అక్రమార్కులు చెరువులను ఆక్రమించేందుకు పూనుకుంటున్నారన్నారు. సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, సచివాలయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారన్నారు. దీనిలో భాగంగానే సర్వే నెంబరు 102లోని సుమారు 32 ఎకరాల విస్తీర్ణం కలిగిన గోపసాగరాన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. 100 ఎకరాలకు పైబడి సాగునీరు అందివ్వడంతోపాటు మత్స్యకారులకు ఉపాధినిస్తూ, మూగజీవాలకు స్నాన పానాధులకు ఉపయోగపడే చెరువు ప్రస్తుతం కబ్జాకు గురవుతుందన్నారు. మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ఈ గొపసాగరంలో సంబంధిత మున్సిపల్ అధికారులు చెత్తను డంపు చేస్తూ చెరువు కబ్జా పాల్పడుతున్నారన్నారు. కంచే చేను మేసే విధంగా ఆక్రమణలు అడ్డుకోవలసిన అధికారులు చెరువులో చెత్త డంపింగ్ చేస్తూ చెరువులు కలుషితం చేస్తున్నారన్నారు. దీనివల్ల మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతుందన్నారు. సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి చెరువును పూర్తిగా సర్వే చేసి, కబ్జాలను తొలగించి చెరువు సుందరీకరణకు నిధులు కేటాయించాలన్నారు. రైతులు ఈ చెరువు సమస్యపై కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గోపసాగరాన్ని రక్షించాలన్నారు.

# వైసిపి ఎంఎల్‌సిలతోనే అభివృద్ధి

## - డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ



**నెల్లిమర్ల, మార్చి 11 (ప్రభాతవార్త):**
వైసిపి ఎంఎల్‌సిలతోనే అభివృద్ధి సాధ్యమని డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. మండలంలోని పారసాం గ్రామంలో శనివారం పార్టీ నాయకులతో కలిసి చనమల్లు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చనమల్లు వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు పాదాల్లో నడుస్తున్నాయని అన్నారు. వైసిపి ఎంఎల్‌సిలతోనే అభివృద్ధి సాధ్యమని, ఈ విషయాన్ని పట్టభద్రులు గుర్తుంచుకోవాలని అన్నారు. వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,తర్లాడ శంకరరావు, లక్ష్మంనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత

## 1500 మంది పోలీసులతో బందోబస్తు - జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం క్రైం మార్చి 11 ప్రభాతవార్త :**
జిల్లాలో ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలను గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎం దీపిక చెప్పారు. సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కొనే విధంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 31 లొకేషన్లలో 72 పోలింగు కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ పోలింగు కేంద్రం వద్ద ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని, బందోబస్తు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఉన్నతాధికారులను నియమించామన్నారు. అంతేకాకుండా, 5 కంటే ఎక్కువ పోలింగు కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేశామన్నారు. బందోబస్తు నిమిత్తం ఒక అదనపు ఎస్పీతో సహా ఐదుగురు డిఎస్పీలు, 20 మంది సిఐలు, 67 మంది ఎస్ఐలు, 90 మంది ఎఎస్ఐలు, 222 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 552మంది కానిస్టేబుళ్ళు, 106 మహిళా కానిస్టేబుళ్ళను బందోబస్తు నిమిత్తం వినియోగిస్తున్నామన్నారు. ఆర్మ్ రిజర్వు, ఎపిఎస్పీ, ఎస్టీఎఫ్ హోంగార్డులతో సుమారు 1500మందిని శాసన మండలి ఎన్నికల నిర్వహణ భద్రత, బందోబస్తు విధుల్లో వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు గాను 13రూట్ మొబైల్స్, 18 స్ట్రైకింగు ఫోర్సులను, 6 స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సులను కూడా ఏర్పాటు చేసామన్నారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఆరు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నామన్నారు. పోలింగు కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సిఆర్పిసి, సెక్షన్ 30 పోలీసు చట్టం అమలులో ఉంటున్నందున ఎవ్వరూ గుంపులుగా ఉండవద్దని, ప్రజలందరూ భద్రతా సిబ్బంది సహకరించాలని కోరారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల దూరంలో ఎటువంటి టెంటులు వేయకుండా చూడాలని, రెవెన్యూ సిబ్బంది సహకారంతో లైన్లు ఏర్పాటు చేయాలని భద్రత అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో చట్టాన్ని ఉల్లంఘించినా, కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# పోలింగ్ కేంద్రం పరిశీలించిన తహశీల్దార్ రాఘవ



**గంట్యాడ, మార్చి 11 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన గంట్యాడలో గల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ప్రసన్న రాఘవ శనివారం పరిశీలించారు. ఈ పాఠశాలలో మొత్తం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులకు క్యూలైన్‌లో నిలిచినందుకు వీలుగా బారీ కటౌట్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి వీలుగా పర్నిచర్‌ను పరిశీలించారు. పోలింగ్ సయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణకుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు హరిప్రియ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



**గరుగుబిల్లి, మార్చి 10 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా శనివారం మండల పరిధిలోని గరుగుబిల్లి, గొట్టివలస తదితం గ్రామాల్లో ఓటర్లను కలవడం జరిగిందని అరుకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడుకు కానుకగా ఇవ్వనున్నామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కండేన బలరామునాయుడు, బోను తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు సాగుతో నేలతల్లి బాగు



**గజపతినగరం మార్చి 11 ప్రభాతవార్త :**
నవధాన్యాలు సాగుతో నేలతల్లి బాగుపడుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజక్టు మేనేజర్ ఎం.ఆనంద్ రావు అన్నారు. మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో శనివారం నవధాన్యాలు సాగుపై అవగాహన, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,నవధాన్యాలు సాగుతో భూసారం పెరుగుతుందన్నారు.ఈ సాగుతో అధిక దిగులు సాధించవచ్చునని అన్నారు. రసాయనక ఎరువులు లేని నవధాన్యాలు సాగు ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలు పద్ధతి ప్రధానమైందన్నారు. నవధాన్యాలను సాగు చేయడం వల్ల నేలకు పునర్జీవం వస్తుందని, నేలగుళ్ళబారుతుందని, నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని వివరించారు. సర్పంచ్ గిడిజాల కామునాయుడు మాట్లాడుతూ గ్రామంలో రైతులు అందరూ తప్పకుండా నవధాన్యాలు వేయాలని తద్వారా పెట్టుబడి తగ్గించడమే కాకుండా దిగుబడులను పెంచుకోవాలని అన్నారు, తాను గత సంవత్సరం వేసి ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించానని వివరించారు, అందరూ తప్పకుండా నవధాన్యాలు వేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయాలని ఆయన కోరారు. సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ శిక్షకులు బి.సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులకు నవధాన్యాలు సాగుపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు,పురుగు మందులు వాడకం తగ్గించాలన్నారు.నవధాన్యాలు వేయడం వల్ల భూమి గుల్ల గా మారినీటిని బాగా పీల్చు కుంటుందన్నారు. తద్వారా రబీలో నీటి ఎద్దడికి పంట నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిడిజాల కామునాయుడు, మాజీ సర్పంచ్ ఏనుగుల శ్రీను ,పకృతి వ్యవసాయ మండల యాంకర్ ఎన్. సత్యవతి, సంతోషి, గేదెల సత్తిరాజు, పతిగుళ్ల హేమ, గెద్ద అప్పలనాయుడు, రవి, వేణు, రైతులు పాల్గొన్నారు.

# గడ్డి కుప్పలు దగ్ధం




**మక్కువ, మార్చి 11 ప్రభాతవార్త :**
మండలంలో వెంకట బైరిపురం గ్రామం సమీపంలో ప్రమాదవశాత్తూ పది గడ్డివాములు పూర్తి దగ్ధమయ్యాయి. గడ్డివాముల రైతులు ఎస్.కాశినాయుడు ఐదు, పైడిపి నాయుడు రెండు, బిక్కిరి వెంకటన్నబాబు ఒకటి, యండ మూరి త్రినాథరావు రెండు గడ్డివాములుగా గ్రామస్తులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సింది ఉంది.

# విజయనగరంలో దాహం కేకలు!

## - బురద నీరు సరఫరా - పట్టించుకోని అధికారులు
## - కలెక్టర్ గారూ... మీరైనా పట్టించుకోండి





**విజయనగరం కార్పొరేషన్, మార్చి 11 ప్రభాతవార్త :**
ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ పరిధిలో పైపులైన్లు లీకులు అవడంతో బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగు తోంది. గత రెండు నెలల నుంచి ఈ విధంగా మంచినీటి సరఫరా జరగడంతో కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు పరిధిలో ఉన్న సుమారు రెండు లక్షల మంది ప్రజలు తాగునీటి కోసం నానా తిప్పలు పడుతున్నారు. ముషిడిపల్లి వాటర్ వర్క్స్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సందర్శించి లోటుపాట్లను పరిశీలించారు. అయినప్పటికీ మంచినీటి సరఫరాలో ఏ మాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాలుగైదు రోజులకొకసారి మంచినీటి సరఫరా జరిగేదని, వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి డోకా లేకుండా ప్రజలకు అందిస్తున్నామని ఎప్పటికప్పుడు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రకటిస్తున్నారు. అయితే బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా గురించి ఆయన ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని నగర ప్రజలు అంటున్నారు. నగరంలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ పాలకవర్గ సభ్యులు దృష్టిసారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నగరంలో మంచినీటి సరఫరా ఘోరంగా ఉన్నప్పటికీ ప్రతిపక్షమైన టీడీపీ కూడా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముషిడిపల్లి, నెల్లిమర్ల వాటర్‌వర్క్స్ పరిధిలో ప్రధాన పైపులైన్ల లీకులు వల్ల లక్షలాది గ్యాలన్ల నీరు వృధాగా పోతోంది. అయినప్పటికీ నగరపాలక ఇంజనీ రింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలో మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోవడం అనేక విమర్శలకు దారితీస్తోంది. బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా కావడం వల్ల తాగలేని పరిస్థితి ఎదురవుతోందని నగరప్రజలు వాపోతున్నారు. ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ పరిధిలోని గోస్తనీనదిలో గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో బురదనీరు ఊటబావుల్లో చేరుతోంది. దీనివల్ల నీరు బురదమయంగా తయారవుతోంది. ఈ నీటినే సరఫరా చేయడం వల్ల ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఒకవైపు ఎండలు మండుతున్న తరుణంలో తాగేందుకు పనికిరాని నీటిని సరఫరా చేయడంవల్ల సురక్షితమైన నీటికోసం మినరల్‌వాటర్‌ను కొనుగోలు చేసుకుంటున్నారు. వాటర్‌వర్క్స్ నిర్వహణ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయకపోవడం విచారకరమని పలువురు విమర్శిస్తున్నారు. మంచినీటి సరఫరా గురించి నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గ సభ్యులు పట్టించుకోనందున కనీసం జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని నగరప్రజలు కోరుతున్నారు.

# భద్రతే కార్మికుని భవితకు పునాది : శర్మ




**గరివిడి, మార్చి 11 ప్రభాతవార్త :**
భద్రతే కార్మికుని భవితను నిర్ణయిస్తుందని ప్రతీ ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించాలని ఫేకర్ సిఈ ఎం.ఎస్.ఎస్.శర్మ అన్నారు. ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమలో జాతీయ భద్రతా దినోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిఈ శర్మ కార్మిక, ఉద్యోగులను ఉద్దేశించి ఉపన్యసించారు. ప్రతీ ఒక్కరూ సమయానికి విధులకు హాజరయ్యేందుకు గాను చివరి నిముషంలో భయలుదేరి త్వరితంగా వెళ్ళి ప్రమాదాలు కొని తెచ్చుకోవదన్నారు. ఫేకర్‌లో జీరో ప్రమాదాలు స్థాయికి తీసుకొచ్చామన్నారు. ఫేకర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫేకర్ ఉద్యోగులు, కార్మికులు భద్ర ప్రమాణాలు పాటించిన ఉత్తమ ఉద్యోగ, కార్మికులకు ఈ సందర్భంగా అవార్డు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నరసింహమూర్తి, ఫేకర్ రిటైర్ భద్రతాధికారి కె.వి.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, జి.ఎం.లక్కరాజు నారాయణమూర్తి, డిజిఎం రమణరావు, రెడ్డి బాస్కర్ భద్రతపై ప్రసంగించారు.

# పోలింగ్ కేంద్రాలు సర్వం సిద్ధం : ఆర్‌డిఓ



**బొబ్బిలి, మార్చి 11 ప్రభాతవార్త :**
పోలింగ్ కేంద్రాలు సర్వం సిద్ధంగా ఉన్నాయని బొబ్బిలి ఆర్‌డిఓ శేషశైలజ తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గజపతి నగరం, బొబ్బిలి నియోజక వర్గంలో 13 ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏవిధమైన ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిస్థాయి పరివేక్షణ ఉంటుందన్నారు. బొబ్బిలిలో 4536 ఓటర్లు ఉన్నారని, గజపతినగరం 3739 ఓటర్లు ఉన్నారన్నారు. ఒక పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒకకేంద్రానికి ఏపిఓ ఉంటారని ఇద్దరు ఓపిఓలు నియమించామన్నారు. ఆదివారం 9గంట నుంచి ఎన్నికల సామగ్రి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జోగారావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు : తహశీల్దార్



**శృంగవరపుకోట, మార్చి11 (ప్రభాత వార్త) :**
ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పక్కాగా ఏర్పాట్లు చేశామని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. శనివారం ఎస్.కోటలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 2,535 మంది పట్టభద్రులు ఓటును నమొదు చేసుకున్నారని ఈమేరకు నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఏదైనా ఓటరు గుర్తింపు కార్డును కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్‌పై గుర్తులు ఉండవని పోటీల్లో ఉన్న అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇక పోలింగ్ బూత్‌లో ఇచ్చిన పెన్‌ను మాత్రమే వాడాలన్నారు. బ్యాలెట్ పేపరులో అభ్యర్థి ఎదురుగా ఉన్న గడిలో మాత్రమే 1వ నెంబర్ వేయాలని, అలాకాకుండా 2, 3, నెంబర్లు వేస్తే ఓటు చెల్లదన్నారు. ఇక ఒకే అంకె ఇద్దరికీ వేసినా ఓటు చెల్లదని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం 37 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఇక పోలింగ్ కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు వద్ద తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర వసతులను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ నారాయణమ్మ, ఎస్ఐ తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన వ్యక్తి చిరంజీవిని ఎమ్మెల్సీగా గెలిపించండి



రామభద్రపురం, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలో శనివారం అర్హులైన ప్రతీ ఓటరు ఇంటికి వెళ్ళి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు 1పై ఓటు వేసి ప్రజాస్వామ్యన్ని మీరు కాపాడాలని బేబినాయన అందరినీ కోరారు. మన అభ్యర్థి నాలుగోడల వ్యక్తిత్వం కాదతను నాలుగు దిక్కుల అక్షర చైతన్యం మని చెప్పారు. అవినీతి అక్రమాల పాలన అంత మొదించండని అభ్యర్థించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ అందరూ భయం గుప్పెట నుంచి బయటకు రండి, అని ఓటర్లను కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు మాట్లాడుతూ 13న మన చిరంజీవిని గెలిపించి ఈ విపత్కర పరిస్థితిని అధిగమించడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు. బేబినాయన ప్రచారంలో ప్రెసిడెంటు, రవ్వా ఈశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ అభిమానులు పాల్గొని ప్రచారం జయప్రదం చేశారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారు

### – మాజీ మంత్రి కోండ్రు



రాజాం, మార్చి 11 ప్రభాతవార్త : ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాట సమర్థుడు, ఎందరో పట్టభద్రులను ఉన్నత స్థాయికి చేర్పించి సమస్యల పట్ల అవగాహన కలిగిన డాక్టర్. వేపాడ చిరంజీవిరావుకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి రాజాం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కొండ్రు మురళీమోహన్ శనివారం వివిధ ప్రైవేట్, ప్రభుత్వ స్కూళ్లలో పర్యటించి గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉద్యోగులను కలిసి తెదేపా బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో పాలనలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాకుండా, విదేశీ విద్యను ప్రోత్సహించ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కోటిన్నర మంది నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు టిడిపిని ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని, సీఎం జగన్మోహన్‌రెడ్డికీ బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం పరిశీలకులు గత్తులు సాయి, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకగా జరపాలి

### – డిప్యూటీ సీఎం వీడిక రాజన్నదొర



సాలూరు, మార్చి 11 ప్రభాతవార్త : సాలూరు నియోజకవర్గంలో ఉన్న వైఎస్‌ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు 13వ వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకగా పండగ వాతావరణంలో జరపాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గపార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎలక్షన్ కమిషన్ నిబంధనలను అతిక్రమించ కుండా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలన్నారు. ప్రతి గ్రామంలో, మండల ముఖ్య కార్యాలయాల్లోనూ, గ్రామపంచాయతీలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకగా నిర్వహించాలని వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్‌ఆర్ పార్టీ జిల్లా నాయకుడు దండి శ్రీనివాసరావు, ముత్యాలనాయుడు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిరావుకు ఓటెయ్యండి : కరణం శివరామకృష్ణ



గజపతినగరం, మార్చి 11 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారానికి శనివారం ఆఖరి రోజు కావడంతో ఆయన మండలంలోని రామన్నపేట, ముచ్చర్ల, కెంగువ గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేపట్టారు. పట్టభద్రుల ఓటర్లు వద్దకు వెళ్లి ఓటు కోసం అభ్యర్థించారు. నిరుద్యోగ యువత గొంతుక శాసనమండలిలో వినిపించాలంటే చిరంజీవిరావును శాసనమండలికి పంపించాలన్నారు. ఈ ప్రచారంలో ఆయన వెంట టీడీపీ నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లెంక సత్యనారాయణ, లెంక చిన్నంనాయుడు, కర్రి ఆదినారాయణ, జగ్గినేని సత్తిబాబు, కర్రి సత్యనారాయణ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్‌ను కలసిన అవనాపు విక్రమ్



విజయనగరం, మార్చి11 (ప్రభాత వార్త) : శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా పార్టీ అధిష్టానం అవనాపు విక్రమ్‌ని నియమించిన నేపథ్యంలో పార్టీ వియనగరం జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. మూడు జిల్లాల యూత్ వింగ్ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, పార్టీ పెద్దలకు అవనాపు విక్రమ్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడం లోనూ, రానున్న ఎన్నికలలో యువత ప్రధాన పాత్ర పోషించేవిధంగా సన్నద్ధం చేయడం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి విజయాన్ని చేకూర్చడంలో కార్యాచరణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్ విక్రమ్‌కి సూచనలు అందించారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా డిప్యూటీ మేయర్ ప్రచారం



విజయనగరం, మార్చి11 (ప్రభాత వార్త) : విజయనగరం ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ప్రచారానికి చివరి రోజు అయిన శనివారం ఉదయం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్‌లు రాజీవ్ స్టేడియం తదితర ప్రాంతాలలో వాకర్స్‌ను, క్రీడాకారులను, కోచ్‌లను కలసి పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు సీతం రాజు సుధాకర్‌కు వేయాలని అభ్యర్థించారు. పట్టభద్రుల ఓటర్ల దగ్గర నుంచి వీరికి అనూహ్య లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థిని విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మ ఒడి, విదేశీ విద్య లాంటి కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందిని పట్టభద్రులుగా తయారు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యతో పాటు, క్రీడా రంగానికి కూడా ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. క్రీడాకారులకు కావలసిన మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రోడ్ల అభివృద్ధి, స్టేడియంల అభివృద్ధి, వాటర్ ట్యాంకుల నిర్మాణం, నగరంలో పలు ప్రధాన జంక్షన్లో అభివృద్ధి, పార్కుల అభివృద్ధి లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పనితీరు తప్పక సీతంరాజు సుధాకర్‌ను పట్టభద్రులు గెలిపిస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సూరిబాబు, పైడితల్లి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యులు ఎంకెబి, ఆర్కే యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి





పార్వతీపురం, మార్చి 11 ప్రభాతవార్త : ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీవరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లు, పోలీసు, ఇంటర్మీడియెట్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకూడదని, పరీక్షాకేంద్రాలలలో మంచినీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు రవాణా సదుపాయాలు కల్పించాలని, ఉదయం 8 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరేవిదంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. 9 గంటల తరువాత పరీక్షా కేంద్రాంలోనికి విద్యార్థులను అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయవలసినదిగా పోలీసు శాఖను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్‌ల సంఖ్యను పెంచాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా పేపర్లు తీసుకొనివచ్చునపుడు, సమాధాన పత్రాలు తీసుకువెళ్లనప్పుడు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువచ్చుటకు అనుమతించకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో గల జెరాక్స్ సెంటర్లను మూనివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఒ.ఆర్.ఎస్.పేకెట్లు, మందులతో క్యాంపు ఏర్పాటుచేయాలని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరేలా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సులను నడపాలని తెలిపారు.

## ఎంఈఓ చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరణ





రేగిడి, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల ఎంఆర్‌సి కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, టిఎఫ్ టీచర్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పరిరక్షణ సమితి రేగిడి ఆమదాలవలస శాఖ అధ్యక్షులు వై.గణపతిరావు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.వి.ప్రసాదరావు చేతుల మీదుగా గోడపత్రిక, పాకెట్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వరప్రసాదరావు మాట్లాడుతూ ఈ సమితి జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం ఆనందకరమైన విషయం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమితి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలు మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వి.శ్యామసుందరరావు, గౌరవ అధ్యక్షులు ఎన్.జయరాజుబాబు, రాష్ట్ర సభ్యులు వి.పాపారావు, కోశాధికారి ఎన్.రాము, సహకార్యదర్శి పి.గోపి, ఎంఆర్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిరావును ఎంఎల్‌సిగా గెలిపించాలి

### – టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జున



నెల్లిమర్ల, మార్చి 11 ప్రభాతవార్త : పట్టభద్రులు విజ్ఞతతో వ్యహరించి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవరావును ఎంఎల్‌సిగా గెలిపించాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో పార్టీ నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి,కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ ఆధ్వర్యంలో చిరంజీవిరావుకు మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనా తీరు గురించి వేరే చెప్పునవసరం లేదని అన్నారు. జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీల్లో మెగా డిఎస్‌సి,జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు కాలేదని ఆయన ప్రశ్నించారు. పట్టభద్రులు విజ్ఞతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమయిందని అన్నారు. చిరంజీవిరావుకు ఓటేసి గెలిపిస్తే నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగరపంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకులు రెడ్డి వేణు, కాళ్ల రాజశేఖర్,కాళ్ల సత్యవతి, మద్దిల శ్రీను, పోలుబోతు సత్యనారాయణ, బొలే కృష్ణమూర్తి, నల్లి వెంకటరమణ, కంటుబోతు గౌరి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలకు ప్రత్యేక సెలవు

పార్వతీపురం, మార్చి11 (ప్రభాత వార్త) : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి శ్రీకాకుళంవిజయనగరంవిశాఖపట్టణం పట్టభద్రుల నియోజకవర్గానికి 13న ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలకు మార్చి 12, 13 తేదీలలో ప్రత్యేక సెలవు ప్రకటించినట్లు కలెక్టరు నిశాంత్ కుమార్ తెలియజేసారు. ఈ ప్రకటనలో తెలియజేసిన కార్యాలయాలు/ సంస్థలు/ పాఠశాలలకు ఎన్నికల ముందు రోజు (12.03.2023), పోలింగ్ రోజు (13.03.2023) స్థానిక సెలవు ప్రకటించబడిందన్నారు. స్థానిక సెలవు దినాల్లో జిల్లాలోని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు, అన్ని ఇతర కార్యాలయాలు /సంస్థలు యధావిధిగా పనిచేస్తాయని జిల్లా కలెక్టరు తెలిపారు. పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికలు, వీరఘట్టం, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర) సీతంపేట, జిల్లా పరిషత్ హైస్కూలు, భామిని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాలకొండ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కొమరాడ, ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్. స్కూల్, (బాలుర) భద్రగిరి, గుమ్మలక్ష్మీపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కురుపాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జియ్యమ్మవలస, జిల్లా పరిషత్ హైస్కూలు, గరుగుబిల్లి, డి.వి.ఎం.హైస్కూల్, బెలగాం, గవర్నమెంటు జూనియర్ కాలేజ్, పార్వతీపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కువ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతానగరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలిజిపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాలూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాచిపెంటలకు పోలింగు ముందు రోజు, పోలింగు రోజులలో సెలవు ప్రకటించినట్లు తెలియజేసారు.

## విజయనగరం యూత్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### – ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన



విజయనగరం, మార్చి 11 (ప్రభాతవార్త) : శనివారం డెంకాడ మండలం గుణుపూర్‌పేటలో విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరం, ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గుణుపూర్ పేట ఎంపీటీసీ బి.రామునాయుడు ప్రారంభించారు. రక్తదాన శిబిరానికి 25 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు సంవత్సరం పాటు ప్రమాద బీమా పాలసీ ఇచ్చారు. కార్యక్రమంలో మిమ్స్ హాస్పటల్ వైద్యులు నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. ఖరీదైన, ఉన్నత ప్రమాణాలు కలిగిన వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు. నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో జరిగాయి. ఎంపిటిసి బి.రామునాయుడు మాట్లాడుతూ ఎందరో పేదలు కార్పొరేట్ వైద్యానికి నోచుకోలేకపోతున్నారని, అలాంటి వారికి ఈ వైద్య శిబిరం ఒక వరమని పేర్కొన్నారు. వైద్యులు సేవాభావంతో వ్యవహరించి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారన్నారు. శిబిరాన్ని విజయనగరం యూత్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, విజయ్, రఘు, గుణుపూర్‌పేట గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియపై

## పార్టీ శ్రేణులకు డిప్యూటీ స్పీకర్ దిశానిర్దేశం



విజయనగరం, మార్చి11 (ప్రభాత వార్త) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా ప్రజల్లో ఉండేవిధంగా కష్టించి పనిచేయాలని రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం తన నివాసంలో పార్టీ జోనల్ ఇన్‌ఛార్జిలు, డివిజన్ కార్పొరేటర్లతో సోమవారం జరగనున్న పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఈ రెండు రోజులు గెలుపునకు ఎంతో కీలకమన్నారు. ఆ దిశగా కష్టించి పని చేయాలన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల షెడ్యూలు విడుదల అయిన దగ్గర నుంచి, అత్యధికంగా ఓటర్లు నమోదు ప్రక్రియ చేయించి విజయనగరం నియోజకవర్గమే ముందంజలో ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఆఖరి ఘట్టమైన పోలింగ్ ప్రక్రియలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. ఇలాంటి ఎన్నికలు పార్టీ శ్రేణులకు ఎంతో అనుభవం ఉందన్నారు. విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి ఉత్తరాంధ్ర పట్టభద్రులకు గాను 20 బూతులు ఏర్పాటు, ఐదు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో విజయనగరం మండలానికి సంబంధించి పట్టభద్రులు ఓటర్లకు గాను మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాలను కేటాయించడం జరిగిందన్నారు. మిగతా 18 పోలింగ్ బూతులను మహారాజా కళాశాల, మహారాజా సంస్కృత కళాశాల, కంటోన్మెంట్ హైస్కూల్, కస్పా హైస్కూల్లో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఎన్నికల ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలఅన్నారు. పోలింగ్ ప్రక్రియపై పరిజ్ఞానం గల ఏజెంట్లను నియమించాలన్నారు. మే 1వ తేదీ తరువాత ప్రతి డివిజన్లో తాను పర్యటిస్తూ గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, మహిళ విభాగంతో పాటు, ఆయా విభాగాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో తాను సమావేశం నిర్వహిస్తానన్నారు. వీరికి డివిజన్ కార్పొరేటర్లు సముచిత స్థానం ఇవ్వాల్సిన అవసరం కూడా ఉందన్నారు. తల్లి లాంటి పార్టీ కోసం పార్టీ శ్రేణులు కొంత సమయం కేటాయించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. పదవులు శాశ్వతం కాదు, పార్టీ ముఖ్యమన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తెరిగి పనిచేయాలన్నారు. పార్టీతోపాటు కార్యకర్తలు కూడా ముఖ్యమని, అందరినీ కలుపుకుంటూ పార్టీ పటిష్ట తకు కృషి చేయాలని అన్నారు. ఈ రెండు రోజులు వ్యక్తిగత పనులు పక్కన పెట్టి, పట్ట భద్రుల ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. పార్టీ జోనల్ ఇంచార్జ్ కోలగట్ల తమ్మన్నశెట్టి మాట్లాడుతూ ఎన్నికల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్లపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేని వారిని నియమించాలన్నారు. నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జోనల్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపుడాపు విజయలక్ష్మిలు మాట్లాడారు. ఈ సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్ సంఘం రెడ్డి బంగారునాయుడు, జోనల్ ఇన్‌ఛార్జిలు మామిడి అప్పలనాయుడు, ముద్దాడ మధు, బొద్దాన అప్పారావు, కంటుభుక్త తవిటి రాజు, రెడ్డి గురుమూర్తి, ముచ్చు శ్రీనివాసరావు, గుజ్జల నారాయణరావు, అల్లు చాణక్య, ఎవర్న కుమారస్వామి, కాళ్ల సూరిబాబు, తమ్ము, బాల బ్రహ్మారెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### – ఎంఈఓ విమలమ్మ



గజపతినగరం మార్చి 11 ప్రభాతవార్త : మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు వచ్చేనెల ఏడో తేద లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని ఎస్.విమలమ్మ కోరారు. ఈమేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రైవేటు పాఠశాలలో చేరేందుకు ప్రభుత్వము నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు ఉచితంగా పేదలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు తమ అప్లికేషన్లు ఆన్‌లైన్ ఈనెల 18 నుంచి ఏప్రిల్ ఏడో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు .సీట్లు కేటాయింపులో విద్యార్థి నివాసము నుండి స్కూలుకి దూరాన్ని లెక్కించి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రిజర్వేషన్లు వర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. అడ్మిషన్లకు సంబంధించిన సందేహాలకు 14417 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లు..!

### – సార్వత్రిక ఎన్నికలను తలదన్నేలా ప్రచారం..తాయిలాలు – ప్రధాన రాజకీయ పార్టీల పోటా పోటీ ప్రచారం





విజయనగరం కలెక్టరేట్,మార్ఛి 11 ప్రభాతవార్త : "ఒరే కన్నా ఇప్పుడు ఎలచ్చన్లు గట్రా ఏటైనా ఉన్నాయేట్రా..? "ఏం బాబాయ్ అలా అడుగుతున్నావ్..వచ్చే సంవత్సరం కదా ఎలక్షన్లు!" "ఆ ఏం లేదు మన పెసిడెంటు గోరు, వైస్ పెసిడెంటు, సెక్రెట్రీ, వాలంటీరు, ఎగస్పార్టీ నాయకులు ఇలా అందరూ రోజూ ఎవరో ఒకరు ఇంటికొచ్చి ఏవో స్లిప్పులు ఇస్తంద్రు అని అడిగాను"..'ఓహో అదా..అవి గ్రాడ్యుయేట్ ఎలక్షన్లు బాబాయ్ డిగ్రీ చదువుకున్నోళ్లు ఈ ఎలక్షన్లో ఓట్లేస్తారన్నమాట. మన ఇంట్లో కృష్ణ అన్నయ్య డిగ్రీ చదువుకున్నాడు కదా అందుకే ఇచ్చారు అదీ సంగతి.. ఓహో అలాగా.. అంటే ఈ నాలుగేళ్లలో ఒక్కసారి కూడా మన ఇంటి గుమ్మం తొక్కని నాయకులంతా వరస కడతంటే అనుమానమొచ్చింది.. సరే కన్నా ఉప్పుడర్థమయింది ఉంటానూ..!" ఇదీ పల్లెలు, పట్టణాల్లో కనిపిస్తున్న చిత్రం.. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు వార్డులు,సందులు,గొందులూ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యారు.తమ పార్టీ అభ్యర్థికి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పుణ్యమా అని ఏడాది తరువాత కనిపించాల్సిన రాజకీయ వేడి ఇప్పుడే కనిపిస్తోంది. ఎన్నడూ లేని విధంగా ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేస్తుండడంతో దాదాపుగా సాధారణ ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి మూడు జిల్లాల నుండి 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో పలు రాజకీయ పార్టీల మద్దతుతో బరిలో ఉన్నవారు కొందరైతే ఏ పార్టీకి సంబంధం లేని వారు మరికొందరున్నారు. అయితే ప్రధానంగా నలుగురి మధ్యనే ప్రధానంగా పోటీ నెలకొని ఉన్నట్లు తెలుస్తోంది. గడచిన ఎన్నికలలో టిడిపి మద్దతుతో బిజెపి తరఫున పివిఎన్ మాధవ్ పోటీలో నిలిచి విజయం సాధించారు. ఈ సారి కూడా బిజెపి ఆయననే బరిలో దింపింది.ఇక టిడిపి నుండి ఎకానమీ లెక్చరర్ వేపాడ చిరంజీవి,అధికార వైసీపీ నుంచి సీతంరాజు సుధాకర్,పిడిఎఫ్ నుండి డా.కోరెడ్ల రమాప్రభ తదితరులు బరిలో ఉన్నారు. వారంతా తమ అనుచరులు,మద్దతుదారులతో ఎన్నికల్లో విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. వీరంతా ఓటర్లందరినీ నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో మొబైల్ ఫోన్‌లకు సంక్షిప్త సందేశాల ద్వారా ఓటేయమని అభ్యర్థిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు రాజకీయ పార్టీలతో ఎలాంటి ప్రమేయం ఉండదు..కానీ ప్రధాన రాజకీయ పార్టీలు వీటికి రాజకీయ రంగులు పులిమేసాయి. సార్వత్రిక ఎన్నికలను తలదన్నేలా ప్రధాన పార్టీల ముఖ్యనేతలంతా రంగంలోకి దిగి పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఎలాగైనా గెలవాలని ఆయా పార్టీలు ప్రెస్టీజ్‌గా తీసుకుని పనిచేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటి నెక్స్ జరుగనున్న జనరల్ ఎలక్షన్స్‌కు స్ట్రాంగ్ హెచ్చరికలు పంపాలని ఉవ్విల్లూరుతున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను సెమీఫైనల్‌గా భావించి పని చేస్తున్న ఆయా పార్టీలు గెలవడానికి పలు అడ్డదారులు తొక్కుతున్నారన్న వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇతర అభ్యర్థులు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఎన్నికల తాయిలాలు సిద్ధం చేసుకుని 'ఆ' పనిలో బిజీగా ఉన్నట్లు కనపడుతోంది.

## నర్సింగ్ వృత్తితో ఆత్మ సంతృప్తి

### గీతం యు.కె నిపుణురాలు అనురాధ



రుషికొండ, మార్చి 11, ప్రభాతవార్త

నర్సింగ్ వృత్తికి వైద్య రంగంలో ప్రపంచ వ్యాప్తంగా అధిక డిమాండ్ ఉందని అదే సమయంలో మనిషి ప్రాణాలను కాపాడుతున్నామన్న ఆత్మ సంతృప్తి లభిస్తుందని యు కె లోని లండన్ రాయల్ బ్రాంప్టన్ వైద్యాలయం నిపుణురాలు అనురాధ భూపతిరాజు పేర్కొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో నర్సింగ్ వృత్తి అవకాశాలు అనే అంశంపై శనివారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నర్సింగ్ వృత్తిలో రాణించాలంటే అంకిత భావం రోగుల పట్ల సేవా నిరతి, చక్కటి భావ ప్రకటన సామర్థ్యం అవసరమని సూచించారు. దేశ విదేశాలలో నర్సింగ్ వృత్తికి గల అవకాశాలను ఆమె వివరించారు. గీతం కాంపిటెన్స్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మ్యాథ్యూ మాట్లాడుతూ నిరంతర అధ్యయనంతో పాటు నర్సింగ్ వృత్తిలో నైపుణ్యాల పెంపునకు నెట్‌వర్కింగ్ అవసరమన్నారు. కార్యక్రమంలో గీతం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి లక్ష్మయ్య డాక్టర్ బి స్పందన తదితరులు పాల్గొన్నారు.


## అంతర్జాతీయ సైన్స్ ప్రతికల నుంచి అవార్డులు అందుకున్న డా.కర్రి రామారావు



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ కర్రి రామారావు రెండు అంతర్జాతీయ సైన్స్ జర్నల్స్ నుంచి అవార్డులను వరించాయి. డాక్టర్ రామారావుకు జర్నల్ ఆఫ్ జువాలజీ, సైన్స్ విభాగం నుంచి ఒక అవార్డు ఉత్తరప్రదేశ్ జర్నల్ ఆఫ్ జువాలజీ నుంచి మరో అవార్డును అందుకున్నారు. ఈ అవార్డులు సైన్స్‌లో పరిశోధనలు చేసి కొత్త విషయాలను జర్నల్స్‌కు పంపించినప్పుడు డాక్టర్ రామారావు పర్యవేక్షణ చేసి అంతిమంగా ఫలితాలను నిర్ణయిస్తారు ఇలా ఈ సంవత్సరంలో అనేక ఆర్టికల్స్ పర్యవేక్షణ చేయడంలో మొదటి స్థానాన్ని అంతర్జాతీయంగా అందుకున్నారు. జీవవైవిధ్యం ఫిషరీస్ కాలుష్యం మొదలైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని ఈ అవార్డు గ్రహీతలను నిర్ణయించడం జరిగింది. ఈ అవార్డులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఇటువంటి అవార్డులు కళాశాలకు మంచి పేరు తెస్తాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, డాక్టర్ డి అప్పారావు, డాక్టర్ గోపి, రాజ్, డా.రత్నకరణ,డాక్టర్ పి ఆర్ వాణీ, డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, డా. డి అప్పారావు, డా.గోపి, రాజారావు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ రామారావుకు అభినందనలు తెలిపారు.

## సిఎస్ఐ ఆధ్వర్యంలో గీతంలో హ్యాక్ థాన్



రుషికొండ, మార్చి 11, ప్రభాతవార్త

కంప్యూటర్ సైన్స్ కోర్సు అభ్యసించే విద్యార్థులలో కోడింగ్ స్కిల్స్ నైపుణ్యాలను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా శనివారం కోడ్ వర్క్స్ పేరిట హ్యాక్ థాన్ పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఆర్ శిరీష మాట్లాడుతూ ఐటీ రంగంలో కోడింగ్‌కు గల ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులు సంబంధిత అంశాలపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాంగణ నియామక కాలంలో గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఎంపిక కావడానికి కోడింగ్ సామర్థ్యం లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాంగణ నియామకాలలో గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్దఎత్తున ఎంపిక కావడానికి కోడింగ్ సామర్థ్యం కారణమన్నారు. పోటీలలో భాగంగా విద్యార్థులకు కోడింగ్ క్విజ్ పోటీలు హ్యాకర్ ర్యాంక్ పోటీ ర్యాపిడ్ ఫైర్ పోటీని నిర్వహించారు. కోడింగ్ సమయంలో సమయానికి కారణమన్నారు. పోటీల్లో భాగంగా విద్యార్థులకు కోడింగ్ పై క్విజ్ ర్యాంకు పోటీని ర్యాపిడ్ ఫైర్ పోటీని నిర్వహించారు. కోడింగ్ సమయంలో సమయానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా టైమ్ మేనేజ్‌మెంట్ పై విద్యార్థులకు పోటీలు ఉపయోగపడ్డాయని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా గీతం విద్యార్థి విభాగం కన్వీనర్ డాక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ఐ అధ్యక్షుడు అభిజిత్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు జోగేశ్వర్ మురళీకృష్ణ ఉదయ్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

### స్పందించని జీవిఎంసి అధికారులు



జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

జీవిఎంసి పరిధిలో గల 25వ వార్డు రాజేంద్రనగర్‌లో హిందూ ముస్లింలకునికి ఎదురుగా 60ఏళ్ళ వయసు ఉన్న చెట్టుపక్కకు ఒరిగిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉందని నెలరోజుల కిందట జీవిఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారని ఇప్పటికి నెలరోజులలో 6సార్లు రిమైండర్లు కొట్టినా అధికారులు స్పందించలేదని రాజేంద్రనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ ఎన్ఎన్ మూర్తి ఆవేదనను వ్యక్తపరిచారు. ఆ చెట్టు ఎదురుగా ఉన్న ఇంటిపై పడిపోవడంగాని, చెట్టుకింద ఉన్న మనుషుల మీద పడినా ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, ఇప్పటికైనా జీవిఎంసి అధికారులు వెంటనే స్పందించి చెట్టు విషయంలో శ్రద్ధ తీసుకుని ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆకలితో అలమటిస్తున్న పేదలకు అన్నదానం



జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

బ్రిక్‌వాల్ డెవలపర్స్ కంపెనీ ఆధ్వర్యంలో కంచరపాలెం ప్రాంతాల్లోగల 200 మంది ఆకలితో అలమటిస్తున్న వారికి భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గసాడా జెన్నిఫర్, సిఒ ఎనుగంటి ధనరాజ్ మాట్లాడుతూ సంస్థ నుంచి ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి వారం జరుపుతామని, మా సంస్థ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మానవసేవే మాధవసే అని ముందకు వెళ్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని, అలాగే మధ్యతరగతి కుటుంబాలకు ఇల్లు కొనుక్కోవాలనే ఆశ ఉన్నవారికి వ్యక్తిగత ఇల్లును కేవలం ముప్పై ఐదు లక్షలకే ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మూర్తిజేమ్స్, పాస్టర్ జీవనసూర్య, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిలకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాను



జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే బిసిలకు న్యాయం జరిగేంతవరకు పోరాడతానని జాతీయ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకుడు కొణతాల శ్రీనివాస్ తెలిపారు. ప్రచారానికి ఆఖరిరోజైన శనివారం సాయంత్రం విశాఖలో జ్యోతిరావుపూలే విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించి ప్రచారంను ముగించారు. ఈ సందర్భగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా మొదలుపెట్టి మొత్తం 35 నియోజకవర్గాలు తిరిగి ప్రతి నియోజకవర్గంలోని పట్టభద్రులను కలిసి మద్దతు కోరానన్నారు.అదే సమయంలో ప్రజాసమస్యలు, సామాజిక సమస్యలు తెల్సుకున్నానన్నారు. హ్యూమన్‌రైట్స యాంటీ క్రైమ్ అసోసియేషన్, పలు ప్రజా సంఘాలు, న్యాయవాదులు, ప్రైవేటు టీచర్ల నుంచి విశేష మద్దతు లభించిందని తెలిపారు. అందరి సహకారంతో విజయవంతంగా ప్రచారం ముగించినట్టు తెలిపారు. బిసిలందరినీ ఏకం చేసి ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో బిసి అభ్యర్థిగా తకు ద్దతు తెలిపి విజయానికి సహాయరించాలని జో ్యతిరావుపూలే విగ్రహానికి కరపత్రం సమర్పించానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పిసిసి బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీనివాస్, బిసి నాయకులు ఆలేటి హేమలత, సిహెచ్ వెంకటేశ్వరరావు,కోట రమేష్, కొణతాల రాధ, పి.సత్యనారాయణచారి, ఎం.శ్రీనివాస్, గంగాధర్, ఎంపైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహ భరితంగా కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



విశాఖపట్నం, మార్చి 11,ప్రభాతవార్త

కళాకారుల క్రికెట్ ఉత్సాహంగా జరుగుతోంది వైజాగ్ ఆర్టిస్ట్స్ క్రికెట్ సత్ గీత్ క్రియేషన్స్ శ్రీ విష్ణు స్కూల్ సంయక్త ఆధ్వర్యంలో జ్ఞానాపురం, సోపియా జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజైన శనివారం సెమీ ఫైనల్ పోటా పోటీగా జరిగింది. గణేష్ రథో, రెడ్డెం యాదకుమార్ లా సారధ్యం వహించిన కార్యక్రమంలో సినీ స్టార్ మేకర్ ఎల్ సత్యానంద్,పైడా కృష్ణప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వైజాగ్ రైటర్స్ అకాడమి చైర్మన్ వి వి రమణమూర్తి, ఆధ్యాత్మికవేత్త ఎస్ ఫణిస్వామి, భూమాత ఈడీ కిరణ్, సంగీత కళాకారులు గౌరవ అధ్యక్షులు కోణతాల రాజు, అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు క్యాలు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**నేడే ఫైనల్ ఫోటీలు:**

ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు రెడ్ హిల్స్ (నాంచారయ్య) డాల్ఫిన దాన్స్ (జనార్ధన్) జట్లు ఫైనాల్స్‌లో తలపడనుంది అని తెలిపారు.

## వాడు ఎవడు సినిమా సక్సెస్ మీట్



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

వాడు ఎవడు సినిమా సామాజిక స్ృహ కలిగిన చిత్రం అని ధియేటర్ విజిట్లో ఏపీ మా ప్రెసిడెంట్ ఎఎం ప్రసాద్ అన్నారు. అఖిల నాయక్ హీరో హీరోయిన్లుగా రాజ్‌కుమార్ బాబుదేవ్, ఆంజనేయులు, శివ యువన్ ప్రధాన పాత్రదారులుగా ఎన్.శ్రీనివాసరావు దర్శకత్వంలో స్క్రీన్ ప్లే కథా మాటలు రాజశ్రీ పాణిగ్రహి అందించిన చిత్రం వాడు ఎవడు చిత్రం అన్ని అన్నారు. విడుదలైన అన్ని సెంటర్లలోను విజయ దంకా మ్రోగించి చిత్ర యూనిట్ నగరంలో స్థానిక వెంకటేశ్వర ధియేటర్‌కు విచ్చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏఎం ప్రసాద్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రధానంగా యూత్ వర్గాల వారు చూడవలసిందని సామాజిక స్ృహకలిగి యదార్థ సంఘటన ఆధారంగా చిత్రికరించిన చిత్రమని నిర్మించిన దర్శక నిర్మాతలను అభినందించారు.

## నేడు భువనేశ్వరి అమ్మవారికి గాదిచెట్టు పత్రితో అదివాస మహోత్సవం



జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

ఓం భునేశ్వరీ సంస్థాన్ ట్రస్టు (శ్రీభువనేశ్రఈదేవి ఆరాధనా పీఠం మణిపురం, చెల్లయ్యమ్మతోట చాతపాలెం గ్రామం ఆరిపాక పంచాయతీ, సబ్బవరం మండలంలో ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం శ్రీభువనేశ్వరీ అమ్మవారికి గాదిచెట్టు పత్రితో అధివాసమహోత్సవంను నిర్వహించనున్నట్టు ఓం భువనేశ్వరీ సంస్థాన్ ట్రస్టు నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు.అమ్మవారికి పంచమి, స్వాతి నక్షత్రం, శుభయోగాన గాదిచెట్టు పత్రితో అధివాస మహోత్సవంను జరిపేందుకు దివ్యజ్ఞులైన పండితులు, పెద్దలు నిర్ణయించారన్నారు. భక్తులు యధావిధిగా అమ్మవారికి మంగళస్నానము, దివ్య పంచామృతములతోను, పాలు, తదితర కర్పూరాది సుగంధి, గంధాదులతో చేయించి అలంకరణ చేసి అర్చనాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేయించి అమ్మవారి ఆశీస్సులు పొందడానికి భక్తులంతా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. పూజలకు విచ్చేసే భక్తులు చీర, జాకెట్టు, పసుపు, కుంకుమ తదితర పూజాసామగ్రితో విచ్చేసి భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## 31న శ్రీశివసాయి సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

శ్రీ శివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన 15వ సినీ సంగీత విభావరిని ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సాయంత్రం 5.30 గంటల నుంచి సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు, గాయకులు వి.ఎం.గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఘంటసాల, సుశీల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంలు పలు చిత్రాల్లో ఆలపించిన మధుర గీతాలను సంస్థ సభ్యులు వి.బంగార్రాజు, వి.ఎం.గోపాలరావు, మహమ్మద్‌ఖాన్, యాదగిరిరెడ్డి, పి.మహాదేవ మూర్తి టి.పార్థసారధి, బొమ్మిడి సత్యనారాయణ, శ్యామ్‌సుందర్, యం.కనకారావు, టిఎస్ఆర్ మూర్తి, యంవిఆర్‌మూర్తి, సంతోష్, వి.వాసంతి, జె.శ్వేత, లోకేష్మసాత్విక, గీత, మనుపల్లి, సావిత్రి, జాస్మిన్‌లు మధురంగా ఆలపిస్తారని సంస్థ వ్యవస్థాకులు, గాయకులు వి.ఎం.గోపాలరావు తెలిపారు.

## పరవాడలో జిల్లా గ్రామ పంచాయితీ అధికారిణి

### చెత్తతో సంపద తయారీ కేంద్రం పరిశీలన



పరవాడ, మార్చి 11, ప్రభాతవార్త


చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని మరింత మెరుగ్గా నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనకాపల్లి జిల్లా గ్రామ పంచాయితీ అధికారిణి శిరీషారాణి శనివారం డిజిపిఒ శిరీషారాణి ఆకస్మికంగా పరవాడ చేరుకుని గ్రామంలో పారిశుద్యం తీరును పరిశీలించి, అక్కడ నుండి వెళ్లి చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ తడిచెత్త, పొడి చెత్త వేరుచేయుట, వర్మి కంపోస్టు తయారీ ఏ రకంగా చేస్తున్నారు వంటి విషయాలతో పాటు షెడ్డు పరిశరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావుకు షెడ్డును మరింతగా అందంగా తీర్చిదిద్ది ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్య లోపం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్‌ను సమయాన్ని చేసేవిధంగా చర్యలు చేపట్టి నిరంతరం వాటిపై పర్యవేక్షించాలని సూచించారు. డిజిపిఒ శిరీషారాణి వెంట అనకాపల్లి జిల్లా గ్రామ పంచాయితీ కార్యాలయం పర్యవేక్షకులు కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆటో నుంచి జారిపడి మహిళ మృతి

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త

ముడసర్లోవ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఓ మహిళ ఆటో నుండి జారిపడి మృతిచెందింది. ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు అందించిన వివరాలు మేరకు రవీంద్రనగర్ ప్రాంతానికి చెందిన ఆకుల చంద్రమ్మ(52) ధారపాలెంలో భోజన ప్లేట్లు తయారు చేసే షాపులో పనిచేస్తుండేది. రోజు వారి లాగే శనివారం పెదగదిలి జంక్షన్ వద్ద ఆటో ఎక్కి ప్రయాణిస్తుండగా ముడసర్లోవ పార్కు ఎదురుగా ఉన్న బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆటోకు గేదలు అడ్డురాడంతో వేగంగా వెళ్తున్న ఆటోను డ్రైవరు ఒక్కసారిగా బ్రెకు వేశాడు. దీంతో ఆమె ఆటో నుండి జారిపడి డివైడర్‌ను ఢీకొంది. వెంటనే ఆమెను వాహనదారులు సహాయంతో దగ్గరలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. బలమైన గాయం తగలడంతో ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## అనాథ బాలబాలికలతో మమేకమైపోయిన విద్యార్థులు



జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

అనాథ బాలబాలికలతో ఓ రోజంతా విద్యార్థినీ, విద్యార్థులతో మమేకమై అన్న, అక్కా, చెల్లి తమ్ముడు అంటూ వారిని సంతోష సాగరంలోనింపేశార. అనాధ బాలక పుట్టినరోజు సైతం అప్పటికప్పుడు కేక్ తెచ్చి వేడుకలు నిర్వహించారు. ప్రపంచాన్ని మర్చిపోయి వారితో గడిపారు. రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్‌ట్రాక్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వైజాగ్‌పకపుల్స్ సహకారంతో లీనా చారిటబుల్‌ట్రస్టులో చిన్నారుల ఆరంభం శనివారం వివిధ సహాయ కార్యక్రమాలు చేపట్టారు. న్యూట్రిషన్ ఫుడ్ అనాధ బాలబాలికలకు భోజనం ఏర్పాటు, అనాథాశ్రమంలో కావాల్సిన వసతుల గురించి ఆరాతీయగా ఐదులీటర్ల ప్రెజర్ కుక్కర్ రెండుఏడు లీటర్ల ప్రెజర్ కుక్కర్ రెండు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ చైర్‌పర్సన్ ఆర్‌టిఎన్ ఆశాజాస్తి, చైర్‌పర్సన్ ఆర్‌టి ఎన్ నిత్యజాస్తి, ప్రెసిడెంట్ ఆర్టీ ఎన్‌జిబి వివిఎస్ ప్రవీణ్, సెక్రటరీ ఆర్‌టిఎన్ శంకర్‌పవన్, ఎన్‌టిటి వైస్‌ప్రెసిడెంట్ తోటశ్రీరామ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ పెట్టే ప్రలోభాలు, ఇచ్చే డబ్బులకు లొంగే సంస్కృతి మనది కాదు

### తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

అక్షర క్రమంలోనే కాదు అంతరిక్ష పరిశోధన వరకూ అగ్రగామిగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత దుస్థితికి సజీవ సాక్ష్యాలుగా నిలిచిన మనం కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది అధికార పార్టీ పెట్టే ప్రలోభాలు ఇచ్చే డబ్బులకు లొంగే సంస్కృతి మనది కానప్పటికి అందరం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన సమయం అని నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ మం త్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. 2024లో రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఎన్నికలకు బీజం వేసే ఈ క్రతువులో మేధావులైన పట్టభద్రులు చారిత్రక నిర్ణయం తీసుకుంటారని బలంగా నమ్ముతున్నాను తెలుగుదేశం పార్టీ బలపరిచిన విద్యాధికులు ప్రొఫెసర్ వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి రాష్ట్ర పునర్వైభవానికి సహకరిస్తారని ప్రార్థిస్తున్నాను. ఉత్తరాంధ్ర ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులు వ్యాపారవేత్తలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై శాసనమండలిలో గట్టిగా వినిపించగల సమర్థులు మన చిరంజీవిరావు మన ప్రాంత సమస్యలపై చట్టసభలో గళమెత్తే అవకాశాన్ని ప్రొఫెసర్ చిరంజీవిరావు కల్పించాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను, తెలుగుదేశంకు మద్దతు ఇచ్చి రాష్ట్ర భవిష్యత్ కోసం నిరంతరం తపించి శ్రమించే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలోపేతం చేద్దాం అని వివరించారు.

## ఎమ్మెల్సీ సుధాకర్‌ను గెలిపించండి

### ఎంపీపీ గొర్లె సూరిబాబు



అనకాపల్లి, మార్చి 11 ప్రభాతవార్త

అనకాపల్లి మండలంలో గల వెంకుపాలెం, సీతానగరం తగరంపూడి, మెట్టపాలెం, గ్రామ సచివాలయలను మండల ప్రాథమిక పాఠశాలలోని పట్టభద్రులని వైఎస్ఆర్సీపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యం ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ప్రతి సచివాలయం ఉద్యోగులను ఉపాధ్యాయులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని గ్రామంలో ఉన్న ప్రతిఒక్క పట్ట భద్రులను అభ్యర్థించారు. అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వల్లే సంక్షేమం, అభివృద్ధి అవుతుంది అన్నారు. సీతంరాజు సుధాకర్ గెలుపు అభివృద్ధి అవుతుంది అన్నారు. సీతంరాజు సుధాకర్ గెలుపు అభివృద్ధికి మలుపు అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైస్ ఎంపీపీ అయితే ఆనందరాము, రాపేటి నాగేశ్వరరావు, సుంకర చంటి, బాధపు తాతారావు, యాదగిరి అప్పారావు, జంపన శివాజీవర్మ, ఆంధ్ర ప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొలమరశెట్టి నరసింగరావు సచివాలయ కన్వీనర్ వీసరపు నాయుడు, పెద్దాడ రామ్‌శంకర్, నార పిన్ని ప్రసాద్, మొల్లి అప్పారావు అంజిలిని రాజశేఖర్ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళలకు విటమిన్ డి పరీక్షలు

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త

మహిళ దినోత్సవం పురష్కరించుకొని ఆదివారం స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ వద్ద ఉన్న సేవస్ఫూర్తి భవన్‌లో అపోలో డయాగ్నొస్టిక్ విటమిన్ డి పరీక్షలు నిర్వహించనున్నట్లు సేవస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు తెలిపారు. 1850 రూపాయులు విలువ చేసే విటమిన్ డి పరీక్ష కేవలం 199 రూపాయులకే చేయునున్నట్టు తెలిపారు. మహిళలకు ఈ పరీక్ష ఎంతో అవసరమని, ఎముకలకు సంబంధించిన ఈ పరీక్ష చేయించేకోవడం వల్ల వాటి సామర్థ్యం తెలుసుందని, భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చునని నిర్వహాకులు తెలిపారు. అదేవిధంగా ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రావిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే సూచనప్రాయంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) శ్రీమతి సింగవరపు సావిత్రి, డి.నెం.53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013. 2) శ్రీ సింగవరపు శ్రీనివాసరావు, డి.నెం.53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది. 28.02.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 61,55,613.08/- (అక్షరాల అరవై ఒక్క లక్షల యాభై ఐదు వేల ఆరు వందల పదమూడు రూపాయలు మరియు ఎనిమిది పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.03.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.**

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క లిమిట్స్, యల్లపువారితోట, భానునగర్, మద్దిలపాలెం గ్రామము, సర్వే నెం.46/3, పాత డోర్ నెం.55-18-82/1, న్యూ డోర్ నెం.54-12-34/2 నందు 85 చ॥గ॥ లేదా 71.20 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ కలిగిన ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావత్తు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు; దక్షిణం: కె.వెంకటేశ్వరరావుకు చెందిన ఇల్లు; పడమర: అబ్దుల్ రహమాన్‌కు చెందిన ఇల్లు; ఉత్తరం: కెయస్ ప్రకాష్‌రావుకు చెందిన ఇల్లు. | రిజర్వు ధర: రూ. 76,50,000 /- (అక్షరాల డబ్బై ఆరు లక్షల యాభై వేల రూపాయలు). ధరావత్తు: రూ. 7,65,000/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 50,000/- (అక్షరాల యాభై వేల వేల రూపాయలు) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 10.03.2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం



यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రావిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు)/హామీదారు(లు): (1). M/s. సాయి బాలాజీ సెక్యూరిటీ సర్వీసెస్, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార ఉడా కాలనీ, విశాఖపట్నం-530018. (2) పేడాడ నరసింగరావు, తండ్రి: పేడాడ లచ్చయ్య, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార ఉడా కాలనీ, విశాఖపట్నం-530018, (3) సువ్వారి శశికళ, భర్త: సువ్వారి సత్యనారాయణ, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార ఉడా కాలనీ, విశాఖపట్నం-530018, (4) పేడాడ రమణ కుమారి, భర్త: పేడాడ నరసింగరావు, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార ఉడా కాలనీ, విశాఖపట్నం-530018, (5) సువ్వారి వరలక్ష్మి, భర్త: సువ్వారి సత్యనారాయణ, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార తఉడా కాలనీ, విశాఖపట్నం-530018, (6) ఉప్పాడ సంధ్య, భర్త: ఉప్పాడ రమేష్, డి.నెం. 39-27-40/10/18, 2వ అంతస్తు, మాధవధార ఉడా కాలనీ, విశాఖపట్నం-530018 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది. 28.02.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 1,31,66,576-29 పై. (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఐదు వందల డబ్బై ఆరు రూపాయలు మరియు ఇరవై తొమ్మిది పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.03.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు ప్రజానీకానికి నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.**

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| ఆస్తి నెం-1: శ్రీమతి సువ్వారి వరలక్ష్మి పేరునగల ఆస్తి: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం. 19 (పాత), సర్వే నెం. 166/3 నందు 242 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం (223 చ॥గ॥ వాల్యూషన్ ప్రకారం). హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎస్. జగన్నాథరావు ఆస్తి, పడమర: ఎస్. సాంబశివరావు ఆస్తి, ఉత్తరం: ఎ. హరికృష్ణ ఆస్తి. | రిజర్వు ధర: రూ. 34,85,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు). ధరావత్తు: రూ.3,48,500/- (అక్షరాల మూడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 34,900/- (అక్షరాల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల రూపాయలు) |
| ఆస్తి నెం-2: లేటు శ్రీ సువ్వారి సత్యనారాయణ పేరునగల ఆస్తి (చట్టబద్ధవారసులైన నెం. 3 నుండి 6): విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఒ (లంకెలపాలెం ఎస్ఆర్ఒ), పరవాడ మండలం, కస్నూరు గ్రామ పంచాయితీ, కస్నూరు గ్రామం, సర్వే నెంలు. 83/14, 15, 16, 22 & 23, ప్లాట్ నెంలు. 14 & 5 నందు 850 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 4 మరియు ప్లాట్ నెం. 15, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 6 మరియు ప్లాట్ నెం. 13, ఉత్తరం: 25 అ॥ వెడల్పు రోడ్డు. | రిజర్వు ధర: రూ. 46,00,000/- (అక్షరాల నలభై ఆరు లక్షల రూపాయలు). ధరావత్తు: రూ.4,60,000/- (అక్షరాల నాలుగు లక్షల అరవై వేల రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 46,000/- (అక్షరాల నలభై ఆరు వేల రూపాయలు) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 10.03.2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## అభివృద్ధికి ఓటు.. అవినీతికి ఓటు

### ఓటు వేసే ముందు ఆలోచించండి? : బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి



గూడెంకొత్తవీధి మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల ఓటు అభివృద్ధికా? అవినీతికా? పట్టభద్రులందరూ ఒకసారి ఆలోచన చేసి ఓటు వేయాలని బీజేపీ ఉపాధ్యక్షులు చిరంజీవి ఓటర్లను ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనే పదం దివాళా తీసిందని అందులో ఉత్తరాంధ్ర జిల్లాలు వెనకబాటుకు గురి కాకూడదని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ ఉత్తరాంధ్ర నుండి కేంద్ర ప్రభుత్వానికి సమన్వయకర్తగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను హామీలను నిర్దిష్ట కాలవ్యవధిలోనే పూర్తి చేయగలిగారని చిరంజీవి వాఖ్యానించారు. నిరుద్యోగుల ఉన్నత విద్య చదవాలను కునేవారికి ఇంత వరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చెయ్యలేకపోయారని ఉత్తరాంధ్రలో అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని వాటన్నింటినీ సాధించుకోవాలంటే బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌ను పట్టభద్రులు గెలిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మేనిఫెస్టోలో హామీలు ఉద్యోగులకు గాని యువతకు గాని ఇప్పుడు వరకు కొన్ని పార్టీలు ప్రకటించకుండా ప్రచారం నిర్వహిస్తున్నారని అటువంటి పార్టీలవలన ప్రమాదం పొంచి ఉందని ప్రధానంగా ఉద్యోగులు సిపిఎస్ రద్దు హామీ అలాగే ఉపాధ్యాయుల ఏకీకృత విధి విధానాలకు కేంద్రం మద్దతు ప్రకటించినట్టు ఎందుకు ఇంతవరకు ప్రకటించలేదని ఉద్యోగులు నిలదీయాలని చిరంజీవి అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని సక్రమంగా అమలయ్యేలాగా అన్నిటిని అమలు చేయగలిగే సత్తా ఉన్న నాయకుడు ఎన్నుకోవాలని ప్రకటించారు.

## మోసపూరిత రాజకీయాలకు అలవాటుపడింది తెదేపానే : జెడ్పీటీసీ గిరిబాబు



గొలుగొండ, మార్చి 11 ప్రభాతవార్త

ఏఎల్ పురంలో అయ్యన్న పాత్రుడు అధికార పార్టీ అభ్యర్థి సుధాకర్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించిన దానికి ప్రతిస్పందనగా గొలుగొండ జడ్పిటిసి గిరిబాబు స్పందిస్తూ మోసపూరిత రాజకీయాలకు అలవాటుపడిన తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, పరోక్షంగా కార్పొరేట్ స్కూళ్లకు రాష్ట్ర విద్యారంగాన్ని తాకట్టు పెట్టినప్పుడు కనీసం నోరు ఎత్తకుండా, ముఖ్యమంత్రి నాడు నేడుతో విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రక్షాళన చేసి, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నందుకు అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి సుధాకర్‌కు ఓటు వేయాలని అన్నారు. నాడు నిమ్మకు నీరెత్తనట్లున్న మాజీమంత్రి గమనించాల్సిన విషయం రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న దేశంలోనే ఎక్కడ లేని విధంగా నాడు నేడు స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, యూనిఫాంలు, షూస్, ఉచితంగా ఇచ్చి, జగనన్న విద్య దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి లాంటి పథకాలతో రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూవుంటే, తమకు ఓటు వేయమని గ్రాడ్యుయేట్స్‌ను అభ్యర్థించడానికి వచ్చి ఏవిధమైన సాకు దొరక్క రాష్ట్రంలో విద్యా రంగం చచ్చుబడిపోయిందనీ, విద్యారంగానికి నష్టం వాటిల్లే ప్రమాదముందని లాంటి అబద్దాలు చెప్పి ఉపాధ్యాయుల్లో ఏవో లేని పోని అపోహలు సృష్టించి, సచివాలయ ఉద్యోగులకు వలవేసే కొత్త పల్లవి అందుకొని తమ రాజకీయ ఉనికి కోసం ఓట్లు దండుకొనేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో రాష్ట్ర ప్రజలను, విద్యార్థులను, ప్రభుత్వ ఉపాధ్యాయులను మోసగించడం ఇప్పటికీ ఇంకా మర్చిపోలే దన్న విషయం మాజీమంత్రి గమనించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రులు అవకాసవాద రాజకీయాలను గమనించలేనంత అమాయకులు కాదనీ, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ విద్యను అభివృద్ధి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న బలపరచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతమ్ రాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మేజారిటీతో గెలిపించబోతున్నారని నాలుగు రోజులు ఆగితే ఈ విషయం అర్థమవుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పరిపాలనకు అమూల్యమైన మద్దతును అందించాలని గొలుగొండ మండలంలోని పట్టభద్రులందర్నీ కోరుతున్నానని తెలిపారు.

## అప్పయ్యనగర్‌లో భూ సమేతునికి సహస్ర దీపాలంకరణ సేవ



మాధవధార, మార్చి 11 ప్రభాతవార్త

విశాఖ అప్పయ్యనగర్ వద్ద శ్రీ భూ సమేత విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవ, ఉంజల్ సేవ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు నారాయణ సేవ నిర్వహించారు. సాయంత్రం నుండి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానాచారి నంబాల సింహం, ఆలయ కార్యనిర్వహణ అధికారి, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## మాతృభూమిపై మమకారం రూ.లక్షతో సిసి రోడ్డు



కూనవరం, మార్చి 11, ప్రభాతవార్త

ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదంటారు పెద్దలు. మాతృభూమిపై మమకారంతో, రాళ్ళు, గుంతలతో నిండి ఉండే ఓ అంతర్గత రహదారి అభివృద్ధికి ఒక ఉపాధ్యాయుడు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన పాయం కన్నారావు, వారి సతీమణి కుమారి ఇరువురు వృత్తి రీత్య ఉపాధ్యాయులు. కన్నారావు మాస్టర్ శ్రీరాంపురం ఎంపిపిఎస్ పాఠశాలలోను, వారి సతీమణి కుమారి రేపాక కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆర్కూరులోని వారి ఇంటి నుండి ప్రధాన వీధికి వెళ్ళే 40 మీటర్ల పొడవున ఉన్న అంతర్గత వీధి నడవటానికి సైతం వీలులేకుండా పోయిందని దీంతో కన్నారావు మాస్టర్ వారి సొంత డబ్బులు రూ.లక్ష వెచ్చించి, వీధి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మెటల్ పరిచి 40మీటర్ల పొడవున కాంక్రీట్ చేయించారు. పంచాయితీరాజ్ శాఖ అధికారులు చేయించాల్సిన పనిని కన్నారావు మాస్టర్ గ్రామ అభివృద్ధిలో నేను సైతం అంలూ లక్ష రూపాయలు వెచ్చించి రహదారిని బాగుచేసి సాటివారికి ఆదర్శంగా నిలిచారు. కన్నారావు మాస్టర్ కృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. కన్నారావు మాస్టర్ యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలోను మండల ప్రధాన కార్యాదర్శిగా పనిచేస్తూ సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కన్నారావు మాస్టార్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరు తమవంతుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం-అభివృద్ధికి బాటలు వేద్దాం

### వైసిపి సీనియర్ నాయకుడు కంకిపాటి గిరిప్రసాద్



గూడెంకొత్తవీధి మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని జీకేవీధి వైసీపీ మండల నాయకుడు కంకిపాటి గిరిప్రసాద్ పట్టభద్రుల ఓటర్లను కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవిల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలలో కూడా అధికారులు ప్రజాప్రతినిధులు పర్యటించటం జరిగిందని ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని అభివృద్ధికి బాటలు వేయటం జరుగుతుందని ఇటువంటి తరుణంలో ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి పొందటానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన ఆర్డిఓ




మాడుగుల మార్చి 11 ప్రభాతవార్త

ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర శాస నమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను నర్సీపట్నం ఆర్డిఓ హెచ్‌వి జయరాం శనివారం మాడు గుల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి స్థానిక తహశీల్దార్ పివి రత్నం ఇతర సిబ్బందితో చర్చించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి పోలింగ్ నిర్వహణపై పలు సూచనలను చేశారు. మాడుగులలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా మాడుగుల 159 పోలింగ్ కేంద్రంలో 775 మంది, 160 పోలింగ్ కేంద్రంలో 731 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో మొత్తం 1506 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తహశీల్దార్ పీవీ రత్నం తెలిపారు. పి.సత్యనారాయణ, ఎన్నికల సీనియర్ సహాయకులు వి.పూర్ణయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వై వెంకటేష్, వీఆర్వోలు భరద్వాజ్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావు గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

### ఇంటింటి ప్రచారంలో అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, మార్చి 11 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపిం చాలని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీడీపీ మహిళల తో కలిసి ఇంటింటికీ ప్రచారం చేస్తూ దూసుకు పోతున్నాన న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ప్రచారం చేశారు.

## చేనేతల నాయకుడును కించపరచడం లోకేష్‌కు తగదు

### పద్మశాలి చేనేతల విభాగం అల్లూరి జిల్లా అధ్యక్షులు : గెడ్డం నరసింగరావు



అరకులోయ, మార్చి 11 ప్రభాతవార్త

రాష్ట్ర ఆప్కో చైర్మన్ చేనేతల విభాగ నాయకుడు గంజి చిరంజీవిని కించపరిచే విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు నారా లోకేష్ మాట్లాడటం తగదని పద్మశాలి చేనేతల విభాగం అల్లూరి జిల్లా అధ్యక్షుడు గెడ్డం నరసింగరావు అన్నారు. శనివారం అరకు లోయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతల విభాగం నాయకుడు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిని కించపరిచే విధంగా నారా లోకేష్ మాట్లాడటం తగదన్నారు. అసలైన చేనేత ద్రోహులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌నని ఆయన పేర్కొన్నారు. చేనేత వర్గాలను చులకనగా మాట్లాడడం సమంజసంగా లేదన్నారు. అధికారం పదవులు కోల్పోయిన చంద్రబాబు, నారా లోకేష్ మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. చేనేత వర్గాలకు ప్రతినిధిగా ఉన్న వ్యక్తిని పరుష పథజాలంతో కించపరచడం దారుణమని అన్నారు. 2014 నుండి 2019 వరకు తండ్రి కొడుకులు చేనేత లకు ఏం ఉద్ధరించారో తెలియజేయాలన్నారు. లోకేష్‌కు మంగళగిరి అని పలకడం కూడా రాదని అటువంటి వ్యక్తి తమ నాయకుడిని కించపరచడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ఆప్కో చైర్మన్‌గా తమ నాయకుడు గంజి చిరంజీవి పగ్గాలు చేపట్టిన 35 రోజులకే మీ హయాంలో మూలని పడివున్న చేనేత సహకార సంఘాలను. ఆప్కో షోరూంలను సందర్శించి వాటిని అభివృద్ధి చేసి, చేనేతలకు మేలు చెయ్యాలనే దృఢ సంకల్పంతో ముందుకి వెళ్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా 2014లో, 2019లో 5 వేల చిల్లర ఓట్లు తేడాతో ఓడిపోయిన లోకేష్‌ను తిరిగి 2024లో ముఖ్యమంత్రి జగనన్న ఆశీసులతో పద్మశాలి చేనేతల నాయకుడు గంజి చిరంజీవి, మంగళగిరి చేనేతలు కుప్పంలో చిత్తుగా ఓడించి ఇంటికి పంపుతారని, దీనికి లోకేష్ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి చేనేత విభాగ మండల నాయకులు సగిరిశెట్టి రమణ, ఇమంది సత్యనారాయణ, దమిశెట్టి రామారావు, మీసాల సత్తిబాబు పాల్గొన్నారు.

## భారత్ బచావో సదస్సులో ఆదివాసీ జెఏసి ప్రతినిధులు



పాడేరు, మార్చి11,ప్రభాతవార్త

ఢిల్లీలో జరిగిన భారత్ బచావో జాతీయ సదస్సు సమావేశంలో సుమారుగా 9 రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గుజరాత్ కర్ణాటక తమిళనాడు) ఆదివాసీ ప్రజలు ప్రజాప్రతినిధులు అలాగే ప్రొఫెసర్స్ డాక్టర్స్ నిరుద్యోగులు, విద్యార్థులు మహిళలు నిరుద్యోగులు వివిధ ఆదివాసీ ప్రజా సంఘాలు మేధావులు,నాయకులు పాల్గొన్నారు. ఈ భారత్ భాచావో సదస్సు కార్యక్రమంలో ఏపీ జెఏసీ కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ ఆదివాసీ ప్రాతంలో ఉన్నటు వంటి జీవో నెంబర్ 3 అలాగే అటవీ హక్కుల చట్టం, బోయ వాల్మీకి, బెంతు ఒరియా అంశంపై జాతీయ సమావేశంలో మాట్లాడుతూ మా హక్కులను రక్షించాలని విన్నవించడం అలాగే ఆదివాసులు అందరూ ఐక్యమతంగా ఆదివాసీ పోరాటాలు చేస్తూ హక్కుకులు కాపుడుకొనే బాధ్యత ప్రతి ఆదివాసిపై ఉందని చాలా బలంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రామారావు దొర, కిల్లో బలరం, జేఏసీ సలహాదారులు సోన్నాయి గంగరాజు, వరలక్ష్మి, జిఎస్‌యు నాయకులు బూడిదె సుమన్, బూడిదె మాధవరావు, వెచ్చంగి నానిబాబు, బొండ సోమేశ్ కుమార్, సూరి బాబు, వెంకట్రావు, ఉదయ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం : జేసి శివ శ్రీనివాసు



పాడేరు, మార్చి11,ప్రభాతవార్త

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13న జరగనున్న ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు తెలిపారు. శనివారం తలారి సింగి ప్రభుత్వ గిరిజిన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసేప్షన్ కేంద్రాన్ని జేసి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇతర సామగ్రి జిల్లాకు చేరుకుందని, వాటిని పరిశీలించటం కూడా పూర్తయిందని వివరించారు. ఆదివారం ఉదయం నుండి తలారిసింగి పాఠశాల నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించటానికి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయన్నారు. ఆదివారం ఉదయం 7గం.కే పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుంటారని, వారికి పోలింగ్ కేంద్రం వారీగా ఎన్నికల సామగ్రి అందజేసి వారిని సంబంధిత రూట్ అధికారులు వారి వారి కేంద్రాలకు కేటాయించిన వాహనాలలో చేరవేస్తారని జేసి వివరించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాలలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు పోలింగ్ అధికారులు చొప్పున (ఒక పోలింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు) విధులు కేటాయించటం జరిగిందన్నారు. మొత్తంగా రిజర్వ్‌తో సహా 36 మంది పోలింగ్ అధికారులు, 36 మంది సహాయ పోలింగ్ అధికారులు, 72 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించటం జరిగిందన్నారు. అదేవిధంగా 18 మంది మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కేస్టింగ్ కు 15 మంది వీడియో గ్రాఫర్లను నియమించటం జరిగిందన్నారు. అదేవిధంగా, మొత్తం పోలింగ్ కేంద్రాలను ఐదు జోన్లు, ఐదు రూట్లుగా విభజించి ఐదుగురు జోనల్, ఐదుగురు రూట్ అధికారులతో పాటు అదనంగా ఆరుగురు ప్రత్యేకాధికారులను నియమించారని తెలిపారు. ప్రత్యేకాధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి అవసరమైన మెన్, మెటీరియల్ చేరుకునేల, ఓటింగ్ పూర్తైన తదుపరి తిరిగి రిసేప్షన్ కేంద్రానికి చేరుకునేల పర్యవేక్షిస్తారని, అదేవిధంగా జోన్, రూట్ అధికారుల విధులను పర్యవేక్షిస్తారని వివరించారు. ఎన్నికల సంఘం నిభందనల మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలిస్తారని తెలిపారు.

## గిరిజన చట్టాలు, హక్కులకై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థి డా.కోరెడ్ల రమాప్రభని గెలిపిద్దాం


### అధికార వైసిపి, బిజెపి అభ్యర్థిని ఓడించండి -గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స

పాడేరు, మార్చి11,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరులోని కాఫీ హౌస్ ప్రాంగణం ఎదుట ఆదివాసీ మాతృభాష విద్యావాలంటీర్ల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని పి.అప్పలనర్స మాట్లాడుతూ నేడు ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు, హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని, జి.ఓ నెం.3 రద్దు చేసి నేటికి రెండున్నర సంవత్సరాలకు పైబడిన చట్టబద్ధత కల్పించడం, ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ జారీచేయడం, 1/70 చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్య లేకపోవడం, పీసా గ్రామసభల కమిటీ పునర్ నియమాకానికి ప్రభుత్వమే జాప్యం చేయడం, అటవీ హక్కులు నిరాకరించి వేధింపులకు గురిచేయడం, అటవీ సంరక్షణ చట్టం 1980ను సవరించి హైడ్రో పవర్ ప్రాజెక్టు, మైనింగ్ల పేరుతో అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అడవులు అమ్మకాని పెట్టడం మొదలగు చర్యలతో గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏజెన్సీలో నేడు విద్య వ్యవస్థ కుంటుపడిందని భాషా వాలంటీర్ల రెన్యువల్ కోసం అనేక రూపాల్లో పోరాటాలు చేయడం వలన నేడు రెన్యువల్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఏజెన్సీలో వైసిపికి ఓట్లువేసి గెలిపించినప్పటికీ గిరిజన సమస్యలను బలంగా ఆదివాసీ ప్రజల వాణిని వినిపించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసీ ఉద్యమ వాణిని శాసన మండలిలో సమర్థవంతంగా వినిపించ వలసిన అవశ్యకత వుందని ఆదివాసీ మాతృభాషా విద్యావాలంటీర్లు, గిరిజన కాంట్రాక్టు వైద్య ఉద్యోగుల రెన్యువల్స్, జి.ఓ నెం.3 చట్టబద్ధతకు, విద్యా, వైద్యం మొదలగు సమస్యలతోపాటు హక్కులు, చట్టాలు అమలుపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇప్పటికే కృషి చేస్తూ ఆదివాసీలకు అండగా నిలబడ్డారని అన్నారు. గిరిజన ప్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసమస్యలపై గొంతు వినిపించే అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ గెలుపుకై కృషి చేయాలని, వైసిపి, బిజెపి అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా చేసుకుని, పి.డి.ఎఫ్ అభ్యర్థి డా.రమాప్రభ గెలుపు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాషా వాలంటీర్ల సంఘం నాయకులు శర్భునాయుడు, శ్రీను, కుమారి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాలికి లక్కు జిల్లాల నుండి వివిధ మండలాల నుండి తరలివచ్చిన 500 మంది భాషా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

### భారత మానసిక వైద్య సంఘం జాతీయ అధ్యక్షులు, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి పర్యవేక్షకులు డా.ఎన్.ఎన్ రాజు



పాడేరు, మార్చి11,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షల లో మంచి ఫలితాలు – మార్గాలు అనే గిరిజన విద్యార్థుల సెమినార్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తగా హాజరైన భారత మానసిక వైద్య సంఘం జాతీయ అధ్య క్షులు, ప్రభుత్వ మానసిక ఆస్పత్రి పర్య వేక్షకులు డా.ఎన్.ఎన్.రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయ న్నారు. భయం, ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవాటు చేసుకోవడం ఆటలు, రాయడం, చదవడం వంటి చేస్తే ఒత్తిడిని తగిస్తాయన్నారు. సమయాన్ని గమనంలో పెట్టుకుని చదివితే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడు నుంచే బాగా చదివితే భవిష్యత్తులో మంచి ఫలితలు తీసుకున్ని రావాలన్నారు, అదేవిధంగా ఒత్తిడిని తగిచ్చు కోవాలి అన్నారు. చదవడం, రాయడం, గ్రూపు చర్చలు చేయడం వలన ఎక్కువ గుర్తు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ఉద్యోగం సాదించాలి అన్న ఇప్పుడు నుంచే గట్టిగా సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బి.నరేష్, పి.వరహాలు, మండల నాయకులు మాణిక్యం, మత్స్యరాజు, పాల్గొన్నారు.

## ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ సేవలు



ముంచంగిపుట్టు, మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని కిలగాడ పీహెచ్‌సీ పరిధిలోని సుజనకోట పంచాయితీ కుమ్మరి పుట్టు గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఫ్యామిలీ డా.శిరీష, వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి శనివారం 126 మందికి వైద్య సేవలు అందించారు. బీపీ షుగర్ పరీక్షలు చేశారు. హెచ్‌బి పరీక్షలు చేసి ఐరెన్ మాత్రలను అందజేశారు. గర్భిణులను ప్రత్యేక వైద్య సేవలను అందించారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా టీబీ డయోరియా, మలేరియా వంటి వ్యాధులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డా.శిరీష మాట్లాడు తూ రోగులు వైద్యులు చెప్పే ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలని, గ్రామాల్లో వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని అవసరమైన పక్షాన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అంది స్తామని, గ్రామాల్లో ఉన్న రోగులు వైద్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది సుశీల, మల్లేశ్వరి, పుణ్యవతి, లలిత, అశోక్, వేణి పాల్గొన్నారు.

## వేసవిలోను నిరంతరం విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు

### ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్ ఎంవివి సత్యనారాయణ మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం సందర్శన



ముంచంగిపుట్టు, మార్చి 11 ప్రభాతవార్త

వేసవిలోను నిరంతరం మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకుంటామని ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్ ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాన్ని శనివారం విద్యుత్ సౌథ నుంచి ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్ ఎంవివి సత్యనారాయణ సందర్శించారు. ఇటీవల ప్రాజెక్టులో టీపీ డ్యాం వద్ద ట్రాన్‌రాక్స్ పడిపోవడంతో అయిదు రోజులు విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిన ఘటనపై సమీక్షించడానికి వచ్చిన ఆయన మొదట డుడుమ డ్యాం టీపీ డ్యాం వాల్వ్‌హౌస్ విద్యుత్ కేంద్రం సందర్శించి పరిశీలించారు. విద్యుత్ కేంద్రంలో గత ఆరు నెలలుగా మరమ్మత్తులకు గురై నిలిచిపోయిన 6వ నెంబర్ గల జనరేటర్‌ను పరిశీలించారు. స్టాటర్ కొయిల్ మరమ్మత్తుల జాప్యంపై సంబంధిత అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వినియోగంలోకి తీసుకురావాల ని అధికారులకు సూచించారు. అనంతరం ప్రాజెక్టు అధికారు లతో కంట్రోల్ రూంలో సమావేశం నిర్వహించారు. విద్యుత్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను ఇంజ నీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులో ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఏపిజెన్‌కో డైరెక్టర్ హైడల్ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ కేంద్రంలో ట్రాస్‌రాక్ మరమ్మత్తుల వలన మళ్లీ విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలగకుండా చర్యలు తీసు కుంటామని, నాన్ ప్రెషన్ టన్నెల్ వద్ద ఒక ట్రాస్ రాక్‌ను (జాలీగేట్) ఏర్పాటు చేయమని ప్రాజెక్టు అధికారులను ఆదేశించడం జరిగిందని వేసవి కాలంలో ప్రాజెక్టులో ఉన్న ఆరు జనరేటర్ల ద్వారా 120 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకుంటామని దీర్ఘకాలంగా మరమ్మత్తులు గురైన 6వ నెంబర్ జనరేటర్‌ను మరో రెండు వారాల్లో వినియోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం నాలుగు జనరేటర్లతో ప్రతీ గంటకు 73 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని ఆయన తెలిపారు. డైరెక్టర్‌తో పాటు సీలేరు కాంప్లెక్స్ సీఈ బి.శ్రీధర్, మాచ్‌ఖండ్ ఎస్ఈ కె.వి.నాగేశ్వరరావు, మోతు గూడెం ఈఈ టెక్నికల్ బాలకృష్ణ, సీలేరు ఈఈ సివిల్ బాబూరావు, ఈఈ జనరేషన్ బి.గోవింద రాజులు, ఈఈ సివిల్ ఆదిత్య సామంత్రయ్, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ భద్రతా వారోత్సవాలు

### ప్రతిభావంతులకు సత్కారం








నక్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా జరిగిన 52వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారంతో ఘనంగా ముగిశాయి. నేషనల్ హైవే స్థలం కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట వద్ద జరిగింది. ఈ సందర్భంగా నక్కపల్లి సిఐ నారాయణ రావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు మాట్లాడు తూ నేషనల్ హైవే అథారిటీ పోలీసులు భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణ కృషి చేయాలని కోరారు. ప్రధానంగా ఒక ప్రాణంను కాపాడితే ఆ కుటుంబాన్నంతటిని కాపాడిన వాళ్లమవుతామన్నారు. ఎప్పటికప్పుడు భద్రతే పై వారికి పలు సూచనలివ్వాలని అన్నారు. నేషనల్ హైవే సిబ్బంది భద్రతపై చేస్తున్న ప్రయోగాలు అమోఘమన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై అప్రమత్తంగా వ్యవహరించి సమాచారం అందిన వెంటనే స్పందించిన సిబ్బందిని టోల్ ప్లాజా అధికారులు రజనీకాంత్ చైతన్య, శ్రీనివాస్‌లు మెమొంటాలతో సత్కరించారు. నక్కపల్లి టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడు, ఇఎంటి మేనేజర్లు సత్యనారాయణ, చిన్నారావు పాల్గొన్నారు.

## పేట అసెంబ్లీ సెగ్మెంటులో పట్టభద్రుల ఓటర్లు



నక్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పాయకరావుపేట నియోజకవర్గంలో 5008 మంది ఓటర్లు ఓటు వినియోగించుకోనున్నట్లు నక్కపల్లి తహశీల్దార్ నీరజ శనివారం తెలిపారు. కోటవురట్ల 1092, నక్కపల్లి 1118, పాయకరావుపేట 1667, ఎస్.రాయవరం 1131 మంది 13న జరిగే ఓటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు.

## భారీ ఎత్తున నాకాబందీ

### ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు -విస్తృతంగా వాహనాల తనిఖీలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉత్తరాంధ్ర పట్టుభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత మూడు రోజులుగా పోలీసులు భారీ ఎత్తున నాకాబందీ చేపడుతూనే ఉన్నారు. అందులో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు శనివారం కూడా నాకాబందీ నిర్వహించారు. నగరంలోని ముఖ్య ప్రాంతాలతో పాటుగా రోడ్లపైకి వచ్చి వాహనాలను తనిఖీలు చేశారు. ఎక్కకికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి బారికేడ్లను అడ్డంగా పెట్టుకుని సోదాలు చేపట్టారు.



విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్‌కుమార్‌కు ముఖ్యమంత్రి ఆశీస్సులతో రాష్ట్ర ఎంఎస్ఎం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు సోదరుడు హరనాథ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## సిబిఐ విచారణకు మళ్లీ గైర్హాజరైన
# బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ల్యాండ్స్ ఫర్ జాబ్స్ స్కాంలో బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను శనివారం విచారణకు రావాలని సిబిఐ సమన్లు జారీ చేయగా, ఆయన హాజరు కాలేనని తెలియజేసినట్లు తెలుస్తోంది. గర్భిణీ అయిన తన భార్య ప్రస్తుతం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన కారణంగా రాలేనని సిబిఐకి సమాచారమిచ్చినట్లు సన్నిహితవర్గాలు తెలిపాయి. ఇదే కేసులో తేజస్వీకి చెందిన ఢిల్లీలోని నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) శుక్రవారం సోదాలు నిర్వహించింది. ఢిల్లీతోపాటు బీహార్, ఉత్తర్‌ప్రదేశ్,ముంబయిలోని మొత్తం 25 చోట్ల ఇడి సోదాలు నిర్వహించింది. బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ కుమారుడైన తేజస్వీతోపాటు వారి బంధువుల ఇళ్లలోనూ ఇడి తనిఖీలు చేసింది. అందులో భాగంగా గర్భిణీ అయిన తేజస్వీ భార్యను 15 గంటలపాటు ప్రశ్నల పేరుతో వేధించినట్లు ఆర్‌జెడి ఆరోపించింది. దాంతో, సిబిఐ విచారణకు శనివారం తాను రాలేనని తేజస్వీ తెలియజేసినట్లు సమాచారం. ప్రస్తుతం తాను తన భార్య పక్కన ఉండాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందని తేజస్వీ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఈ నెల 4న సిబిఐ ముందు తేజస్వీ హాజరు కావాల్సి ఉండగా, ఆరోజు కూడా రాలేనని చెప్పడంతో శనివారానికి వాయిదా వేశారు. ఇప్పుడు మరోసారి హాజరుకాకపోవడంతో సిబిఐ ఏంచేస్తుందన్నది చూడాలి. ఇదే కేసులో కొద్దిరోజుల క్రితం లాలూతోపాటు ఆయన భార్య రబ్రీదేవిని సిబిఐ ప్రశ్నించింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో లాలూ రైల్వేమంత్రిగా పని చేసిన సమయంలో జరిగిన కుంభకోణం ఇది. 2008..2009 మధ్య రైల్వేశాఖలోని గ్రూప్ డి ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా..ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి లంచంగా లాలూ కుటుంబసభ్యులు భూములు, ఇతర ఆస్తులను తీసుకున్నట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇదే కేసులో నిందితులపై మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉండటంతో ఇడి కూడా దర్యాప్తు జరుపుతోంది.

# చేతివృత్తుల విభాగానికి విశ్వకర్మ యోజన ఎంతో మేలు
## బడ్జెట్ అనంతర వెబినార్‌లో మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 11:** భారత్‌ప్రగతి ప్రయాణంలో గ్రామసీమల్లోని ప్రతివిభాగం స్వయంసమృద్ధి సాధికారత దిశగా కొనసాగాలన్న ఆకాంక్షతో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 12వ బడ్జెట్ అనంతర వెబినార్‌లో పిఎం విశ్వకర్మ కౌశల్‌సమ్మాన్ పథకంపై ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తులు, చిరువ్యాపారులకు చేయూతనందించేందుకు మిషన్‌మోడ్ తరహాలో పనిచేయాల్సిన అవసరం ఉందని, దీనివల్ల వారు కూడా సరఫరా చెయిన్‌లో సమ్మిళితం కాగలరని అన్నారు. చిన్నవ్యాపారులతో సంబంధం ఉన్న చేతివృత్తుల కార్మికులకు ఈ విశ్వకర్మ యోజన ఎంతో మేలు చేస్తుందని అన్నారు. అంతేకాకుండా దేశ ప్రాచీన సాంప్రదాయాలను కూడా పరిరక్షించేందుకు దోహదంచేస్తుందన్నారు. ఈ విభాగాల చేతి వృత్తులకు సంస్థాగత మద్దతును కూడా ఇస్తామన్నారు. ప్రతి విశ్వకర్మకుసైతం సులువుగా రుణరపతి పొందే విధంగా చూస్తామని, వృత్తినైపుణ్యం, సాంకేతిక మద్దతు, డిజిటల్ సాధికారత, బ్రాండ్ ప్రచారం, మార్కెటింగ్ శైలి, ముడివనరుల లభ్యతల్లో ప్రభుత్వం ఇతోధిక సాయం అందిస్తుందని అన్నారు. నేటి విశ్వకరమ్మలే రేపటి పారిశ్రామిక వేత్తలుగా మారాలన్నది ప్రభుత్వ సంకల్పమని, ఇందుకోసం సుస్థిర వ్యాపార నమూనా ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఇపుడున్న చేతివృత్తుల కిర్మాకులవల్లనే చిరు వ్యాపారాలు అనేకం ఎంఎస్‌ఎంఇ రంగం, మధ్యతరహా పరిశ్రమలకు సరఫరా దారులుగా మారారని తెలిపారు. ఈ విభాగం చిరు పరిశ్రమలను ఇతర మధ్యతరహా పరిశ్రమలతో అనుసంధానం చేయడంద్వారా ఉత్పత్తిని పెంచుకోగలమని అన్నారు. అంతే కాకుండా అందుకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణ కూడా ఇస్తామన్నారు. వీటివల్ల కార్పొరేట్ కంపెనీలు కూడా నాణ్యతాపరమైన ఉత్పత్తులు పొందగలవని, గిట్టుబాటుధరలకే అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే బ్యాంకుల సొమ్ము పథకాల్లో పెట్టుబడులు పెట్టే వాటిపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. చేతివృత్తుల ఉత్పత్తులు తయారీలో చిన్నస్థాయి కళాకారులు ఉంతో కీలకంగా పనిచేస్తారని, ఇపుడు విశ్వకర్మ యోజన వారిని సాధికారత వైపు నడిపిస్తుందన్నారు. విశ్వకర్మ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య వనరులు కల్పించనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా ఈ వ్యవస్థను మారుస్తామని, అలాగేముద్రయోజనద్వారా కోట్లాది రూపాయలు చిన్నవాపారాలకు ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేకుండానే ఇస్తున్నట్లు తెలిపారు.



## 33% మహిళలకు రిజర్వేషన్‌తో
# నాగా మున్సిపల్ ఎన్నికలు

**కోహిమా, మార్చి 11:** నాగాలాండ్‌లో సుమారు రెండుదశాబ్దాల తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తోంది. వాటిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లుకూడా నాగాలాండ్ సిఎం నైప్యూరియో ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు ఉత్తర్వులను పిరగణన లోనికితీసుకున్న ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించింది. సుప్రీంకోర్టు ఈఏడాది మేనెలాఖరులోగా పట్టణప్రాంత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలిన ఆదేశించింది. 2001లో నాగాలాండ్‌మున్సిపల్ చట్టానికి సవరణలు తెచ్చి మొట్టమొదటి ఎన్నికలను 2004లో ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా నిర్వహించింది. ఆనాడే ప్రభుత్వం రానున్న సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించింది. 2012లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన ప్రభుత్వం గిరిజన సంస్థలనుంచి అభ్యంతరాలు రావడంతో నిలిపివేసింది. అదే ఏడాది సెప్టెంబరులో అసెంబ్లీలో రాజ్యాంగంలోని 243టి అధికరణం నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ తీర్మానంచేసింది. 2016లో మహిళా కోటను రద్దుచేసే అధికారణాన్ని మళ్లీపరిశీలనకు తెచ్చింది. 2017లో రాష్ట్రప్రభుత్వం 33శాతం మహిళలకు రిజర్వేషన్‌తో మళ్లీ ముందుకువస్తే నిరసనకారులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసారు.

రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలను కూడాదగ్ధంచేసారు. శక్తివంతమైన గిరిజన సంఘాలు నాగా సాంప్రదాయ చట్టాలపై ఈ రిజర్వేషన్ల బిల్లు వ్యతిరేకమని వాదిస్తూ రిజర్వేషన్లు వీలుకాదని వెల్లడించారు. మున్సిపల్ చట్టంలోనే 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉందని ఈసారి రిజర్వేషన్లతోనే ఎన్నికలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

# బిలావల్ నోట అవాకులు, చెవాకులు

**న్యూయార్క్, మార్చి 11:** ఐక్యరాజ్యసమితి వేదికలపై పాకిస్థాన్ ప్రతిసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తుతుంది. సమావేశంలో చర్చిస్తున్న అంశం, ఎజెండాతో సంబంధం లేకుండా దీనిపై అనవసర వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఇదే విషయమై పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ తాజాగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఐక్యరాజ్యసమితిలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడల్లా భారత్ అడ్డుపడుతోందన్నారు. ఈ క్రమంలోనే కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి ఎజెండాలోకి తీసుకొచ్చే విషయంలో పాక్‌కు తీవ్ర ఒడిదొడుకులు ఎదురవుతున్నాయని వాపోయారు. ఐక్యరాజ్యసమితి వేదికలపై కశ్మీర్ సమస్య ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా పొరుగు



దేశాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తాయి. ఇది వివాదాస్పద భూభాగం కాదని, ఐక్యరాజ్యసమితిలో చర్చించాల్సిన వివాదం కాదని చాటేందుకు యత్నిస్తాయి అని బిలావల్ వ్యాఖ్యానించారు. పాలస్తీనా, కశ్మీర్ పరిస్థితులను పోల్చుతూ ఓ మీడియా సమావేశంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. కశ్మీర్, పాలస్తీనాల పరిస్థితి ఒకటేనని ఈ రెండు సమస్యలను ఐక్యరాజ్య సమితి ఇప్పటివరకు పరిష్కరించలేదన్నారు. భారత్‌ను అభివర్ణించే క్రమంలో మిత్రదేశం, పొరుగుదేశం అంటూ బిలావల్ తడబాటుకు గురికావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం భారత్, పాక్‌ల మధ్య కశ్మీర్ వివాదం ముదిరిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైంది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు పూర్తిగా భారత్‌లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. ఉగ్రవాదం, శత్రుత్వం లేని వాతావరణంలో ఇస్లామాబాద్‌తో సాధారణ పొరుగు సంబంధాలను కోరుకుంటున్నామని అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది.

# సతీశ్‌కౌశిక్ మృతిచెందిన ఫామ్‌హౌస్‌లో స్టెరాయిడ్స్ లభ్యం

**ముంబయి, మార్చి 11:** బాలివుడ్ నటుడు దర్శకుడు సతీష్‌కౌశిక్ ఆకస్మికమరణంపై అనుమానస్పద మృతిగా కేసులునమోదుచేసిన పోలీసులు తాజా ఆధారాలు సాధించారు. ఆయన గుండెపోటుకు గురైన ఫామ్ హౌజ్‌లో పోలీసులకు నిషేధిత ఉత్ప్రేరిత డ్రగ్స్ లభించాయి. హోలీ వేడుకలు చేసుకుంటూ సతీష్ కౌశిక్ గుండెపోటుకు గురయినట్లు వార్తలు వచ్చాయి ఈ నేపథ్యంలో ఆసమయంలో ఫామ్‌హౌస్‌లో హోలీపార్టీకి వచ్చిన అతిధుల జాబితానుకూడా పోలీసులు సిద్ధంచేసారు. మొత్తం 10 నుంచి 12 మంది పార్టీకి హాజరయ్యారు. ఈ ఫామ్‌హౌస్ సతీష్ కౌశిక్ స్నేహితుడు వికాస్ మాలూది కాగా అక్కడ లభించిన అభ్యంతరకర ఉత్పత్తులు ఎవరికోసం, ఎందుకు తెచ్చారనేది మిస్టరీగా ఉంది. వీటికి సతీష్‌కౌశిక్‌కు ఏదైనా సంబంధం ఉందా అనేది విచారణ తర్వాత తేలాల్సి ఉందని తెలిపాయి. వికాస్ మాలూపై గతంలో అత్యాచారం కేసు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు ఎప్పుడు ఎక్కడ నమోదయిందన్న అంశంపై ప్రస్తుతం దర్యాప్తు సాగుతోంది. మృతి తర్వాత పరారీలో ఉన్న పారిశ్రామిక వేత్తను కూడా పోలీసులు విచారించాలని నిర్ణయించారు. అయితే సతీష్ పోస్టు మార్టంలో ఎలాంటి అనుమానాలు రాలేదు. ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పూర్తిస్థాయి పోస్టుమార్టం నివేదికవస్తే కౌశిక్ శరీరంలో ఏముంది అనేది తెలుస్తుంది. ఆయన శరీరభాగాలను కూడా పరీక్షలకోసం భద్రపరిచారు. గుండె పోటు తర్వాత ఆసుపత్రికి తీసుకెళ్లేవరకూ పోలీసులకు ఎవ్వరూ సమాచారం ఇవ్వలేదు. ఆసుపత్రికి తరలించేసరికి ఆయన మృతిచెందాడని వైద్యులు తెలిపారు. హరినగర్‌లోని దీన్‌దయాళ్ ఆసుపత్రిలో మెడికల్ బోర్డుద్వారా పోస్టుమార్టం నిర్వహించాలని ఢిల్లీపోలీసులు నిర్ణయించారు. హరియాణాలోని మహేంద్రగడ్‌కు చెందిన సతీష్ కౌశిక్ మాసూమ్ ద్వారా నటుడిగా బాలివుడ్‌కు వచ్చాడు. మాటల రచయితగా దర్శకుడిగాపనిచేసారు. అనుపమ్‌ఖేర్, ఆయన కలిసి కొన్ని చిత్రాలునిర్మించారు.





# జైల్లో పెట్టి నన్ను ఇబ్బందిపెట్టగలరు కానీ నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు
## ఆప్ నేత మనీష్ సిసోడియా

**న్యూఢిల్లీ, మార్చి 11:** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ప్రస్తుతం ఇడి కస్టడీలో ఉన్నారు. తాజాగా ఆయన ట్విటర్ వేదికగా స్పందించారు. జైల్లో పెట్టి తన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని వ్యాఖ్యానించారు.' సర్ మీరు నన్ను జైల్లో ఉంచి ఇబ్బంది పెట్టగలరు. కానీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. బ్రిటిషర్లు కూడా స్వాతంత్ర్య సమరయోధులను ఇబ్బందులకు గురిచేశారు. వారి స్థైర్యాన్ని కదలించలేకపోయారు అని సిసోడియా ట్వీట్ చేశారు. సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఇడి తన వాదనలు వినిపించింది. మద్యం కుంభకోణంలో ఆయనది ప్రత్యక్ష పాత్రే అని వెల్లడించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం సిసోడియాను కస్టడీకి అప్పగించాలన్న ఇడి అభ్యర్థనకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఆయనను ఏడు రోజులపాటు ఇడి కస్టడీకి అప్పగించింది. మరోవైపు సిబిఐ కేసులో ఆయన బెయిల్ పిటిషన్‌పై విచారణను మార్చి 21వ తేదీకి వాయిదా వేసింది.

## కర్ణాటక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్రువనారాయణ్ మృతి



**మైసూర్, మార్చి 11:** కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. ధ్రువనారాయణ్(62) శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. మైసూర్‌లోని తన ఇంట్లో ఉన్న ధ్రువనారాయణ్‌కు ఛాతీలో నొప్పి రావడంతో డ్రైవర్ అయన్ని కారులో డిఆర్ఎంఎస్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే, అప్పటికే ఆయన మరణించారని ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ధ్రువనారాయణ్ మృతితో తాను షాక్‌కు గురయ్యానని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి అంటూ మాజీ సిఎం సిద్ధరామయ్య ట్వీట్ చేశారు. ఆయన క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్త అని ఆ పార్టీ రాజ్యసభ ఎంపి రణదీప్‌సింగ్ సూర్జేవాలా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకుమార్ తన ప్రజాధ్వని యాత్రను రద్దు చేసుకొని ధ్రువనారాయణ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మైసూర్ వెళ్లారు. ధ్రువనారాయణ్ చామరాజనగర్ మాజీ ఎంపి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.14 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
## 68.11 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయి. చిన్న దేశాల్లో వెల్లువెత్తుతున్న కొత్త వేరియంట్లు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. శనివారం నాటికిప్రపంచంలో మొత్తం 68.14 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.11 లక్షలమందిచనిపోయారు. మరో 40,316 మందిపరిస్థితివిషమించినట్లు తేలింది. రికవరీలు 65.43 కోట్లకుపైగా ఉంటే మరో 2.03 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లమందికి కరోనాసోకి 20.22 లక్షలమందిచనిపోయారు. మరో 6452 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.12 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.49 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 16.15 లక్షలమందిచనిపోయారు. మరో 7531 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.47 కోట్లకుపైగా నమోదుకాగా వాటిలో 15.38 వరకూ మరణాలునమోదయ్యాయి. మరో 15,548 కేసులు మరింత విషమంగా ఉన్నట్లు తేలింది.రికవరీలు 19.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక దక్షిణ అమెరికా దేశాల పరంగా చూస్తే వారిలో 6.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు.

మరో 10,182 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,09,493 కేసులు ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితులే ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాలపరంగాచూస్తే మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే మరో 4,64,183 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగచూస్తే 1.40 కోట్లమందికిపైగా బాధితులు వెలుగులోకి రాగా వారిలో 26,221 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,39,572 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలనుంచి ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

## స్విమ్మింగ్ పూల్స్‌లో టాప్‌లెస్‌గా ఈత కొట్టేందుకు మహిళలకు అనుమతి

**బెర్లిన్, మార్చి 11:** స్విమ్మింగ్ పూల్స్ వద్ద దుస్తుల విషయంలో వివక్షను వ్యతిరేకిస్తూ ఓ మహిళ చేసిన పోరాటానికి బెర్లిన్ అధికారులు దిగివచ్చారు. పబ్లిక్ స్విమ్మింగ్ పూల్స్‌లో పురుషులతో సమానంగా మహిళలు కూడా టాప్‌లెస్‌గా ఈత కొట్టేందుకు అనుమతి కల్పించారు. జర్మనీ రాజధాని బెర్లిన్ అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. బెర్లిన్‌కు చెందిన ఓ మహిళ ఇటీవల ఓ స్థానిక ఓపెన్ ఎయిర్ స్విమ్మింగ్ పూల్‌లో టాప్‌లెస్‌గా సన్‌బాత్ చేసింది. అందుకు అభ్యంతరం చెప్పిన అక్కడి సిబ్బంది ఆమెను పూల్ నుంచి బయటకు పంపారు. దాంతో, ఆమె న్యాయపోరాటం ప్రారంభించారు. స్విమ్మింగ్ పూల్‌లో దుస్తుల విషయంలో మహిళలకు సమానత్వం కల్పించాలని, పురుషుల్లాగే టాప్‌లెస్‌గా స్విమ్మింగ్‌కు అనుమతివ్వాలని కోరుతూ అంబుడ్స్‌పర్సన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆమె విజ్ఞప్తిని పరిశీలించిన అధికారులు..బహిరంగ ఈత కొలనుల వద్ద మహిళలు వివక్షకు గురవుతున్నారని అంగీకరించారు. ఇకనుంచి బెర్లిన్‌లోని స్విమ్మింగ్ పూల్స్‌కు వెళ్లే అందరికీ టాప్‌లెస్‌గా ఉండేందుకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఆ దేశంలోని కొన్ని నగరాల్లోని పూల్స్‌లో టాప్‌లెస్ స్విమ్మింగ్‌కు అనుమతి ఉంది. తాజాగా బెర్లిన్ ఆ జాబితాలో చేరింది. 20వ శతాబ్దం ప్రారంభంలోనే జర్మనీలో ఫ్రీ బాడీ కల్చర్ల్ పేరుతో ఉద్యమాలు జరిగాయి.



# హోలీ వేడుకల్లో జపాన్ యువతి పట్ల అసభ్య ప్రవర్తన, ముగ్గురి అరెస్ట్

**న్యూఢిల్లీ, మార్చి 11:** ఇటీవల జరిగిన హోలీ వేడుకల్లో జపాన్‌కు చెందిన ఓ యువతితో కొందరు యువకులు అసభ్యంగా ప్రవర్తించిన వీడియో వైరల్ అయింది. ఢిల్లీలో జరిగిన ఈ ఘటనలో కొందరు యువకులు ఆమెకు బలవంతంగా రంగులు పూయడం కనిపిస్తుంది. దీనికి సంబంధించి పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరోవైపు ఆ యువతి భారత్‌ను వీడి బంగ్లాదేశ్‌కు వెళ్లిపోయింది. భారత్ పర్యటనకు వచ్చిన జపాన్ యువతి ఢిల్లీలోని పహార్‌గంజ్ ప్రాంతంలో ఉంది. అదే సమయంలో దేశంలో హోలీ వేడుకలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలోని కొందరు యువకులు ఆ జపాన్ యువతిని గట్టిగా పట్టుకొని రంగులు పూశారు. తలపై కోడిగుడ్లు కొట్టారు. వారిని విడిపించుకొని దూరంగా వెళ్తున్న ఆమెను మరో యువకుడు పట్టుకోబోగా..అతడి చెంపపై కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ యువకులు ఆమెతో ప్రవర్తించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. కాగా, ఆ యువతి మాత్రం దీనిపై ఎలాంటి కేసూ పెట్టలేదు. అయితే, బంగ్లాదేశ్‌కు వెళ్లిన తర్వాత ట్విట్టర్ ద్వారా స్పందించింది.' నేను క్షేమంగానే ఉన్నాను. ఈ విషయం ఇంత సీరియస్ అవుతుందని అనుకోలేద్ను అంటూ ట్వీట్ చేసింది. ఈ వీడియోపై ఢిల్లీ మహిళా కమిషనర్ స్వాతీమలీవాల్ స్పందించారు. ఆ ఘటనకు పాల్పడినవారిని అరెస్ట్ చేయాలని పోలీసులకు సూచించారు.

## ప్రతిపక్షం వాణిని అణిచివేస్తున్న బిజెపి ప్రభుత్వం
## తేజస్వికి సిబిఐ సమన్లపై ఎఐసిసి కార్యదర్శిప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 11:** ప్రతిపక్షం గొంతునొక్కేందుకు అధికారంలోని బిజెపి ప్రభుత్వం సిబిఐ, ఇడి దాడులు చేయిస్తోందని, తద్వారా అణిచివేత రాజకీయాలకు పాల్పడుతోందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. దర్యాప్తు సంస్థలు బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి తేజస్వియాదవ్‌కు నోటీసులు జారీచేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసారు. సిబిఐ తేజస్విని హాజరుకావాలని సమన్లు జారీచేయడం వెనుక కక్షపూరిత రాజకీయాలదే కీలకపాత్ర అని ఆమె ఆరోపించారు. ప్రతిపక్ష విమర్శలపై ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని, తనకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకుని ప్రతిపక్ష గొంతును అణిచివేస్తోందని విమర్శించారు. ఇందులోభాగంగానే బీహార్ ఉప ముఖ్యమంత్రికి సిబిఐ నోటీసులు జారీచేయడమని ఆమె పేర్కొన్నారు.

ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. అలాగే కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా సిబిఐ దాడులపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసేందుకే ప్రస్తుత మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతిపక్ష నాయకులపై దాడులు, సోదాలకు ఉపక్రమించడంద్వారా వారిని భయకంపితులను చేస్తోందని ఆరోపించారు. ఇందులోభాగంగానే బీహార్ మాజీ సిఎం ఆర్జెడి సుప్రీమో లాలూప్రసాద్‌యాదవ్‌కుటుంబంలో సోదాలునిర్వహించడమని ఖర్గే ఆరోపించారు. సిబిఐ జారీచేసిన సమన్లకు తేజస్వియాదవ్ గతంలో హాజరుకాలేదు.

## నా దగ్గర డబ్బు లేదు, రూ.10 లక్షలు అప్పు తీసుకుంటున్నా!
## బ్రిటన్ కోర్టుకు వెల్లడించిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ

**లండన్, మార్చి 11:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.11వేల కోట్ల మేర మోసగించిన కేసులో కీలక నిందితుడు, వజ్రాల వ్యాపారి నీరవ్‌మోదీ వద్ద డబ్బులేదట. చట్టపరమైన ఖర్చులు, జరిమానాలను చెల్లించేందుకు డబ్బులు అప్పు తీసుకుంటున్నాడట. దేశం విడిచి పారిపోయిన ఈ ఆర్థిక నేరగాడు లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైల్లో ఉన్నాడు. అతడిని భారత్‌కు అప్పగించే విచారణలో భాగంగా చట్టపరమైన ఖర్చులు చెల్లించాలని లండన్‌లోని హైకోర్టు ఆదేశించింది. అయితే ఈ చెల్లింపులకు సంబంధించి బర్కింగ్‌సైడ్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు నీరవ్ ఇటీవల వర్చువల్‌గా హాజరయ్యాడు. హైకోర్టు ఆదేశించిన మొత్తాన్ని ఒకేసారి చెల్లించలేనని, నెలకు 10వేల పౌండ్ల చొప్పున కడతానని అభ్యర్థన పెట్టుకున్నాడు. ఆ 10 వేల పౌండ్లను ఎక్కడి నుంచి తెస్తావని న్యాయమూర్తి అడగ్గా తన దగ్గర డబ్బు లేదని, కోర్టుకు చెల్లించాల్సిన మొత్తం కోసం రుణం తీసుకుంటున్నానని చెప్పినట్లు తెలుస్తోంది. భారత ప్రభుత్వం తన ఆస్తులన్నీ సీజ్ చేయడంతో డబ్బుకోసం ఇబ్బంది పడుతున్నట్లు చెప్పాడు. పిఎన్‌బిని వేల కోట్ల రూపాయలు మోస గించిన



కేసులో భారత్‌కు అప్పగించే విషయంలో గత ఏడాది నీరవ్‌కు చుక్కెదురైంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు అనుకూలంగా లండన్ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే ఈ తీర్పుపై యూకె సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు నీరవ్‌కు అనుమతి లభించలేదు. అయితే భారత్‌కు రాకుండా ఉండేందుకు ఆయనకు ఇంకా మార్గాలున్నట్లు తెలుస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 456, మృతి ఒక్కరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,89,968

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 456 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,968కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,782 మంది కోలుకోగా 3406 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,780కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.

## రూ.కోటి నగదు..600 కోట్ల విలువైన ఆస్తిపత్రాలు స్వాధీనం
## లాలూ కుటుంబీకుల ఇళ్లల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు

**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆర్జెడి చీఫ్ లాలూప్రసాద్‌యాదవ్ కుటుంబ సభ్యుల ఇళ్లపై నిర్వహించిన దాడులు సోదాల్లో కోటి రూపాయల లెక్కలు తేలని నగదు, సుమారు 600 కోట్ల విలువైన పత్రాలు లభించాయని వాటిని స్వాధీనంచేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ప్రకటించింది. రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో ఉద్యోగం కావాలంటే భూమి కుంభకోణం కింద వచ్చిన సొమ్ములు మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఉండటం ఆపై నిధులను బదలాయించిన కేసుకు సంబంధించి ఇడి అధికారులు విస్తృత సోదాలు జరుపుతున్నారు. ఇప్పటికీ విచారణ కొనసాగుతోందని, మరింతగా పెట్టుబడులు కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు వెల్లడించింది. లాలూప్రసాద్‌కుటుంబం, వారి అనుబంధసంస్థలు, బంధువులు, స్నేహితులు, సన్నిహితులను కూడా విచారణచేస్తున్నట్లు వెల్లడించారు. పలుచోట్ల రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు కూడా లాలూ కుటుంబీకులకు ఉన్నట్లు వెల్లడించారు. రెండురోజులుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విభిన్న ప్రాంతాల్లో లాలూ కుటుంబీకులకు సంబంధించిన నివాసాలు కార్యాలయాల్లో సోదాలునిర్వహించారు. ఇందులోభాగంగానే బీహార్ డిప్యూటి చీఫ్‌మినిస్టర్ తేజస్వియాదవ్ ను కూడా విచారించారు. అంతేకాకుండా ల్యాండ్‌ఫర్‌జాబ్ కుంభకోణంపై నమోదుచేసిన కేసులో సిబిఐ తేజస్వియాదవ్‌కు సమన్లుకూడా జారీచేసి విచారణకు హాజరుకావాలనికోరింది.

# తమిళ దర్శకుడితో...!?



మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్',. వాల్తేరు వీరయ్య చిత్రాలతో రెండు వరుస విజయాలను అందుకు న్నారు.. ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో తమిళ సూపర్‌హిట్ మూవీ వేదాళం కు రీమేకర్ అయిన భోళాశంకర్ మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది... ఈ చిత్రంలో కీర్తి సురేష్ కీలకపాత్ర చేస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంస్థలు కలిసి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నాయి.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న మెగాస్టార్ మూవీ భోళాశంకర్ కొద్దినెలల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అయితే తాజాగా బాలీవుడ్ టాక్ ప్రకారం.. అతి త్వరలో కోలీవుడ్ దర్శకుడు పిఎస్ మిత్రన్‌తో మెగాస్టార్ ఒక మూవీ చేయనున్నట్టు తెలిసింది.. వీరిద్దరి కాంబినేషన్‌కుబివిఎస్ రవి కథను అందించనున్నారు.. అంతేకాకుండా ఈసినిమాకు సంబంధించిన మరిన్నివివరాలు త్వరలో అధికారికంగా వెల్లడి కానున్నాయని తెలుస్తోంది.

# 'యంగ్‌టైగర్'తో స్టార్ సింగర్



టాలీవుడ్ 'యంగ్‌టైగర్' స్టార్ హీరో ఎన్టీఆర్‌తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ మూవీతో అతిపెద్ద సక్సెస్‌ను తనఖాతాలో జమచేసుకు న్నారు.. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి విదితమే.. ఈచిత్రం పలు అంతర్జాతీయు అవార్డులను సైతం సొంతంచేసుకుంది.. ఈచిత్రంలో కొమురంభీం పాత్రలో ఎన్టీఆర్ ఆకట్టుకునే పెర్ఫామెన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశారు. ఇదిలా ఉండగా తాజాగా యంగ్‌టైగర్ ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటు.సాంగ్ ఆస్కార్‌కు నామినేట్ అయిన సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా ఈవేడుకల కోసం ఆర్‌ఆర్‌ఆర్ టీం అక్కడికి చేరుకుంది.. బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా సౌత్‌ఏషియన్‌ఎక్స్‌లెన్స్ సెలబ్రేషన్స్ పేరిట ఆస్కార్-2023లో నామినేట్ అయిన సౌత్‌ఏషియన్స్ కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్‌తో నాటునాటు సాంగ్‌గాయకుడు.. రాహుల్‌సిప్లిగంజ్ కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా తన అభిమాన హీరోతో కలిసి దిగిన ఫొటోను సిప్లిగంజ్ పోస్ట్‌చేశారు.. ఈఫొటో ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతోంది.

# ఆ తమిళ నట దిగ్గజాలు నాకు ఆదర్శం: నాని



నాచురల్‌స్టార్ నాని.. తాజాగా ఆయన హీరోగా, కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దసరా'. ఈచిత్రానికి సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ఎంతో భారీ వ్యయంతో నిర్మితమైన ఈ పాన్‌ఇండియా మూవీకి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు.. ఈమూవీపై నాని అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్స్, టీజర్, పోస్టర్లు ఆకట్టుకున్నాయి.. ఈచిత్రాన్ని మార్చి 30న భారీస్థాయిలో పలు భాషల్లో థియేటర్లలో విడుదల చేయనున్నారు. దీంతో ప్రమోషన్స్ జోరును మేకర్స్ పెంచేశారు.. తాజాగా తమిళ మీడియాతో హీరో నాని ప్రత్యేకంగా ఇంటరాక్ట్ అయ్యారు.. ఈ సందర్భంగా నాని పలు వ్యాఖ్యలు చేశారు. తమిళ తెర దిగ్గజాలపై ప్రశంసల జల్లు కురిపించంఆరు.. మణిరత్నం, రజనీకాంత్, కమల్‌హాసన్ వంటి నటులు తనకు కెరీర్ పరంగా ఇన్‌స్పిరేషన్‌గా చెప్పారు. మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాతో ముందుకువస్తే తమిళప్రేక్షకులు సైతం తప్పకుండా వాటిని ఆదరిస్తారని ఆయనపేర్కొన్నారు.

# కథ వెనుక కథ.. సాంగ్

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ కొత్త ట్యాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడీ బాక్సాఫీస్..ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం 'కథ వెనుక కథ'.. విశ్వంత్ దుడ్డుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అవనింద్ర కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్‌థ్రిల్లర్ జోనర్‌లో



రూపొందుతోంది.. ఈచిత్రం నుంచి తాజాగా నిన్నుచూసీ చూడంగానే.. అనేపాట లిరికల్‌సాంగ్‌ను విడుదలచేశారు. హీరో, హీరోయిన్ల మధ్య వచ్చే లవ్‌సాంగ్ ఇది..శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించారు. ఈపాటను శ్రీకృష్ణ,రమ్యాబెహ్రా ఆలపించారు. పూర్ణాచారి పాటను రచించారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది..త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ఈచిత్రాన్ని తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఇప్పటికే విడుదలైన టీజర్ మూవీపై మరింత ఆసక్తి పెంచేసింది.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న ఫలానా అబ్బాయి...




నాగశౌర్య కథానాయకుడిగా , మాళవిక నాయర్ హీరోయిన్‌గా ప్రముఖ దర్శకుడు శ్రీనివాస ఆవసరాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫలానా అబ్బాయి.. ఫలానా అమ్మాయి'.. ఇప్పటికే ఈచిత్రంనుంచి రిలీజ్ అయిన పాటలు, టీజర్, పోస్టర్లు అన్ని కూడ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని మూవీపై వారిలో బాగా అంచనాలు ఏర్పరిచాయి... కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని దాసరి ప్రొడక్షన్స్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీగా నిర్మిస్తోంది..మార్చి17న ఈ చిత్రం థియేటర్లలోవిడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది..

## ట్విట్టర్‌లో 3 మిలియన్ ఫాలోవర్స్..

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం హీరోగా ప్రతి మూవీతో ప్రేక్షకులు, అభిమా నుల నుంచి క్రేజ్‌తో పాటు పలు భారీ సక్సెస్‌లతో దూసుకు పోతున్నారు. తాజాగా ఆయన శంకర్ దర్శ కత్వంలో ఒక భారీ పాన్‌ఇండియన్ మూవీ చేస్తున్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని దిల్‌రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు న్నారు. ఇదిలా ఉండగా, చెర్రీ తరచూ సోషల్ మీడియాలోఫ్యాన్స్‌తో టచ్‌లోనే ఉంటారనే సంగతి తెలిసిందే.. తాజాగా ఆయన ట్విట్టర్‌లో ఏకంగా 3 మిలియన్ ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారు.. సోషల్ మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉండే చెర్రీ ఎప్పటికపుడు తన వ్యక్తిగత విష యాలను కూడ అభిమా నులతో పంచుకుంటూ ఉంటారు.పలు పోస్టులు పెడుతూ ఫ్యాన్స్‌తో మరింతగా మమేకం అవుతుండటం విశేషం.



# 'మాధవే మధుసూదన'

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలోసాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర, రిషికలోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక,నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతున్నప్రొడక్షన్‌నెం2 చిత్రం అన్నపూర్ణ స్టూడియోస్‌లోసినీ ప్రముఖుల సమక్షంలో జరిగినసంగతి తెలిసిందే.. ఈచిత్రం పూజా కార్యక్రమానికి నాగచైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఇపుడు ప్రమోషన్స్‌లో





భాగంగా నాగచైతన్య ఈచిత్రం నుంచి మొదటిపాటను విడుదలచేశారు.. అనంతరం నాగచైతన్య మాట్లా డారు.. ఈసినిమా నుంచి టైటిల్‌కు తగ్గట్టు అలాంటి అందమైన సాంగ్‌ను చూడటం జరిగింద న్నారు. చాలా బాగుం దని, తేజ్‌కి కంగ్రాట్స్ అని అన్నారు.. ఈ చిత్రం కథ చాలా మంచి కథ అన్నారు.. మంచి ఎమోషన్ అండ్ లవ్‌స్టోరీ చాలా బాగుందన్నారు. ఇవాళున్నయూత్ బాగా కనెక్ట్ అవుతుందన్నారు.. హీరోయిన్ రిషికాకు కంగ్రాట్యులేషన్స్ అని పేర్కొన్నారు.. వికాస్ మంచి సంగీతం అందించాడని ప్రశంసించారు. విజయం కావాలని కోరు కుంటున్నానని అన్నారు. కాగా ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మీటర్' సాంగ్‌లో టాలెంటెడ్ హీరో

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా నటించిన తాజాచిత్రం వినరో భాగ్యము విష్ణుకథ.. ఈచిత్రంలో మంచి హిట్‌ను అందుకున్నారు.. మళ్లీ ట్రాక్‌లోకి రాగానే తదుపరి మూవీతో ప్రేక్షకులకు సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. ఆ చిత్రమే



'మీటర్'... ఈచిత్రానికి రమేష్ కాదూరి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌తో ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. లేటెస్ట్‌గా ఓమాస్ సాంగ్‌షూట్‌లో యూనిట్‌బిజీగాఉంది.. ఈమేరకు కిరణ్ అబ్బవరం తను సెట్స్ పోస్ట్‌పెట్టారు.. డిఫరెంట్ కాస్ట్యూమ్స్‌తో ఆయనకన్పిస్తుండగా, బ్యాగ్రౌండ్‌లోడాన్సర్లు కన్పిస్తున్నారు. మరి దీనికిమాస్‌సాంగ్ లోడింగ్ అంటూ క్యాప్షన్ పెట్టారు.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం ఏప్రిల్7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'పఠాన్' ఓటిటి పై తాజా సమాచారం



బాలీవుడ్ స్టార్‌హీరో షారుఖ్‌ఖాన్ హీరోగా నటించిన తాజా చిత్రం పఠాన్.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గానటించింది.. జాన్ అబ్రహం విలన్‌గా కన్పించారు.. ఈచిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌ఖాన్ కూడ ఇందులో ఆసక్తికరమైన ఓ ఇంట్రెస్టింగ్ క్యామియోలో చేశారు. తాజాగా ఈచిత్రం ఓటిటి రిలీజ్‌కుసంబంధించి ఓ వార్త విన్పిస్తోంది.. ఈచిత్రం ఓటిటి వెర్షన్‌లో సినిమా థియేట్రికల్ వెర్షన్ కంటే ఇంకా ఎక్కువ నిడివి ఉండే వెర్షన్‌ను అందు బాటులోకి తీసుకురానున్నారని అంటున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలోస్ట్రీమింగ్‌కు రాబోతున్న ఈ చిత్రం మరో సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనే టాక్ ఉంది.

# కమల్‌హాసన్, శింబు కాంబోలో కొత్త చిత్రం

ఉలగనాయగన్ కమల్‌హాసన్ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేనల్ ,స్టార్ హీరో శింబు హీరోగా ఎస్‌టిఆర్48ని అనౌన్స్‌చేసింది.కమల్‌హాసన్ ఆర్.మహేంద్రన్ నిర్మించనునన ఈచిత్రానికి రచన,దర్శకత్వం దేశింగ్‌పెరియసామి, కన్నుమ్ కన్నుమ్ కొల్లైయాడితాల్‌విజయం తర్వాత పెరియ సామి మరోఅద్భుతమైన కథతో వస్తున్నారు. ఇది రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ 56వ ప్రొడక్షన్..





ఉలగనాయగన్ కమల్‌హాసన్ హీరోగా,మణిరత్నం దర్శకత్వంలో కెహెచ్ 234, అలాగే రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన శివకార్తికేయన్, సాయిపల్లవి నటిస్తున్న సోనీ పిక్చర్స్‌తోపాటు ఆర్‌కె 151తో సహా అద్భుతమైనచిత్రాలు వరుసలో ఉన్నాయి... రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్‌గత 40 ఏళ్లుగా ఆలోచన రేకెత్తించే , వినోదభరితమైన, అత్యంత ప్రశంసలు పొందిన చలనచిత్రాలను అందించిన సంగతి తెలిసిందే.. ఇపుడు ఎస్‌టిఆర్ 48తో మరో అద్భుతమైన చిత్రం రాబోతోంది.. ఈసందర్భంగాకమల్‌హాసన్ మాట్లాడారు.. శ్రేష్టమైన చిత్రాలనుఅందించటం రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ లక్ష్యమన్నారు.40ఏళ్లుగా మా సామర్థ్యాలమేరకు దీన్నిచేస్తున్నామని అనానరు.. మనలాంటి లక్ష్యాలను సాధించే వ్యక్తుల కోసం మేం ఒక వేదికను అందించాలను కుంటు న్నామని, పరిశ్రమలో విజయం సాధించటం మాకుచాలా ముఖ్యమన్నారు. దేశింగ్ పెరియ సామి టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని పేర్కొన్నారు. హీరో శింబు మాట్లాడుతూ, కమల్‌సార్ ప్రొడక్షన్ లో పని చేయటం గొప్ప గౌరవం అన్నారు. దర్శకుడు దేశింగ్ పెరియసామి, ఆయన స్క్రిప్ట్‌పై నాకు గట్టి నమ్మకం ఉందన్నారు. ఈచిత్రం నా కెరీర్‌లోనే ఒకముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. దర్శకుడు పెరియసామి మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగమైనందుకు, ఈ విలక్షణమైన కథను పంచుకునే అవకాశం నాకు లభించినందుకు నేను చాలా గొప్పగాభావిస్తున్నానని అన్నారు. ఈ ప్రాజెక్టు నాకు ఎంతోప్రత్యేకం అన్నారు. కమల్‌సార్ బ్యానర్ నిర్మాణంలోపనిచేయటం గొప్ప గౌరవం అన్నారు.

# 'బలగం' టీంకు మెగాస్టార్ ప్రశంసలు

టాలీవుడ్‌లో రిలీజ్ అయిన బలగం చిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తూ , విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటోంది.. ప్రియదర్శి హీరోగా కళ్యాణి హీరోయిన్‌గానటించారు. ఈ చిత్రానికి ప్రముఖ కమెడియన్ టిల్లువేణు దర్శకత్వంవహించారు.. ఈచిత్రం రిలీజ్‌రోజు నుంచి మంచి టాక్, అంతకుమించి వసూళ్లతో దూసుకుపోతోంది.. ఈసినిమా యూనిట్‌కు టాలీవుడ్ లెజండరీ హీరో



మెగాస్టార్ చిరంజీవి స్పెషల్‌కంగ్రాట్స్ తెలియజేశారు.. దర్శకుడు వేణుకి ఆప్యాయయంగా శాలువా కప్పి అభినందించారు. సినిమా అద్భుతంగా ఉందని, చాలా చాలా బాగుందని ప్రశంసలు అందించారు. సహజమైన సినిమాగా ఉందని పేర్కొన్నారు. వేణు గతంలో ఓ స్కిట్‌లోకూడ తరహా చేశాడని గుర్తు చేశారు.. అలాగే హీరో,హీరోయిన్లుకు, నిర్మాత దిల్‌రాజుకి మెగాస్టార్‌శుభాకాంక్షలు తెలియజేశారు.. మెగాస్టార్ ప్రశంసలందుకున్న యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది.

# సోనూసూద్ 'ఫతే' ప్రారంభం

జీ స్టూడియోస్ సమర్పణలో సోనూసూద్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌జంటగా వైభవ్ మిశ్రా దర్శకత్వంలోశాంతిసాగర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సైబర్‌క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఫతే... ఈ చిత్రాన్ని పంజాబ్‌లోని పవిత్ర నగరమైన అమృత్‌సర్‌లో గ్రాండ్‌గా ప్రారంభించారు. చిత్రీకరణ సమయంలో సెట్స్‌లో ఎథికల్ హ్యాకర్లచే శిక్షణ పొందటానికి సోనూ సూద్ , జాక్వెలిన్ వివిధ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు.. అనంతరం సోనూసూద్ మాట్లాడారు. సైబర్‌క్రైమ్ నేపథ్యంలో ఈచిత్రం తెరకెక్కుతోందన్నారు. వాస్తవికతకు దగ్గరగా ఉండేలా ఈచిత్రంరూపొందుతోందని తెలిపారు. లాక్‌డౌన్ సమయంలో ప్రజలకు జరిగిన కొన్నినిజ జీవితసంఘటనల నుంచి ప్రేరణ పొంది ఈచిత్రాన్ని తీస్తున్నట్టు




తెలిపారు. జాక్వెలిన్ మాట్లాడుతూ, దర్శకుడు వైభవం మిశ్రా చెప్పిన కథ నచ్చటంతో తనిచ్చిన ఈ స్క్రిప్టునుచదివానని, చదివినప్పటినుంచి ఇలాంటిమంచి చిత్రంలో నటించాలనే ఆసక్తి కల్గిందన్నారు. మేం చేస్తున్న ఈ ఫతే సినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో జీ సిబిఓ షరీక్ పటేల్ మాట్లాడతూ, గౌరవ ప్రదమైన వ్యక్తుల్లో సోనూసూద్ ఒకరని అలాంటి వ్యక్తితో సినిమా నిర్మించటం సంతోషంగా ఉందన్నారు. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకారణ పొందుతుందని అన్నారు. ఈచిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారని చెప్పారు.. ఈ ఏడాది చివర్లో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని తెలిపారు.

## బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్‌తో చార్ట్‌బస్టర్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌నటించిన తాజా చిత్రం 'సార్'...ఈచిత్రంతో ఆయన తన కెరీర్‌లో బిగ్‌హిట్‌ను సొంతం చేసుకున్నారు..వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శ కత్వం వహించారు. ఈచిత్రం రూ.100 కోట్లకు పైగా భారీ వసూళ్లు రాబట్టు కుంది. సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ అందించిన సంగీతం ఈచిత్రానికే హైలెట్‌గా నిలిచింది.. ఈసినిమాలో బ్లాక్‌బస్టర్ సాంగ్ అయిన ' వా వాథి, మాస్టారు మాస్టారు.. అయితే మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్స్‌ను రూల్ చేస్తోంది. ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్‌ఫ్లాట్‌ఫామ్ స్పాటిఫైలో 40 మిలియన్‌కు పైగా స్ట్రీమింగ్స్‌ను నమోదు చేయటం విశేషం..

## వైసీపీ పాలనను అంతమొందించండి

ఆమదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త



ప్రస్తుత వైసీపీ అవినీతి పాలనను అంతమొందించేందుకు పట్టభద్రులు, మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా శ్రీకారం చుట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ విప్ కూన రవికుమార్ అన్నారు. శనివారం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగులకు, యువతకు, రైతులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, చివరకు అన్ని వర్గాల వారిని అట్టడుగునకు దిగజార్చిన జగన్మోహన్‌రెడ్డి పరిపాలనను అంతమొందించాల్సిన పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులతో ప్రభుత్వం వ్యాపారం చేస్తూ అభివృద్ధిని విస్మరించిందని తెలియజేశారు. నాలుగేళ్ల గడుస్తున్నా కనీసం ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని జగన్ మోసపురెడ్డిగా అభివర్ణించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన సాగించకుండా రాష్ట్రాన్ని దోచుకునేందుకు వ్యాపారం చేస్తుందని విమర్శించారు. చంద్రబాబుకన్నా మిన్నగా పరిపాలన అందిస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ మోసపురెడ్డి రాష్ట్రాన్ని అట్టడుగునా పడేశారని అన్నారు. కనీస మౌళిక వసతులు కల్పనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనకబడి ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసిన చంద్రబాబునాయుడు బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిస్వార్ధ పరుడైన వేపాడ చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి పాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఆయనతో పాటు సర్పంచ్‌లు రమణమూర్తి, తదితరులున్నారు.

## రామాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమీక్షా సమావేశం

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు రామాలయంలో శనివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమీక్షా సమావేశం జరిగినట్లు స్థానిక ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. సమీక్షా సమావేశానికి ప్రకృతి వ్యవసాయ రీజనల్ కోఆర్డినేటర్ జి.హేమసుందర్ ఎడిఎ బొడ్డేపల్లి రాజగోపాల్ హాజరయ్యారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పలు కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రస్తుతం చేపడుతున్న పిఎండిఎస్ ర్యాలీలు మరియు అప్పు మంజూరు డివిజన్‌కు సంబంధించి పిఎండిఎస్ కిట్లు తయారీ అలాగేరైతులకు సరఫరా తదితర అంశాలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎడిఎ రాజగోపాల్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి గౌరవ వేతనం లేకున్నా ప్రతి ఒక్క కేడర్ బాధ్యతగా పని చేయడం సంతోషదాయకమన్నారు. వీటితో పాటు రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు అదేమాదిరిగా విస్తీర్ణం పెరగాలని సూచించారు. పిఎండిఎస్ ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు చేరువయ్యేలా చూడాలని ర్యాలీలు, గ్రామైఖ్య సంఘాల సమావేశాల ద్వారా రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్క రైతు తనకున్న మొత్తం విస్తీర్ణంలో పిఎండిఎస్ చేయించేలా చర్యలు చేపట్టాలని రీజనల్ కోఆర్డినేటర్ హేమసుందర్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం విత్తన గుళికలు సామూహికంగా తయారు చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి ఎస్.సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, అడిషనల్ డిపిఎం ధనుంజయరావు వెంకటరావు ఎంటి సంహబలుడు, అంబోజీలతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లి సచివాలయ పరిధిలో విస్తృత ప్రచారం చేపట్టిన 'చింతాడ'

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు మండలం మారుమూల గిరిజన పంచాయతీ గొట్టిపల్లి సచివాలయ పరిధిలో శనివారం కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ మేరకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన వైఎస్సార్‌పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ వెంట మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, గొట్టిపల్లి మాజీ సర్పంచ్ సవర సొంబురు, మాజీ ఎంపీటీసీ నిమ్మక మోహనరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి 'సీతంరాజు సుధాకర్' గెలుపే ధ్యేయంగా వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ'

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గూనభద్ర గ్రామంలో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో కొత్తూరు ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాల్గొంటూనే ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని పట్టభద్రుల ఓటర్లను ఆయన కలిసి కోరారు. సిఎం బలపర్చిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు. కావున గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మీ యొక్క అమూల్యమైన అతి విలువైన మొదటి ప్రాధాన్యత ఓటును వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవనమహాలక్ష్మి దేవాలయానికి రూ.లక్ష విరాళమందించిన 'ఎంజీఆర్'

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో శ్రీశ్రీశ్రీ వన మహాలక్ష్మి లక్ష్మీనారాయణ దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి రూ.లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సాంస్కృతిక, సంప్రదాయాలు కాపాడేందుకు తన కృషి ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఎప్పుడూ ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో మామిడి గోవిందరావు వెంట తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ సాధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయండి

మందస, మార్చి 11 ప్రభాతవార్త



ఈ నెల 14వ తేదీన జరిగే నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. మండలంలో కిల్లోయి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నతపాఠశాలను సందర్శించిన లక్ష్మణరావు నులిపురుగులు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని అన్ని మేనేజ్‌మెంట్‌లు ఒకటవ తరగతి ఉంచి పదో తరగతి వరకు విద్యార్థులు సుమారు 10323 మందికి నులిపురుగుల నివారణకు మాత్రలు ఇవ్వబడుననని, విద్యార్థులందరూ కూడా ఆరోజు హాజరవ్వాలని మాత్రలు తీసుకోవాలని ఎంఈఓ మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావుతో పాటు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భేతాలపురంలో హోరెత్తిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

మందస, మార్చి 11 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామంటూ భేతాలపురం సచివాలయం కన్వీనర్, గ్రాడ్యుయేట్ జుత్తు పాపారావు, ఎంపీటీసీ సూరాడ వాసు, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు కోడ శ్రీనివాస్, మడియా రుషి, గుంటు కపిల్, తిమ్మల గణేష్, సంగారు కృష్ణారావు, తాడల అప్పలస్వామి నేతృత్వంలో మన గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లందరి ఇంటికి వెళ్లి కలిసి 13వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు 1వ నెంబరు ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిన లక్ష్మణ్ ప్రచారంలో కీలకపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కార్యకర్తలు మరియు బేతాళపురం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో బంగారం స్మగ్లింగ్...రైల్వేస్టేషన్‌లలో పట్టివేత

ఆమదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో భారీగా బంగాం పట్టుబడింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, శ్రీకాకుళం రైల్వేస్టేషన్‌లలో దాదాపు తొమ్మిది కేజీలకు పైగా స్మగ్లింగ్ బంగారాన్ని డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. కోల్‌కత్తా నుంచి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి వద్ద 2.314 కిలోల స్మగ్లింగ్ బంగారు కడ్డీలను డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ.1.32 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. సదరు వ్యక్తి కోల్‌కతా నుంచి ఈస్మగ్లింగ్ బంగారాన్ని కొనుగోలు చేసినట్లు గుర్తించారు. స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం రైల్వేస్టేషన్‌లోనూ 7.396 కేజీల బంగారం పట్టుబడింది. చెన్నై మెయిల్ (హౌరా నుంచి చెన్నై) ద్వారా కోల్‌కత్తా నుంచి శ్రీకాకుళం రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఒక వ్యక్తి వద్ద బంగారాన్ని అధికారులు గుర్తించారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని బ్యాగును క్షుణ్ణంగా వెతకగా ట్రాలీ బ్యాగ్ లోపలి జిప్ లైనింగ్ జేబులో ఈ బంగారం బయట పడింది. స్మగ్లింగ్ చేసిన ఈ బంగారం విలువ రూ.4.21 కోట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్ నుంచి బంగారాన్ని స్మగ్లింగ్ చేసి కోల్‌కత్తాలోని బార్‌లలో కరిగించి రీకాస్ట్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. రెండు చోట్ల దాదాపు ఐదున్నర కోట్ల విలువ చేసే బంగారాన్ని డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మెళియాపుట్టి మండలంలోని మెళియాపుట్టి, పెద్దపద్మాపురం మరియు పద్ద గ్రామాల్లో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.

## చివరిరోజు ఎన్నికల ప్రచారం ముమ్మరం

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో చివరిరోజు ముమ్మరంగా సాగింది. పాతపట్నం ప్రభుత్వ మోడల్ కళాశాల మరియు బ్రిడ్జి స్కూల్‌లో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నడుస్తున్న సందర్భంలో రానున్న కాలంలో విశాఖపట్నం పరిపాలన రాజధాని రానున్న సందర్భంగా ఎమ్మెల్సీ సేవలు మనకు ఎంతో అవసరమని అన్నారు. అందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ చైర్మన్ పొత్రకంటి ధనుంజయ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సచివాలయం కన్వీనర్, సంఘ అధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, తూర్పు కాపు రాష్ట్ర సంఘ నాయకుడు టంకాల సుధాకర్, పెద్దింటి తిరుపతిరావు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ సభ్యులు పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, మజ్జి వరదరాజుతో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించాలని వైకాపా ప్రచారం

సంతబొమ్మాళి, మార్చి11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని లక్కివలస, మేఘవరం, కేజీవలస, మరువాడ, చిన్నతుంగాం, కొల్లిపాడు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో శనివారం వైసీపీ తరపున పోటీ చేస్తున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని మండల వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్లను కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మేఘవరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా లేదా అని నేతలు స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇటీవల మేఘవరంలో అగ్నికి ఆహుతి అయిన జీడి తోటలను నాయకులు బృందం పరిశీలించి బాధిత రైతులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడన ఉంచి తహాశీల్దార్‌కు ఫోన్ ద్వారా నష్టాలను అంచనా వేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కిల్లి గోవింద్, మండల వైకాపా కన్వీనర్ కోత సతీష్, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్కభీమారావు, పొందల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆంగ్ల వక్తృత్వ పోటీలో విద్యార్థుల ప్రతిభ

సంతబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, దండుగోపాలపురం జెడ్పీ హైస్కూల్‌లో 8, 9 తరగతి విద్యార్థులు గెటా యంగ్ సైంటిస్ట్ వారు నిర్వహించిన జాతీయ ఆన్‌లైన్ ఆంగ్ల వక్తృత్వ పోటీలో ప్రతిభ చాటారు. ఇఫ్ ఐ వర్‌ఏ సైంటిస్ట్ అనే అంశంపై ఎనిమిది, తొమ్మిది తరగతులకు చెందిన కుసుమ, నవ్య, లావణ్య, శివాని, పి.మనోజ్‌కుమార్, సమజు, భువన కృతి, వి.మనోజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శనివారం ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం హెచ్‌ఎం జానకిరామయ్య మాట్లాడుతూ ఈ పోటీలలో మొత్తం 694 మంది పాల్గొనగా, మన విద్యార్థులు తొమ్మిది మంది పాల్గొన్నారని, ఇది మనకు ఒక గర్వకారణమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఇందుకు ప్రోత్సహించిన ఆంగ్ల ఉపాధ్యాయులు టి.భాస్కరరావు సేవలను కొనియాడారు. ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలంజు, మార్కండేయులు, కృష్ణవేణి, సీఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, శివ మరియు పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

## ఎక్సాన్‌మొబిల్ మొబిల్ వన్ టీఎం ఇంజిన్ ఆయిల్ విడుదల

ఎచ్చెర్ల, మార్చి 11 ప్రభాతవార్త

ఎక్సాన్ మొబిల్ నేడు తిరుగులేని పూర్తి సింథటిక్ ఇంజిన్ ఆయిల్, మొబిల్ వన్ ట్రిపుల్ యాక్షన్ పవర్‌ప్లస్ ఆవిష్కరించింది. ఇది ఇంధన పొదుపు అదనపు ప్రయోజనంతో పాటు అద్భుతమైన ఇంజిన్ పనితీరు, రక్షణ మరియు పరిశుభ్రతను అందించడం ద్వారా కారు యజమానులకు వారి వాహనాల్లో శక్తిని అన్‌లాక్ చేయడంలో సాయపడేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిందని మొబిల్ ప్రతినిధి వెల్లడించారు. మొబిల్ వన్ ఇంజిన్ ఆయిల్స్‌ని ప్రపంచంలో అత్యంత కఠినమైన, అత్యంత తీవ్రమైన మరియు నిజజీవిత పరిస్థితులను ప్రతిబించేలా ల్యాబ్, రోడ్డుపై మరియుట్రక్‌లలో పరీక్షించాం అని ఎక్సాన్ మొబైల్ లూబ్రికెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత విపిన్ రాణా అన్నారు.

## చివరిరోజు ఎన్నికల ప్రచారం ముమ్మరం

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో చివరిరోజు ముమ్మరంగా సాగింది. పాతపట్నం ప్రభుత్వ మోడల్ కళాశాల మరియు బ్రిడ్జి స్కూల్‌లో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నడుస్తున్న సందర్భంలో రానున్న కాలంలో విశాఖపట్నం పరిపాలన రాజధాని రానున్న సందర్భంగా ఎమ్మెల్సీ సేవలు మనకు ఎంతో అవసరమని అన్నారు. అందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ చైర్మన్ పొత్రకంటి ధనుంజయ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సచివాలయం కన్వీనర్, సంఘ అధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, తూర్పు కాపు రాష్ట్ర సంఘ నాయకుడు టంకాల సుధాకర్, పెద్దింటి తిరుపతిరావు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ సభ్యులు పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, మజ్జి వరదరాజుతో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ వేపాడ వైపే మొగ్గు చూపుతున్నారు

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



ఈ నెల 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలోని 5 మండలాల్లో జోరుగా ప్రచారం సాగిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పట్టబద్రులందరూ ముక్తకంఠంతో టీడీపీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపిస్తామని అనడం మార్పుకు సంకేతమన్నారు. అలాగే ప్రభుత్వంపై వ్యతిరేఖతే టీడీపీ అభ్యర్థి గెలుపునకు కారణం అవుతుందని అన్నారు. గెలుపు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయకేతనంకు నాంది అని తెలిపారు. ప్రచారంలో ఆయనతోపాటు 5 మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంజీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జోరుగా వైసీపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

మెళియాపుట్టి, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్ధతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధికమెజార్టీతో గెలిపించమని మెళియాపుట్టి, పెద్దపద్మాపురం, పద్ద గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లను శనివారం పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మ పర్యటించి ఓటర్లను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి సభ్యులు గూడ ఎండయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు బాలరాజు, పద్ద సర్పంచ్ రామచంద్ర మజ్జి, సచివాలయ కన్వీనర్‌ల ఇన్‌చార్జ్ గణేష్ ప్రధాన్, సుందరాడ సర్పంచ్ భాస్కరరావు, సిరియాకండి సర్పంచ్ ప్రతినిధి రామరాజు,వెంకటేష్, మండల పార్టీ నాయకులు జైమునిరావు, పరపతి యోగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయం యాత్ర ఉత్సవాలు

సారవకోట, మార్చి 11 ప్రభాతవార్త

గుమ్మడిపాడు గ్రామంలో ఉన్న శివాలయం యాత్ర ఉత్సవాలు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులు కొనసాగుతాయి. మూడు రోజులు వినోద కార్యక్రమాలు జరుగుతుంటాయి. పార్వతి పరమేశ్వరులు కళ్యాణం, ఊరేగింపు, చక్రతీర్థస్థానాలు నిర్వహించబడతాయి. ఆలయ అర్చకులుచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడును. సర్పంచ్ బమ్మిడి రాము, ఆలయ కమిటీ సభ్యులు కత్తిరి మోహనరావు, గ్రామపెద్దలు, యువకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగును. అన్నదానం చేపడతారు.

శ్రీకాకుళం వార్త



## పారాపురంలో పరివార దేవతా సమిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర దివ్య ప్రతిష్టా మహోత్సవాలు

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పారాపురం గ్రామంలో మూడురోజుల పాటు పిఠాపురం పుణ్యక్షేత్ర వాస్తవ్యులు శతాధిక ప్రతిష్టాచార్యులు ప్రముఖ వేద వైదిక జ్యోతిష మంత్రశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో వేద పండితులచే స్వయంభూహు శ్రీషిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆలయ నిర్మాణ దాతలు కొత్తూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి ఊన్న కామేశ్వరరావు విజయకుమారి దంపతుల కుమారుడు ఊన్న ప్రదీప్‌కుమార్ నగీన దంపతులచే నూతనంగానిర్మించబడిన శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణే్యశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం వేద మంత్రాలతో మంగళ వాజ్యాల నడుమ అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా శనివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, రుత్విగ్వరణ, రక్షాబంధన్, యాగశాల ప్రవేశం, అఖండ జ్యోతి దీపారాధన, చతుష్షష్టియోగిని మండప వాస్తు మండప, క్షేత్రపాలక మండప, నవగ్రహ మండప, అంకురారోపణ, సర్వతోభద్ర మండప, ఆవాహన పూజలు, అగ్ని ప్రతిష్ట మూలమంత్ర, ఆవహిత సర్వదేవతా మంత్ర, మూర్తి హోమములు, జలాదివాసం, నీరాజన మంత్ర పుష్పం, చతుర్వేదస్వస్తి, దర్బారు సేవ, తీర్థప్రసాద వినియోగం, అలాగే గ్రామంలో ఉన్న మహిళలచే నూత ఎనిమిది కలశాలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం కొత్తూరు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రారంభమై కొత్తూరు నాలుగు రోడ్లవరకు జరిపి తిరిగి వచ్చి పారాపురం గ్రామ పురవీధుల్లో చేపట్టి షిరిడీ సాయి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు జలాభిషేకం గావించారు. ఊరేగింపులో భాగంగా కొత్తూరు వారిచే శ్రీహరే వెంకటేశ్వరస్వామి బృందంచే కోలాట నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు రోజుల కార్యక్రమాలను గ్రామంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరణ గావించారు

## తెదేపా అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కొత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మాతల, కురిగాం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో, పంచాయతీల్లో రగాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ మాతల, ఖురిగం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందితో మరియు గ్రామాల్లో ఉన్న ఓటర్లను కలిసి వారందరికీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు వేసే విధానాన్ని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మొదట ప్రాధాన్యత ఇస్తూ మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఎన్నిక ప్రచార కార్యక్రమంలో మాతల, కురిగాం పంచాయతీ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## 'వేపాడ' విజయానికి పట్టభద్రులు సహకరించాలి

కోటబొమ్మాళి,మార్చి 11 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపర్చిన వేపాడ చిరంజీవిరావు విజయానికి పట్టభద్రులు సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు కోరారు. శనివారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని మెయిన్‌రోడ్డు, వైశ్యుల మరియు ఎస్సీ వీధుల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వేయాలని అభ్యర్థించారు. అలాగే ఓటు వేసే విధానంపై పట్టభద్రులకుఅవగాహన కల్పించారు. ఈ ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, బోయిన రిత్విక్, తంగుడు సునీల్, కోరాడ అచ్చుత తదితరులు ఉన్నారు.కురుడు పంచాయతీలోకురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో సీనియర్ టీడీపీ కార్యకర్త నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో టీడీపీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని కోరారు. పట్టభద్రుల గృహాలకు వెళ్లి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఓటు వేసే విధానంపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. పలు ప్రాంతాల్లో పట్టభద్రుల ఓటు కలిగిన పట్టభద్రులకు చరవాణి ద్వారా తెలియపర్చి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో కార్యకర్తలు బోర నాగభూషణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, బోర అప్పారావు, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## మశాఖపురం సర్పంచ్‌పై అట్రాసిటి కేసు నమోదు

ఇచ్ఛాపురం, మార్చి 11 ప్రభాతవార్త



మండలం మశాఖపురం గ్రామపంచాయతీ మహిళ సర్పంచ్ ఆశి తులసమ్మపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కొల్లిరామకృష్ణ చెప్పారు. గ్రామానికి చెందిన దళితులపై కులదూషణ చేసినట్లు ఫిర్యాదుచేయడంతో కాశీబుగ్గ డిఎస్పీ ఎం.శివరాంరెడ్డి విచారణ జరిపి కేసు నమోదుచేసినట్లు చెప్పారు. గ్రామంలో దళితులు ఇంటికి వెళ్లే దారిలో అడ్డంగా దారి మూసి వేస్తుండడంతో వారంతా ప్రశ్నించగా కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్పంచ్ కుమారుడు ఆశి మాధవరావు, మరో పది మంది గ్రామపెద్దలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. తహశీల్దార్ ఎస్.గురుప్రసాద్, సర్వేయర్ తవిటినాయుడు, రెవెన్యూ అధికారుల సమక్షంలో విచారణ చేసినట్లు చెప్పారు. ఈ విచారణలో సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్ కూడా పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

ఇచ్ఛాపురం, మార్చి 11 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పంజావీధి పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన సంగతి తెల్సిందే. పట్టభద్రుల ఓటర్ల కోసం మహిళలు, పురుషులు వేర్వేరుగా బూత్ నెంబర్ 14లో 698 మంది ఓటర్లుకు, బూత్ నెంబర్ 15లో 733 మంది ఓటర్లుకు కేటాయించారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 13 సోమవారం ఎన్నికలు జరగనున్నాయి. కేంద్రాలను తహశీల్దార్ సదాశివుని గురుప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బలివాడ శ్రీహరి పరిశీలన చేసి సిబ్బందికి సూచనలు చేశారు. శనివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసిందని, ఎవరూ ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిశీలనలో విఆర్వో నర్తుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల హక్కులపరిరక్షణకు స్వతంత్ర పోరాటం

బూర్జ, మార్చి 11 ప్రభాతవార్త



స్థానిక సంస్థల శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్సీ స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే సామాన్యుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పని చేస్తానని మాజీ జెడ్పీటిసి ఆన్నెపు రామకృష్ణంనాయుడు అన్నారు.శనివారం మండలంలోనిపెద్దపేట గ్రామంలో తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలోని అన్ని వర్గాల వారి సమస్యలను తెలుసుకుని చర్చించి న్యాయం చేసేందుకు ఏర్పాటు చేసిన చట్ట సభలను రాజకీయ పార్టీలు వారి పార్టీలోని రాజకీయార్యాచరణ ద్వారా రాజ్యాంగ నిర్వీర్యం అవుతుందని దీంతో చట్టంలో ఉన్న ఆశయం గల్లంతవుతుందన్నారు. ఇటువంటి సందర్భాలను ప్రజలు ఎన్నుకున్న నాయకులు గమనించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రతిపక్షాలు అనుసరిస్తున్న విధానానికి చరమగీతం పాడాలనే ఆలోచనతో పార్టీలకు అతీతంగా స్వాతంత్ర్యంగా హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటానికి స్థానికసంస్థల నాయకులు మద్ధతు పలకాలన్నారు. ఇప్పటికే సర్పంచ్‌ల సమస్యలపై పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. బీసీల ఉన్నతి కోసం ఈ ప్రభుత్వం సవతి తల్లి వైఖరి అవలంభి స్తుందన్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నర్తు రామారావుపై నిజంగా నాయ కులకు ప్రజాప్రతినిధులకు అభిమానం, గౌరవం ఉండి ఉంటే ఇతర కోటాలో ఎమ్మెల్సీగా ఆయనను ఎంపిక చేసి ఉండేవా రన్నారు. ఆయనతోపాటు అభిమానులు పాల్గొన్నారు.


**యూకో బ్యాంక్**

ఎన్.డి.కాంప్లెక్స్, కృష్ణాపార్క్ జం॥ పాలకొండ రోడ్, శ్రీకాకుళం, ఆం.ప్ర. ఫోన్ నెం. 08942-222263

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము తీసుకొని ఋణము గడువు మీరిన తర్వాత కూడా పలుమార్లు నోటీసులు పంపినా అప్పు చెల్లించలేదు. కావున ఇందుమూలముగా బహిరంగ ప్రకటన చేయుటమేమనగా వారి బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలు అనుసరించి **తేది.28.03.2023, మంగళవారం, మధ్యాహ్నం 3.00 గం॥లకు** బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలము ద్వారా సదరు నగలు విక్రయించి అప్పు జమచేయబడును. **షరతులు:** 1) వేలములో పాల్గొనదలచిన వారు **తేది. 28.03.2023, మంగళవారం, మధ్యాహ్నం 2.00 గం॥ లలోపు రూ.1,40,500/- 'ధరావత్తు సొమ్ము చెల్లించి పేరు నమోదు చేసుకోవలెను.** 2) వేలము పొందినవారు మిగిలిన సొమ్ము వెంటనే చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణము తెలుపకనే వేలము వాయిదా వేయుటకు గాని పూర్తి / పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4) ఎవరైనా ఖాతాదారులు మరణించిన ఎడల వారి వారసులకు ఈ నోటీసు వర్తించును.

| క్రమ సం. | ఖాతా నెంబరు | పేరు, చిరునామా | గ్రాములు |
|---|---|---|---|
| 1 | 21880610243947 | వడ్డి ప్రదీప్‌కుమార్, s/o కామేశ్వరరావు, డో.నెం.3-7-221, కత్తెరవీధి, రాజరాజేశ్వరిపీఠం ఎదురుగా, శ్రీకాకుళం టౌన్ & జిల్లా | 110.00 గ్రా |
| 2 | 21880610232965 | వడ్డి ప్రదీప్‌కుమార్, s/o కామేశ్వరరావు, డో.నెం.3-7-221, కత్తెరవీధి, రాజరాజేశ్వరిపీఠం ఎదురుగా, శ్రీకాకుళం టౌన్ & జిల్లా | 15.00 గ్రా |

తేది : 10.03.2023 సం/- బ్రాంచి మేనేజర్, యూకో బ్యాంకు

## డ్రాదిశగా కొనసాగుతున్న అహ్మదాబాద్ టెస్ట్‌మ్యాచ్!

### పాక్‌మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ నాలుగో టెస్టులో ఫలితం తేలడం చాలా కష్టమని ఈమ్యాచ్ కచ్చితంగా డ్రా అవుతుందని పాక్ మాజీ లెజెండ్ డానిష్ కనేరియా అన్నాడు. అహ్మదాబాద్ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్‌లో కనేరియా విశ్లేషించాడు. ఇక్కడి పిచ్‌నుంచి బౌలర్లకు అంత గొప్ప సహకారం లేదని దీనితో ఈమ్యాచ్ ఫలితం రావడం అసాధ్యమని అన్నాడు. అదే సమయంలో ఆసీస్ బంతితో చెలరేగితేనే ఫలితం వస్తుందన్నాడు. ఈ టెస్టుమ్యాచ్ డ్రా దిశగా సాగుతోంది. ఏదైనా ఫలితం వస్తుందనిఅనుకోవడంలేదు. మూడోరోజు ఆసీస్‌బౌలర్లు చెలరేగి భారత్ జట్టును ఆలౌట్‌చేస్తేనే ఫలితం ఉంటుంది. కానీ వికెట్‌నుంచి బౌలర్లకు సహకారం అందడంలేదని కనేరియా అన్నాడు. మ్యాచ్ ప్రారంబంలో ఆసీస్‌బ్యాటర్‌ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ జారవిడిచాడు. దీనితో ఆతనిపై ట్రోలింగ్ పెరగడంతో స్పందించిన కనేరియా భరత్ అద్భుతంగా వికెట్‌కీపింగ్‌చేస్తున్నాడని, ఆతడిని మెచ్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నాడు. ప్రస్తుత క్రికెట్‌లో మంచి కీపర్లలో కెఎస్‌భరత్ కూడా ఒకడన్నాడు. కామెరూన్‌గ్రీన్‌ను ఔట్‌చేయడానికి భరత్ పట్టిన క్యాచ్ అద్భుతమని చాలా కిందకువంగి కూర్చున్నాడని అలాచేయడం ఈజీ ఏమీ కాదని డానిష్ కనేరియా కితాబునిచ్చాడు.



ఆట



## ఇన్నింగ్స్‌లో ఇప్పటికీ ఆసీస్‌తో వెనుకబాటే

### మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసిన భారత్

**అహ్మదాబాద్:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో నాలుగోటెస్టు మూడోరోజు ఆటముగిసింది. ఆటముగిసేసమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. విరా ట్‌కోహ్లి 128 బంతుల్లో ఐదు ఫోర్లుతో 59 పరుగులుచేసారు. రవీంద్ర జడేజా 54 బంతుల్లో 16 పరుగులుచేసాడు. ఒక సిక్స్‌కూడా ఆయన ఖాతాలో ఉంది. వీరిద్దరూ ఇప్పటికీక్రీజులో నిలిచారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 191 పరు గుల వెనుకబడి ఉంది. శుభ్‌మన్‌గిల్ 235 బంతుల్లో 129 పరుగులుచేసాడు. 12 ఫోర్లు ఒకసిక్స్‌తో సెంచరీచేసి పర్వాలేదనిపించాడు. ఛతేశ్వర్‌పుజారా 42 పరుగులుచేసాడు. 121 బంతుల్లో మూడు ఫోర్లుకూడా చేసి కాస్త మెరుగ య్యాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్, మాథ్యూకునెమన్, టాడ్ మర్ఫీలు తలోవికెట్‌తీసారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 480 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఓవర్‌నైట్ స్కోరు 36/0తో మూడోరోజు ఆటనుప్రా రంబించిన టీమిండియా కాసేపు నిలకడగానే కనిపించింది. గంట వర్తా రోహిత్ శర్మ 35 పరుగులుచేసి కునెమన్ బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు యత్నించి షార్ట్‌కవర్ పాయింట్‌లోని లబుషేన్‌చేతికి చిక్కాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన పుజారాతోకలిసి గిల్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ క్రమంలో లంచ్‌బ్రేక్ సమయానికి భారత్ వికెట్‌నష్టానికి 129 పరుగులుచేసింది. రెండో సెషన్‌ప్రారంభంలో ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో భారత బ్యాటర్లు నిదానంగా ఆడారు.

తర్వాత కాస్త దూకుడు పెంచారు. టీ విరామానికి ముందు గిల్‌సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కొద్దిసేపటికే పుజారా ఔట్ అయ్యాడు. ఆతడు మర్ఫీ బౌలింగ్‌లో వికెట్లముందు దొరికిపోయాడు. రెండోసెషన్‌లో భారత్ 59 పరుగులుమాత్రమే రాబట్టి రెండు వికెట్లను నష్టపోయింది. 182/2తో చివరిసెషన్‌ప్రారంబించిన భారత్ మొదటిలో నెమ్మదిగా ఆడిన కోహ్లి తర్వాత బ్యాట్‌ను ఝళిపించాడు. స్టార్క్, మర్ఫీ వేసిన వరుస ఓవర్లలో బౌండరీలు బాదాడు. కొద్దిసేపటికే అద్భుత మైన ఇన్నింగ్స్ ఆడిన గిల్ లయన్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. డిఆర్ ఎస్‌కు వెళ్లినా సమీక్షలోనూ ఔట్‌గా తేలడంతో పెవిలియన్ బాటపట్టాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన జడేజా నిదానంగా ఆడగా కోహ్లి నిలకడగా పరుగులు రాబట్టి అర్ధశతకం పూర్తిచేసుకున్నాడు. కోహ్లికి ఇది టెస్టుల్లోగత 16 ఇన్నింగ్స్‌లో మొదటి అర్ధసెంచరీ కావడం విశేషం.

## నాలుగో టెస్టులో హిట్‌మ్యాన్ రికార్డ్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో టీమిండియా కెప్టెన్ హిట్‌మ్యాన్ కీలక మైలురాయిని చేరాడు. ఈ టోర్నీలో చివరి టెస్టులో 35పరుగులుచేసిన హిట్‌మ్యాన్ 17వేల అంతర్జాతీయ పరుగులుపూర్తిచేసినరికార్డుసాధించాడు. ఈ ఘనత సాధించిన ఏడవ భారత క్రికెటర్‌గా నమోదయ్యాడు. ఇప్పటివరకూ సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లి, రాహుల్‌ద్రవిడ్, సౌరభ్ గంగూలీ, వీరేంద్రసెహ్వాగ్, ఎంఎస్‌ధోనీలు మాత్రమే భారత్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో 17వేలకుపైగా పరుగులుచేసారు. 438 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ అహ్మదాబాద్‌టెస్ట్‌ప్రారంభానికి ముందు 17 వేల పరుగుల మైలురాయికి కేవలం 21 పరుగుల దూరంలోనిలిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదిన హిట్‌మ్యాన్ తనదైన స్టైల్‌లో ఈమైలురాయిని అందుకున్నాడు. భారత్‌లోఇప్పటివరకూ 24 టెస్టులు ఆడిన రోహిత్ 66.73 సగటుతో 2022 పరుగులుచేసాడు. ఎనిమిది సెంచరీలు, ఆరు అర్ధశతకాలుచేసిన రోహిత్ భారత్‌లో వేగంగా రెండువేల పరుగులుచేసిన రెండో క్రికెటర్‌గా కూడా రికార్డుసాధించాడు. 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన సచిన్ వందసెంచరీలసాయంతో 34,357 పరుగులుచేసాడు. 494 మ్యాచ్‌ల్లో 25,047 పరుగులు కోహ్లిచేస్తే రాహుల్‌ద్రవిడ్ 504 మ్యాచ్‌ల్లో 24,064 పరుగులుచేసాడు. సెహ్వాగ్ 374 మ్యాచ్‌లో 17,253 పరుగులు చేయగా ధోనీ 535 మ్యాచ్‌ల్లో 178,092 పరుగులుచేసాడు.



## జట్టు ఓటమికి నాదే పూర్తి బాధ్యత

### ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంథాన



**ముంబయి:** వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోవరుస ఓటములతోఆర్సీబీ జట్టు తీవ్ర నిరాశకు గురవుతోంది. స్టార్‌ప్లేయర్లు ఉన్నా కూడా ఈజట్టు ఇప్పటికీ బోణీ కొట్టలేకపోయింది. యూపి వార్యర్స్‌తోజరిగిన నాలుగోమ్యాచ్‌లోనూ 10 వికెట్ల తేడాతో ఘోర ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఓటములపై కెప్టెన్ స్మృతి స్పందిస్తూ ఇందుకు తనదే బాధ్యత అని వెల్లడించింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో మేం బాగానే ప్రారంభిస్తున్నా వికెట్లను వెంటవెంటనే కోల్పోతున్నామని, ఓటములకు బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పింది. టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా స్కోరుబోర్డును పరుగులు పెట్టించాలి. అప్పుడే బౌలర్లకు పోరాడేందుకు వీలుంటుందని మ్యాచ్‌అ నంతరం స్మృతి చెప్పింది. ఈటోర్నీల్లో వరుసగా నాలుగు మ్యాచ్‌లొట్ల ఓడిన బెంగళూరు పాయింటన లపట్టికలో చిట్టచివరన ఉంది. ఇక ఆడిన మూడింట్లో మూడు విజయాలతో ముంబయి జట్టు అగ్రస్థానంలో నిలిచింది.

## అశ్విన్ బౌలింగ్‌పై గంగూలీ ప్రశంసలు

**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌పై బిసిసిఐ మాజీ బాస్ సౌరవ్‌గంగూలీ ప్రశంసలు కురిపించాడు. టెస్టు క్రికెట్‌లో అశ్విన్ చరిత్ర సృష్టిస్తాడని తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతోజరుగుతున్న నాలుగో టెస్టులో ఆశ్విన్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఆరు వికెట్లు తీసాడు. ఈ క్రమంలో ఓ అరుదైన ఘనత తన ఖాతాలో వేసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అశ్విన్ 113 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో నాథన్ లయన్ రికార్డు సమంచేసాడు. లయన్ 26 టెస్టుల్లో 113 వికెట్లు తీస్తే అశ్విన్‌కేవలం 22 టెస్టుల్లోనే ఆతనితో కలిసాడు. ఈక్రమంలోనే గంగూలీ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించాడు. టెస్టుక్రికెట్‌లో అశ్విన్ చరిత్రసృష్టిస్తాడన్నాడు. అహ్మదాబాద్ లాంటి పిచ్‌పై అశ్విన్ వికెట్లు తీయడం అమోఘం అని ఆతని బౌలింగ్ క్లాస్‌గా ఉంటుందని అన్నాడు. ఇప్పటిదాకా కఠినమైన పిచ్‌లపై బ్యాటింగ్‌చేసిన భారత బ్యాటర్లకు ఈ వికెట్‌ద్వారా మంచి అవకాశం వచ్చినట్లేనని గంగూలీ చెప్పాడు.



## అభిమానిని క్యాప్‌తో కొట్టిన షకీబ్!

**ఢాకా:** బంగ్లాదేశ్ స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ హల్ హసన్ తన ప్రవర్తనతో మరోసారి వార్తల్లోకి వచ్చాడు. పలుసార్లు మైదానంలోనే ఆతడు అసహనానికి గురైన సందర్భాలు ఉండగా ఈసారి మైదానం బయట అలాంటిఘటన చోటుచేసుకుంది. వందలాదిమంది మధ్య ఓ అభిమానిని క్యాప్‌తో కొడుతున్న దృశ్యాలు బైటకు వచ్చాయి. దీంతో షకీబ్ ఇబ్బందుల్లో పడ్డాడు. ఛట్టోగ్రామ్‌లో ఓప్రచార కార్యక్రమంలో షకీబ్ పాల్గొన్నాడు. దీంతో ఆతడిని చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. పెద్దసంఖ్యలో ఆతడినిచుట్టుముట్టారు. దీనితో సహనం కోల్పోయిన ఈ క్రికెటర్ క్యాప్‌తో ఓ అభిమానిని కొట్టాడు. షకీబ్‌కు ఇలాంటి వివాదాలు కొత్తకాదు. మైదానంలో చాలాసార్లు అంపైర్లతో గొడవకు దిగిన సందర్భాలున్నాయి. తోటి ఆటగాళ్లతో సరిగ్గా ఉండడనే వార్తలు కూడా వచ్చాయి. మరోవైపు షకీబ్‌కు తమీమ్ ఇక్బాల్ మరో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లతో గొడవలు ఉన్నట్లు గతనెలలో ఆదేశక్రికెట్ బో ర్డు అద్యక్షుడే చెప్పడం గమనార్హం.

## టెక్ మహీంద్రా సిఇఒగా ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్

**న్యూఢిల్లీ, మార్చి 11:** ప్రముఖ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ నుంచి నెలల వ్యవధిలో మరో ఉన్నతాధికారి వైదొలిగారు. సంస్థ ప్రెసిడెంట్ మోహిత్ జోషి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు స్టాక్ ఎక్ఛేంజీకి కంపెనీ శనివారం సమాచారమిచ్చింది. 'ఇన్ఫోసిస్ అధ్యక్షుడు మోహిత్ జోషి శనివారం రాజీనామా చేశారు. మార్చి 11 నుంచి ఆయన సెలవులో ఉండనున్నారు. జూన్ 9, 2023. కంపెనీలో ఆయన చివరి పని దినం' అని సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇన్ఫోసిస్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్,లైఫ్ సైన్సెస్ బిజినెస్‌కు నేతృత్వంవహిస్తున్న మోహిత్ జోషి, 2000 సంవత్సరంలో సంస్థలో చేరారు. రెండు దశాబ్దాలకు పైగా సంస్థలో విభిన్న స్థాయిల్లో పనిచేశారు. ఎడ్జ్‌వర్వ్ సిస్టమ్స్‌కు చైర్మన్‌గానూ వ్యవహరించారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు కంపెనీ తరపున జోషి హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన రాజీనామా వార్తలు బయటకు వచ్చాయి. ఆ తర్వాత గోవాలో జరిగిన ఇన్ఫీ లీడర్‌షిప్ సమావేశంలో ఆయన పాల్గొనకపోవడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది.



### టెక్ మహీంద్రా ఎండి, సిఇఒగా మోహిత్ జోషి

మోహిత్ జోషి టెక్ మహీంద్రాలో మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా నియమితులయ్యారని ఆ సంస్థ శనివారం అధికారికంగా వెల్లడించింది. డిసెంబరు 20 నుంచి ఈ నియామకం అమల్లోకి రానున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీల చట్టం, 2013 ప్రకారం, 20 డిసెంబరు 2023 నుంచి ఐదు సంవత్సరాల కాలానికి డిసెంబరు 19, 2028 వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. ప్రస్తుతం సిఇఒగా సిపి గుర్నానీఉన్నారు. ఆయన పదవీ కాలం డిసెంబరు 19తో ముగుస్తుంది. ఇన్ఫోసిస్‌కంపెనీలో ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ వ్యాపారానికి బాధ్యత వహించిన మోహిత్ జోషి మార్చి 11న తన పదవికి రాజీనామా చేశారు. స్టాక్ ఎక్ఛేంజ్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఆయన చివరి తేదీ జూన్ 9న ముగియనుంది. అయితే రాజీనామా తర్వాత మార్చి11 నుంచి ఆయన సెలవుల్లోఉంటారు. ఈనియామకంపై టెక్‌మహీంద్రా ఎన్ఆర్‌సి చైర్‌పర్సన్ టిఎన్ మనోహరన్ మాట్లాడుతూ, కొత్తగా మోహిత్ జోషి నియామకం కఠినమైన ఎంపిక ప్రక్రియ. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కొత్త టెక్నాలజీతో మోహిత్ అనుభవం టెక్ మహీంద్రాకు ఎంతో ఉపయోగపడుతుంది. కంపెనీ భారీ డీల్స్‌ను పొందడంతో పాటు బలమైన వృద్ధి ఊపందుకోవడంలో ఆయన ఎంపిక కలిసొస్తుందని అన్నారు.

## ఫోన్‌పేలో ఫ్లిప్‌కార్ట్ పెట్టుబడులు!

**ముంబై, మార్చి 11:** నగదు రహిత లావాదేవీలు అనగానే యాప్‌లలో ఫోన్‌పే ఒకటి గుర్తొస్తుంది. కేవలం చెల్లింపుల కోసమేకాకుండా వివిధ రకాల సేవలను కూడా వినియోగదారులకు అందిస్తోంది. యుపిఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత నగదు బదలీలలోనూ చరుకుగా పాలుపంచుకుంటోంది. యేదేదికేడాది మార్కెట్‌లో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఈ ఫోన్‌పేలో పెట్టుబడులపై ఆసక్తికర అప్డేట్ వచ్చింది. ఫోన్‌పేలో పెట్టుబడులు పెట్టేందుకు ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దాదాపు 100-150 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది కార్యరూపం దాలిస్తే, కొత్తతరం కంపెనీల్లో వ్యక్తిగత పెట్టుబడిగా రికార్డు సృష్టించనుంది. లార్జెస్ట్ ఇండివిద్యువల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా చరిత్రలో నిలిచిపోయింది. ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన మరో వ్యవస్థాపకులు సచిన్ బన్సాల్ 2018లో ఓలాలో పెట్టిన రూ.100 కోట్ల వ్యక్తిగత పెట్టుపడే ఇప్పటివరకు అత్యధికం అని చెప్పొచ్చు. అయితే బిన్నీ బాన్సాల్ పెట్టుబడి ఇంకా ఫైనల్ కాలేదని నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నట్లు పేర్కొంది. త్వరలోనే ఈ డీల్ పూర్తికానున్నట్లు చెప్పింది. బన్సాల్, టైగర్ గ్లోబల్, టెన్‌సెంట్, ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, మైక్రోసాఫ్ట్ వంటి ఫ్లిప్‌కార్ట్ షేర్ హోల్డర్లు కూడా ఫోన్‌పేలో వాటాలు కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారని కూడా నివేదికలు చెబుతున్నాయి. ఈ తరుణంలో బిన్నీ బన్సాల్ ఇన్వెస్ట్‌మెంట్ గురించిన వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పేటిఎం, గూగుల్ పే, అమెజాన్ పే సహా ఇతర యుపిఐ నెట్‌వర్క్ యాప్‌లకు ధీటుగా ఫోన్‌పే పనిచేస్తోంది. ఇప్పుడు 450 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పొందుతుండగా, ఈ మొత్తాన్ని ప్రైమరీ కేపిటల్‌గా ప్రైవేట్ ఈక్విటీల ద్వారా సాధించింది.



## వాణిజ్యం

## ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13.73 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 11:** దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గతేడాదితో పోలిస్తే 17శాతం మేర పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.13.73 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. పూర్తి సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం 83శాతంతో సమానమని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలిపింది. పర్సనల్ ఇన్‌కమ్ టాక్స్, కార్పొరేట్ టాక్స్‌లను ప్రత్యక్ష పన్నులుగా వ్యవహరిస్తారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి మార్చి 10 వరకు స్థూలంగా మొత్తం రూ.16.68 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూళ్లు జరిగాయి. అందులో రూ.2.95 లక్షల కోట్ల రిఫండ్లు పోగా, రూ.13,73 లక్షల కోట్లు నికరంగా వచ్చాయి. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ మొత్తం 96.67శాతంతో సమానం కాగా, 2022-23 సంవత్సరానికి గానూ సవరించిన అంచనాల ప్రకారం వసూళ్లు 83.19శాతంగా నమోదయ్యాయని సిబిడిటి పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 20 రోజులగడువు కూడాఉంది.



## పతనం అంచున సిలికాన్ వ్యాలీ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 11:** ప్రస్తుతం అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు పెను సంచలనంగా మారింది. బ్యాంకు షేర్లు దాదాపు 85శాతం కుప్పకూలడంతో రెగ్యులేటర్లు రంగంలోకి దిగారు. కాలిఫోర్నియా బ్యాంకింగ్ రెగ్యులేటర్లు శుక్రవారం స్టార్టప్-ఫోకస్డ్ సిలికాన్ వ్యాలీ బ్యాంకును మూసివేసినట్లు ఒక ప్రకటనలో తెలిపిన విషయం విదితమే. అయితే శనివారం మరో విషయం వెలుగులోకి వచ్చింది. బ్యాంకు సంక్షోభం తలెత్తడానికి కొద్ది రోజుల ముందే బ్యాంకు చీఫ్, సిఇఒ గ్రెగ్ బెకర్ తన షేర్లు అమ్ము కున్నారని తెలిసింది. ఎస్‌విబి మాతృ సంస్థ అయిన ఎస్‌విబి ఫైనాన్షియల్‌లో ఉన్న 3.6 బిలియన్ డాలర్ల విలువైన 12,451 షేర్లను ఫిబ్రవరి 27న విక్రయించారని ఆ గ్రూప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. షేర్ల విక్రయానికి అనుమతి ఇవ్వాలని జనవరి 26నే నియంత్రణ సంస్థలను బెకర్ కోరినట్లు వెల్లడైంది. బ్యాంకింగ్ సంక్షోభానికి కొద్ది రోజుల ముందే బెకర్ తన షేర్లను విక్రయించడం చర్చనీయాంశమైంది. దీనిపై అటు డబెకర్‌గానీ, ఎస్‌విబి గ్రూప్‌గానీ అధికారికంగా స్పందించలేదు. బ్యాంకు డిపాజిట్లను నియంత్రించడానికి ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌ను నియమించినట్లు తెలిపింది. బ్యాంకు వెబ్‌సైట్‌లోని ఖాతా నిల్వలు, డబ్బు బదలీలను చూపించాల్సిన క్లయింట్ డ్యాష్‌బోర్డ్ శుక్రవారం మధ్యాహ్నం డౌన్ అయిందని బ్యాంకు యుకె ఆధారిత క్లయింట్ వెల్లడించారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని శాఖలు మార్చి 13న తిరిగి తెరవబడతాయని తెలుస్తోంది. డిపాజిటర్లను రక్షించడానికి, ఎఫ్‌డిఐసి డిపాజిట్ ఇన్సూరెన్స్ నేషనల్ బ్యాంకు ఆఫ్ శాంటా క్లారాని సృష్టించింది. మార్చి 13, 2023లోపు వారి బీమా చేసిన డిపాజిట్‌లకు పూర్తి యాక్సెస్ ఉంటుంది. 2,50,000 డాలర్ల కంటేఎక్కువ సొమ్ము కలిగి ఉన్న ఖాతాలను వినియోగదారులు ఎఫ్‌డిఐసి టోల్‌ఫ్రీని 1-866-799-0959లో సంప్రదించాలి. నిధుల కోసం కష్టపడుతున్న స్టార్టప్‌ల నుంచి డిపాజిట్లు తగ్గిపోవడంతో బ్యాంకు తన బ్యాలెన్స్ షీట్‌ను పెంచుకోవడానికి 2.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఈ ప్రకటనతో బ్యాంకు మార్కెట్ విలువ రూ.6.50 లక్షల కోట్లు మేర ఆవిరైంది. బ్యాంకు షేర్ విలువ దాదాపు 60.41 శాతం పడిపోయింది. ఈ సమస్య కేవలం అమెరికాకు మాత్రమే పరిమితమైనప్పటికీ, ఆ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై కనిపిస్తోంది.




## చిన్నప్పుడు చదువంటే బోర్ కొట్టేది: సత్య నాదెళ్ల

**వాషింగ్టన్, మార్చి 11:** చిన్నప్పుడు తనకు చదువంటే బోర్ కొట్టేదని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. క్రికెట్ వైపే మనసు లాగేదని చెప్పుకొచ్చారు. లింక్డ్‌ఇన్ సిఇఒ రయాన్ రోలన్స్‌కి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సత్య నాదెళ్ల తన బాల్యానికి సంబంధించిన పలు విశేషాలను వెల్లడించారు. చదువుల్లో తాను అంతగొప్పగా రాణించేవాణ్ణి కాదని ఆయన చెప్పుకొచ్చారు. అయితే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌తో అనేక పనులు సులువుగా చేయగలిగే అవకాశం ఉండడం తనను ఆ రంగంవైపు ఆకర్షించిందని తెలిపారు. చిన్నతనంలో తనదృష్టి చదువుపై కంటే క్రికెట్‌పైనే ఎక్కువగా ఉండేదని పేర్కొన్నారు. ఇక వృత్తి జీవితంలో తన విజయాలకు తల్లిదండ్రులే కారణమని సత్య నాదెళ్ల వెల్లడించారు. తన అభిరుచికి తగిన అవకాశాలను వెతుక్కునే ఆత్మ విశ్వాసాన్ని, స్వేచ్ఛను వారు తనకు ఇచ్చారన్నారు. "నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి నా తల్లిదండ్రులే ప్రధాన కారణం. మా నాన్న ప్రభుత్వాధికారి. అమ్మేమో సంస్కృతం ప్రొఫెసర్. ఒక రకంగా చూస్తే వారిద్దరు భిన్న ధ్రువాలు. అయతే నా విషయంలో మాత్రం వారి మధ్య భిన్నాభిప్రాయాలే ఉండేవికావు. నన్ను నా అభిరుచికి తగ్గట్టు ముందుకెళ్లేలా ప్రోత్సహించారు, స్వేచ్ఛనిచ్చారు" అని సత్య నాదెళ్ల తెలిపారు. కృత్రిమమేధ ఆధారిత చాట్‌బాట్ చాట్‌జిపిటి అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల విజన్ ప్రధాన కారణమన్న విషయం విదితమే. 2019 నుంచీ ఈ చాట్‌బాట్ అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ తోడ్పాటునందిస్తోంది. ప్రస్తుతం చాట్‌జిపిటి సాయంతో మైక్రోసాఫ్ట్, సెర్చ్ ఇంజిన్ రంగంలో గూగుల్‌కు సరికొత్త సవాలు విసిరింది.



## భారీగా పెరిగిన ఇపిఎఫ్ఒ చందాదారులు

**న్యూఢిల్లీ, మార్చి 11:** రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థిక భరోసా కావాలనుకునే వారి సంఖ్య పెరుగుతోందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలు నేషనల్ పెన్షన్ స్కీమ్, అట్ పెన్షన్ యోజనలో చేరే సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈయేడాది మార్చి 4 నాటికి ఈ పథకాల్లో చేరిక 23శాతం పెరిగి 6.24 కోట్లకు చేరుకుంది. అటల్ పెన్షన్ యోజన పథకంలో మాత్రంఉ 28శాతం వృద్ధితో కోటి మందికి పైగా కొత్తగా చేరారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ రెండు పథకాల నిర్వహణలో ఉన్న మొత్తం పెన్షన్ ఆస్తులు 2023 మార్చి 4 నాటికి 23.45శాతం పెరిగి రూ.8.82 లక్షల కోట్లకు చేరుకుంది. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో చందాదారుల సంఖ్య 2022, మార్చి 5 నాటికి 5.08 కోట్ల మంది ఉండగా, ఈ యేడాది మార్చి 4 నాటికి 22.88 శాతం పెరిగి 6.24 కోట్లకు పెరిగింది. మొత్తం ఎన్‌పిఎస్‌లో ఉన్న వారిలో 23.86 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, 60.72 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కార్పొరేట్ చందాదారులు 16.63లక్షల మంది ఉన్నారు. మార్చి 4 నాటికి ఎపివై చందాదారుల సంఖ్య 28.4 శాతం పెరిగి 4.53 కోట్లకు చేరుకుంది. కాగా గతేడాది అక్టోబరు 1 నుంచి ఆదాయ పన్ను చెల్లించేవారు ఎపివైని ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.